23-8Pg1exHMNWJQE.qxd OK:23-8Pg1exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

23-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 205 పేజీలు: 12 వెల: 6.50



ప్రపంచంలో రెండో అతిపెద్ద వజ్రం లభ్యం 2వ

శాంతి స్థాపనకు భారత్ మద్దతు: పోలండ్‌లో ప్రధాని 5వ


## 13,326 పంచాయతీల్లో

# ఒకేరోజు గ్రామసభలు

### ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 4,500 కోట్లతో 87 రకాల పనులు

### అచ్యుతాపురం కెమికల్ ఫ్యాక్టరీ ప్రమాదానికి కారణం నిర్లక్ష్యమే

### సమీక్ష సమావేశంలో డి.సిఎం పవన్



గురువారం మీడియాతో మాట్లాడుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 13326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహిస్తున్న ఘనత ఎపి ప్రభుత్వానికే దక్కిందని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ చెప్పారు. అచ్చుతాపురం కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో నిర్లక్ష్యం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం ద్వారా విచారణ జరిపిస్తామన్నారు. ఘటన స్థలంలో సిఎం చంద్రబాబునాయుడు స్వయంగా పర్యటిస్తున్నారన్నారు. మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు తక్షణ సాయం అందించే దిశలో ఆయన చర్యలు చేపట్టారన్నారు. దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహణ. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4500 కోట్ల నిధులతో 87 రకాల పనులకు ఆమోదం. 9 కోట్ల పని దినాలు 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన. ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అదికారంలోకి వస్తేప్రజలకు పారదర్శక జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చాం. అదే విధంగా కార్యచరణ చేపట్టామన్నారు. దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నామన్నారు. ఈ నెల 23న దేశంలో ఎన్నడూ లేనట్లుగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త >>2

# వెంటనే విధుల్లో చేరండి



### సమ్మె చేస్తున్న డాక్టర్లకు సూచించిన 'సుప్రీం'

### అధికారులు చర్యలు తీసుకోకుండా చూస్తాం

### గత 30 యేళ్లలో ఇలాంటి కేసు చూడలేదు..

### - సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన కోల్‌కత్తా వైద్యురాలి హత్యాచారఘటనపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణచేసింది. కొన్నిరోజులనుంచి నిరవధిక ఆందోళన చేస్తున్న వైద్యులు తక్షణమే విధుల్లో చేరాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. వైద్యులు పనిచేయకపోతే ప్రజారోగ్యవ్యవస్థ ఎలా పనిచేయాలని ప్రశ్నించింది. వైద్యంకోసం వస్తున్న పేదలను విస్మరించలేం. మీ ఆందోళన కారణంగా పేదలు నష్టపోకూడదని సుప్రీం సూచించింది. మీరు విధుల్లో చేరిన తర్వాత మీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండాచూసే బాధ్యత మాది అని చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ ప్రకటించడంతో ఎయిమ్స్‌లోకి వైద్యులుప్రవేశించారు. అలాగేదేశంలోని ఇతరప్రాంతాల్లోకూడా వైద్యులు నిరసనలను విరమించినట్లు తెలుస్తోంది. ఈకేసు విచారణలో సుప్రీం చీఫ్‌జస్టిస్ ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యుల భద్రతకు యాజమాన్యాలే ప్రత్యేక కార్యాచరణ అమలుచేయాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే కోల్‌కత్తా ఆసుపత్రివద్ద కేంద్ర పరిధిలోని పారిశ్రామిక భద్రతా దళం విధులు నిర్వహణకు ఉత్తర్వులు అందాయి. మొత్తం ఈ బృందం >>2

### మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం

### గాయపడినవారికి రూ. 50 లక్షలు



అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో ఘటనా స్థలాన్ని గురువారం పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# పూర్తి సాయం అందిస్తాం

- అచ్యుతాపురం బాధితులకు సిఎం చంద్రబాబు హామీ
- ఘటనా ప్రదేశాన్ని పరిశీలించి, ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న వారిని పరామర్శించిన సిఎం
- అత్యుత్తమ వైద్య సేవలందిస్తామని భరోసా



ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు

**అనకాపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:** అచ్చుతాపురం ఫార్మాకంపెనీలో జరిగిన ప్రమాదంలో బాధితులకు పూర్తి భరోసా ఇస్తున్నామని అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలంటూ ఉన్నాతాధికారులకు ఆదేశాలు జారీ చేసామనిఅన్నారు. ఈ ఘనటనకు బాధ్యులైన కంపెనీ యాజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు.

గత ప్రభుత్వం కంపెనీల భద్రతపై దృష్టి సారించని కారణంగా ఇటువంటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. తిరిగి వారే విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ప్రమాదంలో 17మంది మృతి చెందారని వారి కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారంగా అందిచనున్నట్లు తెలిపారు. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి 50లక్షలు స్వల్పంగా గాయపడిన వారికి 25లక్షలు చొప్పున ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కాగా గురువారం మధ్యాహ్నం 2.34గంటలకు హెలికాఫ్టర్ ద్వారా ఎషెన్షియా ఫార్మా కంపెనీకీ చేరుకున్న సీఎం చంద్రబాబునాయుడు చేరుకున్నారు. >>2

## రియాక్టర్ పేలుడుపై ప్రధాని దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల పరిహారం



**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో భారీ పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 17 మంది మృతి చెందడంపై సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం క్షతగాత్రులకు 50వేలు అందించనున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్సెస్ ఫార్మా కంపెనీలో నిన్న రియాక్టర్ పేలిన >>2



## తిరుమల దాహానికి

# ఏదీ పరిష్కారం?

### ఎండమావిగా మారిన 'బాలాజీ రిజర్వాయర్'

### ప్రాజెక్టు పనులకు అడుగడుగునా అడ్డంకులు

### ఐదు జలాశయాలలో తీవ్రంగా ఉన్న నీటి కొరత

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యం లక్షమంది వరకు భక్తులు వస్తున్న కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలో వర్షాభావ పరిస్థితులు ఎదురైనా శాశ్వత నీటి సమస్యపరిష్కారం ఎప్పుడనేది ఇప్పుడు టిటిడి అధికారుల్లో కలవరపెడుతోంది. సాధారణంగా ప్రకృతి అనుకూలించి, రుతుపవనాలు సకాలంలో వర్షిస్తే వరదలు సంభవించిన సమయాల్లో తిరుమలకొండల్లో వరదలకు ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్‌డ్యామ్, ఆకాశగంగ, పాపవినాశనం, కుమారధార, పసుపుధారతీర్థాలు నిండాలి. తిరుమలలోని ఐదు ఫ్రధాన జలాశయాల్లో 14,304 లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యంతో గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు, పాపవినాశనం 697.14 అడుగులు, ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లునీటి సామర్థ్యం. రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం, కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం కలిగివున్నాయి. ఇవన్నీ పూర్తిస్థాయిలో నిండితే ఏడాదిన్నరపాటు నీటికొరత తలెత్తదు. అయిత వర్షాభావపరిస్థితులు ఎదురైతే జలాశయాల్లో నీరు లేకుంటే నీటికొరత ఏర్పడుతుంది. ప్రస్తుతం ఇదే పరిస్థితి తలెత్తింది. ఈ దశలో తిరుమలతిరుపతిదేవస్థానం అధికారులకు బాలాజీరిజర్వాయర్ గుర్తుకొచ్చింది.

**బాలాజీ నీరే శరణ్యం!:**

దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తుల తాగునీటి అవసరాలకు వర్షాభావ పరిస్థితుల్లోనూ నీటిసమస్య తలెత్తకుండా శాశ్వత సమస్య పరిష్కారానికి అటు రాష్ట్రప్రభుత్వ నీటిపారుదలశాఖ, ఇటు టిటిడి అధికారులు ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తిరుపతికి సమీపంలోని రేణిగుంట >>2

## రాజధాని కౌలు కోసం రైతులు

# ఎదురుచూపులు

### రెండేళ్లుగా అందని చెల్లింపులు

**సచివాలయం,ఆగస్టు 22,ప్రభాతవార్త :** రాజధానికి భూములిచ్చిన రైతులు కౌలుకోసం రెండేళ్లుగా ఎదురు చూస్తున్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం 2022సంబంధించిన కౌలు ఇవ్వకపోవడంపై రైతులు ఎదురుచూపుల్లో ఉనా న్నరు. ఈ సంద ర్భంలో ఎన్నికలు రావడంతో రాజధాని నిర్మాణానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావడంతో రైతులు ఆనంద పరవశంలో అధికారం చేపట్టిన వెంటనే కౌలు చెల్లిస్తారని ఎదురుచూసిన రైతులకు 2నెలలు గడిచిన కౌలు జమకాకపోవడంతో ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒక ఏడాది కౌలు అత్యవసరంగా జమచేస్తామని కొత్త ప్రభుత్వం ప్రకటించినప్పటికీ రైతు ఖాతాలో జమకాలేదు ఇంకా 6నెలలు పోతే మూడోసంవత్సరంకూడా జమ చేయాల్సి ఉంటుంది మరి ముఖ్యంగా ప్రభుత్వం రైతులకు కౌలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించడం అని భావిస్తున్నప్పటికీ కౌలు జమ కాలేదని ఆందోళనలో చిన్న సన్నకారు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం కుటుంబంలోని చదువుకునే విద్యార్థులకు సంబంధించిన ఫీజులు లేక వైద్య ఖరు ్చలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండడంతో ప్రభుత్వం రైతుల సమస్యలపై స్పందించి తక్షణమే జమ చేయాలని రాజధాని రైతులు కోరుతున్నారు.

గత ప్రభుత్వంలో కౌలు చెల్లింపులకు ఆశ్రయించిన రాజధాని కమిటీఅయినప్పటికి వైఎస్సార్సీ ప్రభుత్వ తాత్సారం చేసింది కనీసం కొత్త ప్రభుత వ్వంలోనైనా న్యాయస్థానానికి కట్టుబడి తక్షణమే కౌలు చెల్లిం చాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## 26 మంది

# డిఎస్పీల బదలీ

**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 26 మంది డిఎస్పీలను రాష్ట్రం ప్రభుత్వం బదిలీ చేసింది. ఆ మేరకు డిజిపి ద్వారకా తిరుమల రావు ఉత్తర్వులు జారీ చేసారు. వెయిటింగ్‌లో ఉన్న డిఎస్పీ కె.నాగేశ్వరరావును నరసరావుపేట ఎస్‌డిపివోగాను, నగిరి ఎస్‌డిపివో కె.నరసింహ మూర్తిని, శ్రీకాళహస్తికి, రాజమహేంద్రవరం డిఎస్పీ (ఎస్‌బి) డి.ప్రభాకర్‌ను పలమనేరు ఎస్‌డిపివోగాను, విశాఖ సిసిఎస్ టీఎస్‌ఆర్‌కె ప్రసాద్‌ను అమలాపురం ఎస్‌డిపివోగాను, సిఐడి డిఎస్పీ రఘువీర్ విష్ణును ఎస్‌డిపివో కాకినాడ, నెల్లూరు మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్పీ టి.సాయినాథ్‌ను చిత్తూరుకు ఎస్‌డిపివోగాను, కడప ఎస్‌బీ డిఎస్పీని రాజంపేట ఎస్‌డిపివోగాను, వెయిటింగ్‌లో ఉన్న డిఎస్పీ బి,వెంకట్రామయ్యను పత్తికొండకు ఎస్‌డిపివోగాను, విశాఖ సీటీ తూర్పు డిసిపి బిఎం జయరామ్ ప్రసాద్‌ను గుంటూరు పశ్చిమ ఎస్‌డిపీవోగాను, విజయనగరం 5వ బెటాలియన్ డిఎస్పీ ఐ.చిట్టిబాబును ఎస్‌డిపివో విజయనగరంగాను నియమించారు. డీఎస్పీల బదిలీల్లో 10సబ్‌డివిజన్‌లకు ప్రస్తుతమున్న వారి స్దానంలో ఇతర అధికారులను ఎస్‌డిపివోగా ప్రభుత్వం నియమించింది. విజయనగరం, పాలకొండ ఎస్‌డిపివోలుగా ఉన్న ఆర్, గోవిందరావు, జీవీ కృష్ణారావు, విజిలెన్స్ డీఎస్పీ ఎస్, కిరణ్‌కుమార్‌లకు స్దానచలనం కలిగింది. వీరికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు, డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఇటీవల రాజంపేట డిఎస్పీగా ఎన్.సుధాకర్‌ను నియమించారు. పలువురు డిఎస్పీలను ఇంటిలిజెన్స్, విజిలెన్స్ అండ్ ఎన్‌పోర్సుమెంట్, ఎసిబిల్లో నియమించారు.

## వందేభారత్‌కు ఏలూరు స్టాప్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్‌వో ఎ.శ్రీధర్ గురువారం ఒక మంచి వార్తను తెలిపారు. ఇకపై విశాఖ- సికింద్రాబాద్- విశాఖ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు మరో కొత్త స్టాప్ యాడ్ అయింది. ఈ నెల 25 నుంచి వందేభారత్ రైలు ఏలూరులో కూడా ఆగుతుందని తెలిపారు. ఏలూరులో అదనపు స్టాప్ ఏర్పాటు చేయడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్‌లో ఉదయం 5.05 బయలుదేరే వందేభారత్ ఎక్స్‌ప్రెస్(20707) రైలు 9.40 గంటలకు ఏలూరు చేరుకుని, 9.50కి అక్కడనుంచి బయలుదేరుతుంది, విశాఖలో మధ్యాహ్నం 2.35 గంటలకు బయలుదేరే వందేభారత్ రైలు సాయంత్రం 17.54గంటలకు ఏలూరు చేరుకుని 17,55కి బయలు దేరుతుంది.

## ఇసుక సరఫరాను

# ఇక రోజూ పర్యవేక్షిస్తా

### ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరఫరా: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇకపై ప్రతిరోజూ ఇసుక సరఫరా జరుగుతున్న తీరును పర్యవేక్షిస్తానని ఎక్స్‌వేదికగా సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఇసుక ఉచిత విధానంపై ఆయన కీలక సమాచారం మిస్తూ, దీనిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు. ఇసుక బుకింగ్ కోసం ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటుకు సిఎం ఆదేశించారు. ఇసుక సరఫరాలో ఫిర్యాదుల స్వీకరణకు టోల్‌ఫ్రీ, ఈ మెయిల్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం. ఐవిఆర్‌ఎస్ విధానం ద్వారా ఉచిత ఇసుకవిధానంపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, ఇసుక రవాణ చార్జీలను నోటిపై చేయాలని అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం. ఉచిత ఇసుక సరఫరాపై ప్రతి రోజూ జిల్లా కలెక్టర్లు నివేదికలు ఇవ్వాలని ఆదేశం. ఇసుక అక్రమ తవ్వకాలు రవాణాను కట్టడి చేసే బాధ్యత కలెక్టర్లదేనని తేల్చి చెప్పిన సిఎం ఇసుక వినియోగదారుల బుకింగ్ రవాణా వ్యవస్థలను మరింత సులభతరం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు. స్టాక్ పాయింట్ల వద్ద రద్దీని నివారంచాలన్న సిఎం. బుకింగ్ ఆన్వాయిస్ లేకుండా లారీలు స్టాక్ పాయింట్ల వద్దకు వెళ్లకుండా కట్టడి చేయాలని ఆదేశా ఇచ్చారు. బుకింగ్ ఇన్వాయిసుల తనిఖీ కోసం స్టాక్ పాయింట్ల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలి. ఇసుక రవాణ చార్జీలు వినియోగదారునికి భారం కాకుండా చూడాలి. నోటిపై చేసిన ఇసుకను రవాణా ధరల కంటే ఎక్కువ వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇసుక సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై ప్రతి రోజు ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని నిర్ణయించారు.

23-8pg2exHMNWJQE.qxd:23-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1





అచ్యుతాపురం ప్రమాదంలో గాయపడిన బాధితుడిని గురువారం ఆసుపత్రిలో పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు

# పూర్తి సాయం అందిస్తాం

>> ప్రమాద ఘటన జరిగిన బా ్లకులను సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఘటన జరిగిన ప్రదేశాలను మ్యాప్‌ద్వారా ముఖ్యమంత్రికి జిలా ్ల కలెక ్టర్ విజయ క్రిష్ణన్ ఎషెన్షియా ఫార్మా కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఘటన ప్రాంతం సందర్శన అనం తరం ఫార్మా కంపెనీ ప్రమాదంపై రాష్ట్ర మంత్రులు స్థానికప్రజా ప్రతినిధులు జిల్లా అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాత్రికేయుల సమావేశం అనంతరం సాయం త్రం ఫార్మా కంపెనీ నుంచి హెలికాఫ ్టర్‌లో ఎయిర్ పోర్టుకు బయలు దేరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖమంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర కార్మిక కర్మాగారాల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎంరమేష్, శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు, సుందరపు విజయకుమార్ బండారు సత్యనారాయణ మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, జిల్లా కలెక ్టర్ విజయక్రిష్ణన్ ఎస్పీ దీపికపాటిల్ విశాఖపట్నం సెజ్ డెవలప్మెంట్ కమిషనర్ ఎం శ్రీనివాసరావు, జెఎని ్రసిఎంఎ సెక్రటరీ జె సుబ్బా రావు, ఎషెన్షియా ఫార్మా కంపెనీ యాజ మాన్యం

## ప్రపంచంలో రెండో

# అతిపెద్ద వజ్రం లభ్యం

### 2492 క్యారట్ల విలువైన వజ్రంగా కంపెనీ వెల్లడి



**గాబొరోన్ (బోట్స్‌వానా), ఆగస్టు 22:** బోట్స్‌వానాలోని కరోవే గనిలో 2492 క్యారట్ల అత్యంత విలువైన వజ్రం లభించింది. ప్రపంచంలోనే ఇది రెండో అతిపెద్ద వజ్రమని లుకారా డైమండ్ కార్పొరేషన్ గురువారం వెల్లడించింది. కరోవే గనిలో ఏర్పాటుచేసిన ఎక్స్‌రే డిటెక్షన్ టెక్నాలజీ ఆధారంగా ఈ వజ్రాన్ని గుర్తించినట్లు కంపెనీ తెలిపింది. 1905లో దక్షిణాఫ్రికాలో వెలికితీసిన 3106 క్యారెట్ల కల్లినల్ వజ్రయం ప్రపంచంలోనే అతిపెద్దది. అయితే తాజాగా లభించిన ఈవజ్రం రెండో అతిపెద్ద వజ్రంగా నిలిచిందని కంపెనీ వివరించింది. ఈ వజ్రం విలువ, నాణ్యత విషయాలను మాత్రం కంపెనీ వెల్లడించలేదు. ఈ అసాధారణమైన 2492 క్యారెట్ల వజ్రాన్ని గుర్తించడం ఎంతోసంతోషంగా ఉందని లుకారా కార్పొరేషన్ అధ్యక్షుడు విలియం లాంబ్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యధికంగా వజ్రాలను ఉత్పత్తిచేసే దేశాల్లో బోట్స్‌వానా దేశం ఒకటి.

# ఒకేరోజు గ్రామసభలు

>> ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సి న పనులపై చర్చించేందుకు మొత్తం 13326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్న నేపథ్యంలో పవన్ కల్యాన్ గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించి, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సి న అభిశృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేయనున్నారని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4500 కోట్ల నిధులతో 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామన్నారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా పంచాయతీలకు రూ.100 మేజర్ పంచాయతీలకు రూ.250 ఇస్తూ వచ్చారు. ఇప్పుడు మనం తీసుకొస్తున్న పంచాయతీ సంస్కరణల్లో భాగంగా మైనర్ పంచాయతీలకు రూ.10వేలు, మేజర్ పంచాయతీలకు రూ.25 వేలు నిధులను పెంచి పంచాయతీలకు అండగా ఉంటామని భరోసాను ఇచ్చాం. మన గ్రామాన్ని మనమే పరిపాలించుకుందాం. పంచాయతీ సంస్కరణల కొనసాగింపులో భాగంగా ఈ నెల 23వ తేదీన గ్రామ సభలు నిర్వహిస్తున్నాం. గ్రామసభ అంటే ఏదో తూతూమంత్రంగా చేయడం కాకుండా పంచాయతీలోని వారంతా కలిసి కూర్చొని గ్రామాభివృద్ధి మీద నిర్ణయాలు తీసుకునేలా నిర్వహిస్తాం. మన గ్రామాలను మనమే పరిపాలించుకుందాం అనేలా వీటి నిర్వహణ ఉంటుంది భారతదేశపు మూలాలు, జీవం పల్లెల్లోనే ఉంటుందని మహాత్మా గాంధీ చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర పంచాయతీలను స్వయం శక్తి పంచాయతీలుగా సాకారం చేసుకునేలా ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. పంచాయతీలకు ఉండే అధికారాలను గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడేలా చేసి పూర్తి స్థాయిలో గ్రామాల ముఖ చిత్రం మార్చుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లో జరిగిన ఘోర ప్రమాదంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులతో చర్చించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇటువంటి కర్మాగారాల్లో భద్రతను డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, లేబర్, ఫైర్, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉండే పెట్రోలియం అండ్ ఎక్స్ ప్లోజివ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ పర్యవేక్షిస్తాయి. కాలుష్య నియంత్రణ మండలి మాత్రం నిబంధనల అతిక్రమణ జరిగిందా? అంతా సక్రమంగానే ఉన్నాయా అనే విషయాన్ని పర్యవేక్షిస్తుంది. ప్రమాదం వైఫల్యానికి ఎవరు బాధ్యులు అనే విషయమై ఉప ముఖ్యమంత్రి ఆరాతీశారు. ఎసెన్షియా అడ్వాన్స్ సైన్స్ ప్రైలిమిటెడ్ పేరిట కొనసాగుతున్న ఈ రసాయనిక కర్మాగారానికి ఇద్దరు యజమానులు ఉన్నారు. ఈ యజమానులు ఇద్దరి మధ్యన విభేదాలు కొనసాగుతున్నట్టు అధికారులు తెలియజేశారు. రియాక్టర్ పేలి ఈ ప్రమాదం సంభవించిందని బయటకి ప్రచారం జరుగుతున్నా సాల్వెంట్ ఆయిల్‌ను ఒక అంతస్తు చెలరేగాయని అనంతరం పెద్ద పేలుడుతో ప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు.

ప్రమాద ప్రాంతాన్ని స్వయంగా వచ్చి పరిశీలించి క్షతగాత్రులను పరామర్శించడానికి రావడానికి ఉప ముఖ్యమంత్రి సంసిద్ధత వ్యక్తం చేసినా సహాయ చర్యలకు ఆటంకం కలుగుతుందన్న అధికారుల సూచనతో ఆ యోచనను తాత్కాలికంగా విరమించుకున్నారు. భారీ స్థాయిలో ప్రమాదం జరగడం 16 మంది ప్రాణాలు కోల్పోవడం 50 మందికి పైగా తీవ్రంగా గాయపడడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

ఉప ముఖ్యమంత్రితో కలెక్టర్ పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మాట్లాడారు. ఒకే ప్రాంతంలో తరచూ ఇటువంటి ప్రమాద ఘటనలు జరుగుతుండటంతో సేఫ్టీ ఆడిట్ ప్రాముఖ్యతపై అదికారులకు సూచనలు చేశారు. ఫ్యాక్టరీలు అగ్ని మాపక శాఖ పెట్రోలియం మరియు పేలుడు పదార్థాల భద్రతా సంస్థ కార్మిక శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించి సేఫ్టీ ఆడిట్ చేపట్టి భద్రత ప్రమాణాలు నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరించాలన్నారు.

## ప్రధాని దిగ్భ్రాంతి

>> సంగతి తెలిసిందే. రియాక్టర్ పేలుడు దాటికి కంపెనీ పైకప్పు కూలిపోవడంతో పాటు, అక్కడ పనిచేసే కార్మికులు 30 నుంచి 50 మీటర్ల దూరం ఎగిరి పడిపోయారు. సుమారు 50 మందికి తీవ్రగాయాలయ్యాయి.

ఓ మహిళా కార్మికురాలి శరీరం చెట్టుకొమ్మకు వేలాడి పేగులు బయటకు వచ్చేసి భయానకంగా కనిపించింది. మంటల్లో కాలిపోయి చనిపోయిన వారికంటే పైకప్పు కూలి శిథిలాల కింద చిక్కుకుని చనిపోయిన కార్మికులే ఎక్కువగా ఉన్నారు. కాలిపోయిన కార్మికుల మృత దేహాలు కొన్ని గుర్తుపట్టలేనంతగా మాడిపో యాయి. మృతుల కుటుంబాలకు కేంద్రం అండగా నిలుస్తుందని ప్రధాని మోడీ ప్రకటించారు.



గురువారం కృష్ణపట్నం పోర్ట్‌లో ఎలక్ట్రికల్ లోడర్‌కు పూజలు జరుపుతున్న దృశ్యం

# పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి

### సిఇఒ జిజె రావు వెల్లడి

## దేశంలోనే మొట్టమొదటి సారి నేడు అదాని కృష్ణపట్నం పోర్ట్ ఎలక్ట్రికల్ లోడర్ ప్రారంభం

### వారం రోజుల్లో మరో రెండు ఎలక్ట్రికల్ లోడర్లు రాక

**ముత్తుకూరు, (నెల్లూరు)ఆగస్టు 22, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ కోసం అదాని కృష్ణపట్నం పోర్ట్ నిరంతరం కృషి చేస్తుందని అదాని కృష్ణపట్నం పోర్టు సిఈవో జిజె రావు వెల్లడించారు. కృష్ణపట్నం పోర్టులో గురువారం ఎలక్ట్రికల్ వోల్వా లోడర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పోర్టు లేని విధంగా మొట్టమొదటిసారిగా కృష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రికల్ లోడర్‌ను ఉపయోగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎలక్ట్రికల్ లోడర్ వలన కాలుష్య నివారణతో పాటు పర్యావర ణానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగానే అదాని కృష్ణపట్నం పోర్టు మూడు ఎలక్ట్రికల్ లోడర్‌లను తీసుకొని రావడం జరిగిందని ముందుగా ఒక లోడర్‌తో పని ప్రారంభించడం జరిగిందన్నారు. మరో రెండు లోడర్లు వారం రోజుల్లో కృష్ణపట్నం పోర్టుకు చేరుకుంటాయ న్నారు. దేశంలో ఏ పోర్టులో ఎక్కడా లేని విధంగా అదాని కృష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రికల్ లోడర్‌లను ఉపయోగించడంలో రికార్డ్ సృష్టించడం జరిగిందన్నారు. ఒక లోడరు గంటకు 18 లీటర్ల డీజిల్ వినియోగించడం జరుగుతుందని దీని వలన ఒక గంటకు 1157.8 కిలోల ఉద్గారాలు వెలువడుతాయని సంవత్సరానికి 424 టన్నులు ఉధారాలను ఎలక్ట్రికల్ వాహనాలతో కాలుష్యం నివారణ జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో అదాని కృష్ణపట్నం పోర్టులో ఎక్కువ శాతం ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగించి కాలుష్యం నివా ణకు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. సుమారు ఒక ఎటక్ట్రికల్ లోడర్ 2 కోట్ల 80 లక్షలు విలువ చేస్తుందని ప్రస్తుతానికి అదాని కృష్ణపట్నం పోర్టులో మూడు లోడర్లు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఒక గంట చార్జింగ్ చేయడం వలన నాలుగు గంటలు నిరంతరంగా లోడర్ పనిచేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, లాజిస్టిక్స్ హెడ్ శ్రీధర్, సేఫ్టీ మేనేజర్ వేణు, టెక్నో కమర్షియల్ హెడ్ రమేష్ బాబు, కోల్ యార్డ్ హెడ్ విజయ మజ్జి, ఈహెచ్‌హెడ్ వేణు గోపాల్ రెడ్డి, రామకృష్ణ, గంగా సతీష్, వివిధ విభాగాలు హెచ్‌ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు వ్యతిరేకించిన విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వైసిపి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పార్లమెంటరీ సమావేశంలో వ్యతిరేకించారు. అయితే జాయింట్ పార్లమెంట్ కమిటి ఈ విషయమై వివిధ వాటాదారుల యొక్క అనేక ఆందోళనలు, దాని ప్రస్తుత రూపంలో సభ్యునిగా వైఎస్సార్సీ నేతలనందరిని కలవాలనికోరుతున్నానన్నారు.

కమిటిలో మీ మాట నిలబెట్టుకోండని, ఏదైనాఉంటే మీరు కలిగి ఉన్న ఆందోళనలులేదా అభ్యంతరాలు మీరు అప్పుడు నాకు ఇమెయిల్ చేయవచ్చని వేనుంబాక.విఆర్ అట్‌దిరేటాఫ్ సన్‌సాద్. ఎన్ఐసి.ఇన్‌సమస్యలను కమిటి ముందు ఉంచుతాను ఒక 'విభజన నోట్' ద్వారా ఇది భాగంగా ఉంటుంది. చరిత్రలో ఒక శాశ్వతరికార్డు అన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 233554
2nd Prize Rs.7000/- 04165
3rd Prize Rs.3500/-
04933 11396 19689 25693 42730
43752 55167 63994 71274 97934
4th Prize Rs.200/-
0694 0814 0852 2659 3552
4085 5872 8806 9716 9933
5th Prize Rs.100/-
1646 2678 2830 3430 3550
4056 5229 5403 6234 8465
6th Prize Rs.50/-
0044 1402 3826 5531 6979 8681
0072 1560 3954 5578 7223 8724
0194 1587 4010 5628 7284 8730
0299 1591 4174 5640 7343 8737
0523 2066 4282 5674 7367 9050
0555 2364 4435 5711 7647 9061
0633 2644 4501 5831 7783 9171
0636 2653 4573 5915 7787 9373
0684 3151 4675 6153 7802 9545
0765 3223 4683 6204 7889 9635
0815 3269 4731 6562 7965 9648
0832 3285 4751 6599 7975 9723
1049 3613 5123 6661 8089 9726
1075 3755 5131 6688 8278 9779
1162 3775 5291 6757 8357 9799
1289 3794 5335 6760 8466
1329 3819 5484 6793 8491

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 422321
2nd Prize Rs.7000/- 33624
3rd Prize Rs.3500/-
20180 31711 49130 51885 62337
67310 69373 83981 93210 98619
4th Prize Rs.200/-
0446 0460 0516 5037 6132
6334 6618 7469 7552 9698
5th Prize Rs.100/-
0091 1807 2274 4345 5124
5333 5997 8295 8387 9822
6th Prize Rs.50/-
0107 1779 3256 5612 6905 8442
0371 1874 3337 5643 6925 8449
0396 1940 3369 5723 7182 8494
0432 2134 3378 5918 7282 8803
0462 2242 3391 5979 7484 9242
0539 2505 3443 6006 7523 9339
0571 2651 3592 6033 7559 9347
0614 2796 3602 6054 7589 9351
0672 2854 3615 6149 7764 9384
0887 2899 3702 6252 7765 9446
0901 2914 3752 6463 7885 9477
1050 2930 4248 6541 7961 9600
1061 3034 4533 6628 8091 9637
1409 3067 4575 6679 8101 9801
1638 3174 4943 6699 8169 9863
1713 3181 5340 6805 8217
1767 3248 5479 6835 8271

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 692755
2nd Prize Rs.7000/- 25601
3rd Prize Rs.3500/-
04103 15365 26951 28888 29850
39709 49774 58792 61744 86715
4th Prize Rs.200/-
0802 0864 3574 4352 4626
4888 5773 6959 8515 9898
5th Prize Rs.100/-
0006 1268 1733 3041 3934
8406 8771 9038 9470 9872
6th Prize Rs.50/-
0000 1764 4114 5748 7010 8639
0149 1819 4172 5791 7047 8721
0209 2022 4212 5801 7086 8898
0287 2083 4226 5832 7102 9004
0314 2121 4237 6151 7154 9068
0423 2161 4515 6154 7216 9076
0432 2342 4613 6291 7358 9236
0544 2585 4781 6500 7368 9302
0569 2719 4869 6708 7461 9334
0914 2853 4907 6830 7513 9338
1080 2898 4996 6878 7561 9341
1160 2918 5031 6894 7887 9625
1368 3263 5319 6908 8125 9643
1378 3381 5331 6917 8177 9821
1610 3640 5462 6933 8243 9858
1717 3851 5465 6969 8338
1760 3969 5671 6970 8436

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 855623
2nd Prize Rs.7000/- 00014
3rd Prize Rs.3500/-
07195 33631 33809 34552 53530
60140 88198 90048 91619 99263
4th Prize Rs.200/-
0974 2969 3101 3396 4151
4422 4906 5092 5653 8055
5th Prize Rs.100/-
0794 3023 3062 3333 3407
3589 4449 7328 7753 8180
6th Prize Rs.50/-
0009 1692 4091 5637 7159 9087
0124 1711 4230 5704 7317 9136
0570 1842 4415 5790 7862 9170
0803 1870 4442 5837 7992 9178
0839 2109 4511 5853 7998 9183
0898 2351 4541 5894 8021 9264
1080 2425 4610 5901 8077 9314
1175 2445 4715 5971 8275 9377
1223 2476 4732 5998 8288 9431
1255 2745 4853 6115 8296 9524
1330 2966 4948 6150 8368 9534
1331 3240 5075 6259 8565 9617
1395 3418 5120 6319 8588 9711
1476 3494 5192 6553 8872 9752
1513 3549 5297 6902 8922 9754
1527 3614 5348 6978 8989
1670 3775 5608 7095 8999

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 488112
2nd Prize Rs.7000/- 45443
3rd Prize Rs.3500/-
10686 35946 46296 46518 47930
53321 62514 78028 81646 88742
4th Prize Rs.200/-
0248 0468 0474 0485 0514
1210 3112 4243 5931 8641
5th Prize Rs.100/-
0008 1251 3751 4880 5952
7491 8915 9024 9475 9543
6th Prize Rs.50/-
0111 1594 3364 4789 7130 9016
0320 1607 3401 4828 7441 9019
0459 1816 3441 4909 7466 9438
0579 2004 3490 5204 7485 9444
0585 2055 3561 5305 7536 9458
0633 2246 3569 5500 7546 9466
0734 2330 3652 5542 7550 9470
1044 2383 3796 5616 7593 9483
1159 2410 3860 5768 7620 9495
1203 2414 3923 5853 7641 9669
1221 2485 4207 6246 7795 9699
1407 2557 4254 6383 7798 9701
1432 2616 4315 6452 8235 9713
1463 2749 4649 6594 8556 9914
1484 3023 4695 6877 8701 9996
1493 3119 4705 7055 8764
1504 3221 4725 7122 8919

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 538214
2nd Prize Rs.7000/- 46357
3rd Prize Rs.3500/-
02252 05196 18062 20047 30798
39868 43824 49356 64981 78646
4th Prize Rs.200/-
0181 1222 1648 2463 4481
4717 4889 7460 8947 9410
5th Prize Rs.100/-
1219 1343 4022 5058 5536
5764 8056 9342 9415 9594
6th Prize Rs.50/-
0046 1259 2947 4979 6669 8338
0102 1304 3090 5092 6757 8343
0131 1478 3123 5430 6788 8394
0139 1605 3224 5453 6820 8518
0297 1632 3238 5515 6914 8557
0404 1868 3245 5639 6940 8583
0417 1918 3354 5719 7091 8718
0432 1966 3702 5722 7231 8729
0491 1989 3823 5772 7323 9320
0559 2116 4059 5871 7569 9485
0603 2173 4258 5903 7571 9682
0717 2234 4363 5940 7737 9867
0863 2340 4503 6083 7795 9951
0902 2473 4673 6363 7993 9980
0971 2667 4828 6419 8067 9988
0976 2753 4893 6555 8118
1062 2936 4905 6584 8242

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 472539
2nd Prize Rs.7000/- 94490
3rd Prize Rs.3500/-
01220 21110 55846 57437 60379
61367 61870 71409 72066 92517
4th Prize Rs.200/-
1056 2496 2779 3883 4057
4807 4942 7082 7841 9345
5th Prize Rs.100/-
0918 1756 2224 4356 4755
6795 7921 8608 8916 9432
6th Prize Rs.50/-
0000 1456 3084 5018 6578 8221
0058 1505 3175 5262 6591 8240
0062 1540 3447 5342 6610 8293
0105 1663 3454 5443 6611 8556
0115 1913 3867 5468 6753 8569
0130 1945 3975 5504 7353 8748
0222 1974 4038 5566 7387 8783
0293 2139 4048 5653 7409 8787
0354 2279 4159 5741 7504 8843
0397 2392 4227 5892 7658 8940
0501 2621 4417 5976 7688 9058
0763 2713 4560 6009 7721 9098
1209 2728 4711 6154 7868 9484
1290 2736 4769 6353 7881 9901
1348 2879 4780 6421 7938 9984
1354 3048 4839 6457 7957
1455 3071 4870 6525 8008

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 734321
2nd Prize Rs.7000/- 69382
3rd Prize Rs.3500/-
11846 14848 18910 34279 35127
72793 75618 77194 88380 92881
4th Prize Rs.200/-
1036 1241 4037 6394 6909
7539 8735 8821 9104 9398
5th Prize Rs.100/-
1844 2958 3083 4394 4667
4917 5009 6316 8876 9952
6th Prize Rs.50/-
0020 1828 3771 5501 6973 8932
0022 1861 3836 5584 7195 8933
0558 2074 3891 5628 7251 8943
0576 2100 3962 5763 7434 9221
0637 2101 4028 5846 7746 9275
0851 2196 4106 6081 7901 9317
0862 2308 4147 6176 8013 9405
0933 2645 4249 6180 8038 9437
1058 2669 4256 6201 8448 9669
1087 2762 4273 6233 8484 9696
1130 2852 4335 6313 8570 9707
1168 2935 4715 6337 8572 9787
1274 2987 4871 6460 8578 9855
1304 3074 4918 6519 8759 9874
1409 3102 5002 6569 8851 9984
1512 3156 5068 6609 8885
1771 3725 5373 6749 8893

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 184202
2nd Prize Rs.7000/- 41502
3rd Prize Rs.3500/-
08381 21970 31368 44662 48185
66373 68139 84297 84518 86186
4th Prize Rs.200/-
1163 1180 1965 2472 3522
4761 5545 6092 6135 8816
5th Prize Rs.100/-
0084 0816 0854 1750 2820
2898 4850 6059 7427 7538
6th Prize Rs.50/-
0092 1647 3215 5578 7330 8680
0190 1674 3219 5596 7411 8763
0228 1684 3403 5786 7428 8997
0318 1771 3734 5791 7599 9084
0367 1772 3934 5938 7703 9141
0368 1903 4058 5986 7750 9383
0413 1928 4504 6031 7773 9417
0421 2179 4510 6139 7779 9454
0462 2199 4529 6144 7828 9524
0479 2507 4673 6204 7929 9538
0802 2717 4709 6401 7995 9584
1015 2742 4745 6747 8013 9611
1046 2751 4768 6854 8144 9742
1126 2763 4785 6915 8155 9827
1345 2870 5099 6974 8235 9942
1438 3065 5223 7034 8479
1507 3168 5294 7125 8526

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 752395
2nd Prize Rs.7000/- 14892
3rd Prize Rs.3500/-
03771 06196 12085 18879 30475
37465 44288 45343 55569 57022
4th Prize Rs.200/-
1433 3171 3660 4513 4851
5653 7901 8429 8625 9302
5th Prize Rs.100/-
1691 3557 3708 3750 6267
6464 6671 7952 8508 8512
6th Prize Rs.50/-
0273 1786 4086 5260 7750 8784
0294 1802 4131 5322 7778 8808
0346 2057 4134 5371 7975 8833
0362 2097 4193 5563 8001 8966
0363 2129 4222 6018 8061 8978
0457 2770 4242 6167 8242 8981
0544 2813 4249 6382 8373 9026
0551 2971 4313 6681 8434 9254
0571 3056 4468 6918 8466 9264
0641 3071 4549 6995 8529 9286
0996 3211 4749 7081 8651 9335
1128 3360 4825 7160 8694 9514
1267 3406 4871 7230 8707 9619
1368 3488 4934 7602 8710 9843
1603 3556 5014 7683 8714 9975
1614 3626 5063 7703 8720
1784 3783 5225 7708 8732

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 169616
2nd Prize Rs.7000/- 71508
3rd Prize Rs.3500/-
14738 25236 36259 47314 58408
69161 71774 82409 93472 93831
4th Prize Rs.200/-
0734 1141 2757 4598 4831
5891 7044 7111 8201 9045
5th Prize Rs.100/-
0253 0357 2827 3283 6122
6647 6884 9361 9862 9876
6th Prize Rs.50/-
0234 1471 3447 4432 6504 8224
0375 1515 3510 4800 6859 8411
0444 1668 3537 4902 6883 8510
0493 1770 3606 4946 6940 8559
0498 1993 3626 5207 7541 8792
0588 2036 3642 5475 7629 8821
0647 2135 3770 5497 7656 8996
0657 2138 3800 5516 7690 9001
0816 2384 3894 5549 7701 9050
0904 2399 3910 5571 7721 9321
0950 2527 3969 5814 7738 9467
0970 2599 4005 5889 7879 9669
1034 2762 4145 5894 7884 9685
1042 3345 4146 5974 7934 9892
1202 3372 4230 6262 7952 9926
1261 3384 4256 6388 8106
1368 3430 4351 6460 8111

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 513539
2nd Prize Rs.7000/- 57370
3rd Prize Rs.3500/-
13159 24320 24782 35830 46630
57773 68620 79718 81830 92660
4th Prize Rs.200/-
0310 2012 4047 6136 6239
6365 7071 7548 7968 9454
5th Prize Rs.100/-
1090 1396 1989 2434 2791
3776 5077 7301 8706 8867
6th Prize Rs.50/-
0220 2224 4328 5728 6936 8447
0586 2227 4535 5757 7055 8680
0672 2290 4716 5784 7063 8856
0749 2417 4770 5849 7094 8935
0777 2632 4780 6065 7228 8973
0808 2794 4811 6126 7339 8988
0871 3088 4816 6144 7623 9108
0937 3265 5048 6192 7671 9128
0977 3435 5109 6193 7729 9208
1174 3914 5116 6219 7860 9233
1181 3923 5242 6392 7919 9414
1268 3965 5342 6569 7934 9569
1449 4045 5462 6617 7998 9650
1466 4073 5500 6641 8026 9689
1693 4130 5638 6664 8203 9784
1930 4139 5653 6698 8208
2202 4169 5679 6886 8217

# వెంటనే విధుల్లో చేరండి

>> ఆసుపత్రిలో కీలకప్రాంతాలన్నింటినీచూసి తమ ప్రణాళికలు సిద్ధంచేసుకుంది. వెంటనే రక్షణ సిబ్బందిని పెంచాలని, అన్ని ప్రాంతాల్లో సిసిటివి కెమేరాలు ఏర్పాటుచేయాలని, వైద్యులు, సిబ్బందికి పూర్తి మౌలికవ నరులు ఏర్పాటుచేయాలని ఆదేశాలు జారీచేసామని చంద్రచూడ్ తెలిపారు. కేవలం ఆదేశాలివ్వడమే కాదని, అమలుకు వచ్చేంత వరకూ చూసే బాధ్యత మాదేనన్నారు. ఇదిలా ఉంటే దర్యాప్తుచేస్తున్న సిబిఐ సుప్రీంకు నివేదిక ఇచ్చింది. మొత్తంక్రైమ్‌సీన్‌నే మార్చేసారని సిబిఐ ఆరోపించింది. కేసునమోదుచేసిన ఐదు రోజుల తర్వాత దర్యాప్తు సిబిఐకి అప్పగించారు. ఆసు పత్రికి వెళ్లేసరికిక్రైమ్‌సీన్‌ను మార్చినట్లు గుర్తించా మని బాధితురాలి దహనసంస్కారాలు జరిగాక అర్థరాత్రి సమయంలో ఎఫ్ఐఆర్ నమోదుచేయడం ఆశ్చర్యం కలిగించిందని సిబిఐ నివేదికలో వెల్లడిం చింది. పోస్టుమార్టంను విడియోతీసేంత వరకూ కుటుంబసభ్యులు యువ వైద్యులు పట్టుబట్టిన తర్వాతనే విడియోతీసారని నివేదికలో ప్రస్తావిం చారు. ఇదిలా ఉంటే సుప్రీం కూడా తీవ్రప్రశ్నలు వేసింది. శవపరీక్ష జరిగిన 18 గంటల తర్వాత క్రైమ్‌సీన్‌ను సీల్ చేయడం దేనికని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. కేసు నమోదులో 30ఏళ్లలో ఇలాంటి లోపాలు చూడలేదని ధర్మాసనం తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసింది. అలాగే వైద్యులు భద్రతకోసం ఏర్పాటుచేసిన టాస్క్‌ఫోర్స్‌కు సూచనలిచ్చేందుకు ఒక ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటుచేయాలని వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శికి ఆదేశాలు జారీచేసింది. అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల అధికారులు పోలీస్ అధికారులతోచర్చించాలని ఆదేశించింది. తర్వాత ఈకేసు విచారణను సెప్టెంబరు ఐదో తేదీకి వాయిదావేసింది.

**విధుల్లో చేరుతున్నాం: ఎయిమ్స్ ఆర్డీయే**

ఆర్జీకార్ ఆసుపత్రి వైద్యురాలి హత్యాచారం సంఘటనపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ గడచిన రెండు వారాలుగా నిరవధిక సమ్మెచేస్తున్న ఢిల్లీలోని ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్లు, సిబ్బంది తమ సమ్మెను విరమించి విధుల్లో చేరుతున్నట్లు ప్రకటించారు. సుప్రీంకోర్టు చేసిన విజ్ఞప్తిని అనుసరించి విధుల్లోకి వస్తున్నట్లు తెలిపారు. గురువారం రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్(ఆర్డీఎ) ఒక ప్రకటన విడుదలచేసింది. సుప్రీంకోర్టు జారీచేసిన హామీలను అనుసరించి వైద్య వృత్తినిపుణులు అందరూ సమ్మెను విరమిస్తున్నట్లు తెలిపింది. సుప్రీంకోర్టు కూడా మాపై నమ్మకం ఉంచండి విధుల్లోకి రండి అని చేసిన విజ్ఞప్తికి ఎయిమ్స్ వైద్యులు స్పందించారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా, ప్రజలకు సేవల్లో అంతరాయం కలిగించకూడదన్న లక్ష్యంతో 11రోజుల సమ్మెను విరమిస్తున్నట్లు ఆర్డీయే ప్రకటించింది.

# ఏదీ పరిష్కారం?

>> మండలం కరకంబాడి గ్రామం వద్ద బాలాజీ రిజర్వాయర్‌ను చేపట్టాలని ప్రతిపాదనలు,ఆలోచన వచ్చింది. ఈ ఆలోచనతో ఈ రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు శేషాచలం అటవీప్రాంతంలో రిజర్వు ఫారెస్టు అనుమతులు అవసరమయ్యాయి. ఈ అనుమతులకోసం చాలాకాలం కేంద్రప్రభుత్వం నుంచి వేచిచూడాల్సి వచ్చింది. గత తెలుగుదేశం ప్రభుత్వంలోని పాలకమండలి బాలాజీరిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు తీసుకుని చేపట్టింది. అయితే పూర్తిస్థాయిలో పనులు మొదలుకాలేదు. కరకంబాడివద్ద ఈరిజర్వాయర్‌ను 3.082 టిఎంసిల నీటిసామర్థ్యంతో నిర్మిస్తే 1 టిఎంసి తిరుమల తాగునీటి అవసరాలకు మరో 2 టిఎంసిల నీటిని మల్లెమడుగు ప్రాజెక్టుకు పంపి అటు తాగునీరు ఇటు 55వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే అవకాశంఉంటుందని భావించారు. తిరుమలకు వచ్చే భక్తులకు, స్థానికులు నివాసముం టున్న బాలాజీనగర్‌వాసులకు, హోటళ్లకు, వ్యాపారకేంద్రాలకు నీటి అవసరం ఉంది. ఈ దశలో ఐదు ప్రధాన జలాశయాలతోబాటు కల్యాణి డ్యామ్, తెలుగుగంగ నీటిని తిరుమలకు సరఫరా చేసుకుంటున్నారు. వీటికి అయ్యే ఖర్చుతో బాలాజీ రిజర్వాయర్ నిర్మించాలని గత తెలుగు దేశం ప్రభుత్వం భావించింది. 2014లో ఉన్న టిటిడి ధర్మకర్తలమండలి కూడా బాలాజీ రిజర్వా యర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు మొదలుపెట్టారు. 2018నాటికి ఈ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని అటు ప్రభుత్వం ఇటు టిటిడి యాజమాన్యం భావించినా ఇప్పటికీ పనులు ఆగిపోయాయి. ఈ పనులు ఏ కారణంతో ఆగాయనేది అధికారవర్గాలు సమాచారం ఇవ్వలేక పోతున్నా రిజర్వాయర్‌కు అడుగడుగునా అడ్డం కులు తగిలి ఎండమావిగానే మిగిలిపోయే పరిస్థితి నెలకొంది. 2015లోనూ వర్షాభావ పరిస్థితులు ఎదురై తిరుమలలో నీటి ఎద్దడి ఎదుర్కొన్నారు. 2019లోనే బాలాజీ రిజర్వాయర్ పరిస్థితిని టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు,ప్రభుత్వ నీట పారుదలశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్త కుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా బాలాజీరిజర్వాయర్ ప్రధానమని భావించారు. 2019వ సంవత్సరంతరువాత వరుసగా ప్రతి ఏడాది వరదలు, బలమైన వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధానజలాశయాలు గోగర్భండ్యామ్, పాప వినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార తీర్థాలు పూర్తిస్థాయి నీటిసామర్థ్యంతో నిండాయి. ప్రస్తుతం ఈ రిజర్వాయర్లలోని నీరు 120రోజుల వరకు మాత్రమే సరిపోయి నీరు అడుగంటింది.

## వారం - వర్జ్యం

తేది : 23-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
చవితి ఉ.10.39,
రేవతి రా.7.53,
వర్జ్యం ఉ.9.00-10.37,
దు.ఉ.8.31-9.21, 2) మ.12.44-1.34
శుభసమయం : ఉ.6.30-7.15,
సా.5.10-5.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. చేజారిన విలువైన డాక్యుమెంట్లు లభ్యమవుతాయి.

**వృషభం :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు. మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు.

**సింహం:** విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**తుల :** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుతుంది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** రుణబాధల నుండి బయట పడతారు. అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు.

**ధనుస్సు:** అనుకోని అతిథుల నుండి అరుదైన ఆహ్వానాలు పొందుతారు. విందు, వినోదాలు.

**మకరం:** పెట్టుబడులకు తగిన లాభాల పొందుతారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మీనం :** నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. ఉన్నత హోదాల్లోని వారితో పరిచయాలు ఏర్పడుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### రాజధాని నిర్మాణం, అన్న క్యాంటీన్లకు

# రూ.2 కోట్ల విరాళం

## విరాళాలిచ్చిన దాతలను అభినందించిన సిఎం చంద్రబాబు



రాజధాని నిర్మాణం,అన్న క్యాంటీన్లకు విరాళమందిస్తున్న పారిశ్రామికవేత్తలు

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నక్యాంటీన్ అమరావతి రాజధాని నిర్మాణానికి పలువురు విరాళాలు అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బుధవారం సచివాలయంలో కలిసి చెక్కులు అందించారు. విజయవాడకు చెందిన పారిశ్రామిక వేత్త , డీఆర్ఎన్ ఠాగూర్ గ్రూప్ చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్ అమరావతి రాజధాని అన్న క్యాంటీన్ లకు కోటి రూపాయలు చొప్పున రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. కడప జిల్లా పాయసం పల్లెకు చెందిన ఎన్వీ నారాయణ రెడ్డి రాజధాని రూ.10,00,116 ను విరాళంగా అందించారు. రాజధానిలో భాగస్వామ్యం కావాలనే స్ఫూర్తితో, పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ కు చేయూతను ఇవ్వాలనే మంచి ఆలోచనతో విరాళం ఇచ్చిన రవీంద్రనాథ్ ఠాకూర్ , ఎన్వీ నారాయణ రెడ్డి లను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

# ఎస్ఇజెడ్ అచ్యుతాపురం ప్రమాదంపై జ్యుడిషియల్ విచారణ కమిషన్ వేయాలి: సిపిఐ ఎమ్ఎల్ లిబరేషన్ డిమాండ్

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం మండలంలోని స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో భాగమైన ఫార్మా కంపెనీలో ఘోర ప్రమాదం జరిగింది. 17 మంది కార్మికులు మరణించగా 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. స్పెషల్ ఎకనామిక్ జోన్స్ దేశంలోనే స్వతంత్ర ప్రత్యేక పాలసీ ప్రాంతాలుగా ఉన్నాయి. ఎలాంటి నియంత్రణ పర్యవేక్షణ లేని ఈ ప్రత్యేక ప్రాంతాలలో కార్మికుల హక్కులను కాలరాయడంతో పాటు పర్యావరణ చట్టాలను ఖాతరు చేయరు అన్నది అందిరికీ తెలిసిన విషయమే. మన దేశంలో బడా కంపెనీలను రెగ్యులేట్ చేసే పర్యవేక్షక సంస్థలు చాలా దుర్భరంగా ఉన్నాయి. మరి ముఖ్యంగా కంపెనీ యొక్క కాలుష్యకారక కార్యకలాపాలు ప్రమాదకరమైన ఆపరేషన్ విషయంలో ఎలాంటి నియంత్రణ రక్షణ లేదు. ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో ఏ కంపెనీకి ఆ కంపెనీ తాన నిబంధనలను పాటిస్తున్నట్టుగా తనకు తానే ఆన్లైన్లో దృవీకరించుకునే వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఫలితంగా ఈ కంపెనీలు పెద్ద ఎత్తున పర్యావరణ విధ్వంసానికి పాల్పడడంతో పాటు కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నాయి. అత్యంత ప్రమాదకరమైన ఫార్మా కంపెనీలన్నింటినీ, అధికారంలో ఎవరున్నప్పటికీ సముద్ర తీర ప్రాంతంలోని చాలా సున్నితమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. అందుకు ప్రధాన కారణం కలుషితమైన కంపెనీ వ్యర్థ జలాలనె ఎలాంటి శుద్ధి చేయకుండా సముద్రంలో వదిలి వేయడం ద్వారా ఈ కంపెనీలు మరింత లాభాన్ని సాధించడానికి వెసులుబాటు కల్పించడమే ఇందుకు ప్రధానా కారణం. ఈ కంపెనీలన్నీ ప్రధాన స్రవంతి రాజకీయ పార్టీలకు ఎన్నికలలో భారీగా నిధులు ఇస్తున్నాయి. గెలిచినతార్వత ఈ కంపెనీలకు ఈ ప్రభుత్వాలు సేవలు అందిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నియమించే విచారణ కమిషన్ల వల్ల ఎలాంటి ఉపయోగం లేదని గతంలో కూడా నిర్ధారణ అయింది. ఇదివరకు జరిగిన ప్రమాదాలలో సైతం ఎవరికి ఎలాంటి శిక్షలు పడలేదు. ఏ కంపెనీ లైసెన్సులు రద్దు కాలేదు. ఇటువంటి ఘటన జరిగినప్పుడు మీడియాలో తమకు వ్యతిరేక ప్రచారం రాకుండా మేనేజ్మెంట్ చేయడం ప్రజలు మరిచిపోయిన తర్వాత విచారణ కమిటీలను అటకెక్కించడం రాష్ట్ర ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. ఈ నేపథ్యంలో సిపిఐ ఎమ్ఎల్ లిబరేషన్ పార్టీ ఈ క్రింది డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతుంది. మృతి చెందిన కార్మిక కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కావాలి. మృతి చెందిన వారికి తీవ్రంగా గాయపడిన వారి కుటుంబాలకు 50 లక్షలు చొప్పుడ గాయపడిన వారికి పాతిక లక్షలు చొప్పున నష్టపరిహారం మంజూరు చేయాలి. గాయపడిన కార్మికులు తిరిగి విధులలోకి చేరేంతవరకు వారి ఆరోగ్య ఖర్చులను కుటుంబ ఖర్చులను ఫార్మ కంపెనీ భరించాలి. అందుకు ఒక ప్రత్యేక ఖాతాను తెరిచి అందులో నిధులను డిపాజిట్ చేయాలి. ఫార్మా కంపెనీల భద్రత పర్యవేక్షణ చేసే అధికారులపై చట్టపరమైన చర్యలను వెంటనే మొదుల పెట్టాలి. ప్రస్తుతం జరిగిన ప్రమాదం మరియు గతంలో జరిగిన ప్రమాదాలపై హైకోర్టు పర్యవేక్షణలో ఒక జ్యూడీషియల్ విచారణ కమిటీని నియమించాలి.

## దస్త్రాలు తగలబెడితే క్రిమినల్ చర్యలు: సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్



**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన దస్త్రాలు(డాక్యుమెంట్లు), ఇతర పత్రాలను తగలబెడితే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దస్త్రాల ధ్వంసం ఘటనలు బయట పడుతున్న నేపథ్యంలో ఆయా శాఖల ఉన్నతాధికారులకు సీఎస్ ప్రత్యేక ఆదేశాలిచ్చారు. అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా, కారణాలు నమోదు చేయకుండానే దస్త్రాలను ధ్వంసం చేస్తున్నారన్నారు. కార్యాలయ పత్రాలు దస్త్రాల నిర్వహన ధ్వంసానికి సంబంధించి జిల్లా ఆఫీస్ మాన్యువల్ 13, సెక్రటేరియట్ ఆఫీస్ మాన్యువల్ 17 నిబంధనలను అన్ని శాఖలు అనుసరించాలి. రికార్డుల ధ్వంసానికి అనుమతి ఇచ్చే ముందు పత్రాలు, రికార్డులన్నింటినీ అధీకృత అధికారి పరిశీలించాలి. వాటన్నింటిని తిరిగి పొందేందుకు వీలుగా స్కాన్ చేసి, సర్వర్లు, హార్డ్ డిస్కుల్లో నిక్షిప్తం చేయాలి. తర్వాత సంబంధిత అధికారి సమక్షంలో ముక్కలుగా చేయాలి. పత్రాలను ఎట్టి పరిస్థిల్లోనూ దహనం చేయొద్దు. ఇలా చేస్తే అనుమానిత చర్యగా పరిగణించాలి. బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించడంతోపాటు క్రమశిక్షణా చర్యలు చేపట్టాలి. నేరపూరిత ఉద్దేశంతో చేసినట్లు భావిస్తే క్రిమినల్ చర్యలు ప్రారంభించాలి అని సీఎస్ ఆదేశించారు.

## పద్మవిభూషణ్ చిరంజీవికి సిఎం చంద్రబాబునాయుడు జన్మదిన శుభాకాంక్షలు



**విజయవాడ.ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** మెగాస్టార్ పద్మవిభూషణ్ చిరంజీవికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు." ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబుకు బర్త్‌డే విషెస్ చెబుతూ స్వయంకృషితో చలనచిత్ర రంగంలో ఎన్నో విజయాలను అందుకుని, అద్భుతమైన పాత్రలు పోషించిన చిరంజీవి వెండితెర ఆణిముత్యమన్నారు. తరాలు మారినా చెక్కు చెదరని ప్రేక్షాభిమానం ఆయన సొంతమని పేర్కొన్నారు. ఆయన స్థాపించిన ఐ బ్యాంకు, బ్లడ్ బ్యాంక్‌లు తనలోని మానవత్వానికి నిదర్శనమన్నారు. చిరంజీవి మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పేరు సార్ధకం చేసుకునేలా ఆయన చిరంజీవిగా ఉండాలని, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్ట చంద్రబాబు " ఎక్స్" చేసిన ట్వీట్:లో పేర్కొన్నారు. సినిమా కథనాయకులు సామాజిక సేవలో విరివిగా రావడానికి ఒక ట్రెండ్‌సెట్ చేయడంలో చిరంజీవి మార్గదర్శకునిగా నిలిచారన్నారు.

## ఆపద్బాంధవుడు అన్నయ్య: పవన్ కళ్యాణ్



**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** నా దృష్టిలో ఆపద్బాందువుడు అన్నయ్య చిరంజీవి. అన్నయ్య పుట్టిన రోజు సందర్భంగా ప్రేమపూర్వక శుభాకాంక్షలు ఆపత్కాలంలో ఉన్న ఎందరికో ఆయన సహాయం చేయడం నాకు తెలుసు. అనారోగ్యం బారనిపడినవారకి ప్రాణదానం చేసిన సందర్భాలు అనేకం. కొందరికి చేసిన సాయం మీడియా ద్వారా బాహ్య ప్రపంచానికి తెలిస్తే మరెన్నో సహాయాలు గుప్తంగా మిగిలిపోయాయు. కావలసిన వారి కోసం ఆయన ఎంతవరకైనా తగ్గుతారు. అభ్యర్థిస్తారు. ఆ గుణమే చిరంజీవి సుగుణ సంపన్నునిగా చేసిందేమో! గత అసెంబ్లీ ఎన్నికల కీలక దశకు చేరుకున్న తరుణంలో అయిదు కోట్ల రూపాయల విరాళాన్ని జనసేనకు అందజేసి, విజయాన్ని అందుకోవాలని మా ఇలవేలుపు ఆంజనేయుని సాక్షిగా చిరంజీవి ఆశీర్వదించారు. ఆయన ఆ రోజున ఇచ్చిన నైతిక బలం నైతిక మద్దతు జనసేనకు అకండ విజయాన్ని చేకూర్చాయి. అటువంటి గొప్ప దాతను అన్నగా ఇచ్చినందుకు ఆ భగవంతునికి సదా కృతజ్ఞుణ్ని తల్లి లాంటి మా వదినమ్మతో ఆయన చిరాయుష్షుతో ఆరోగ్యవంతంగా జీవించాలని ఆ దేవదేవుణ్ని మనసారా కోరుకుంటున్నాను.

# మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి

## - నిరసన గళం విప్పిన రైల్వే మజ్దూర్ యూనియన్..



మహిళా డాక్టర్ అత్యాచారం హంతకులను కఠినంగా శిక్షించాలని ఆందోళన చేస్తున్న రైల్వే మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త** ప్రభుత్వ కార్యాలయాల్లో, వైద్యాలయాలలో పని చేస్తున్న మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్.విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శి అశ్వినీలు డిమాండ్ చేశారు. కలకత్తాలోని ఆర్‌జికార్ ఆసుపత్రిలో ఈ నెల 09న ఓ మహిళా ట్రైనీ డాక్టర్‌ను అత్యాచారం, హత్య సంఘటనకు నిరసనగా స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట మజ్దూర్ యూనియన్ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రోజురోజుకు జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నయని కలకత్తాలోని ఆర్జికార్ ఆసుపత్రిలో పిజి శిక్షణ పొందుతున్న మహిళా డాక్టర్‌పై జరిగిన అతి భయంకరమైన కిరాతక, పాశవిక దాడే నిదర్శనమని, ఈసంఘటనతో యావత్తు దేశ ప్రజలు సిగ్గుతో తలదించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విధినిర్వహణలో ఉండే మహిళ సిబ్బందికి పూర్తి రక్షణ, భద్రతలను కల్పించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ముక్తకంఠంతో డిమాండ్ చేసింది. అత్యాచారం కేసు నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. దేశంలో నిత్యం ఎక్కడో ఒక చోట మహిళలపై చిన్నారులపై కామాందులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. నిర్భయ, దిశ వంటి చట్టాలు అమలులో ఉన్నప్పటికీ మహిళలపై అత్యాచారాలు, హత్యలు ఆగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పని చేస్తున్న కార్యాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, రక్షణ భద్రతను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఆసుపత్రి వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, వివిధ విభాగాలలో పని చేస్తున్న మహిళలు, మజ్దూర్ యూనియన్ డివిజనల్ కోశాధికారి శ్రీనివాస శర్మ, రైల్వే పెన్షన్ సంక్షేమ సంఘం డివిజనల్ కార్యదర్శి మస్తాన్‌వలీ, మజ్దూర్ యూనియన్ మహిళా విభాగం ప్రతినిధులు వరలక్ష్మి, విజయభాయి, జసంత, రోహిణి, అనితా, త్రివేణి, సరస్వతి, వివిధ బ్రాంచిలకు చెందిన ప్రతినిధులు, నాయకులు, అధిక సంఖ్యలో మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగకొట్టేసింది రూ.25లక్షలు, పోలీసులు నొక్కేసింది రూ.6లక్షలు

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద చోరీ సొత్తుతో పరారవుతున్న లారీ క్లీనర్‌ను పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి రూ.18.52 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఇది మీడియాకు పోలీసులు వెల్లడించిన కథనం,వారు చెప్పిన సమాచారాన్ని నందిగామ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిని ఏసీపీ రవికిరణ్ మీడియా ముందు ప్రవేశపెట్టారు. అనంతరం ఏసీపీ కేసు వివరాలను వెల్లడించారు. తెలంగాణలోని మధిర నుంచి ఈ నెల 17న లారీలో 300 బస్తాల మిర్చిని చత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ తీసుకెళ్లారు. అక్కడ విక్రయించిన అనంతరం లారీ డ్రైవర్ షేక్ ఖయ్యూం ఆ డబ్బుతీసుకుని క్లీనర్ పల్లెపోగు కోటేశ్వరరావుతో కలిసి బయల్దేరాడు. అనంతరం క్లీనర్ 18.52 లక్షలతో పరారయ్యాడు. దీంతో నందిగామ పోలీసులకు లారీ డ్రైవర్ ఫిర్యాదు చేశారువెంటనే అప్రమత్త మైన పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నందిగామ ఆటో స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న క్లీనర్ కోటేశ్వరరావును పట్టుకుని నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నందిగామ స్టేషన్ ఎఫ్ఐఆర్ నమోదు. ఇంత కథ నడిచిన తరువాత అసలు విషయం బయటకు వచ్చింది. నిందితుడు పల్లెపోగు చోరీ చేసిన సొత్తు రూ.25లక్షలని విచారణలో వెల్లడ యింది. మిగిలిన సొమ్ము ఏమైందని ఆరా తీస్తే నిందితున్ని చెక్ పోస్టు దగ్గర పట్టుకున్న పోలీసు సిబ్బంది రూ.6లక్షలు కాజేసి తమ జేబుల్లోకి తోసేసారు. మొత్తం అయిదుగురు పోలీసు అధికారులు కంచె చేను మేసిన చందంగా వ్యవహరించరన్న నగ్న సత్యం వెల్లడి కావడంతో ఏసీపీ రవికిరణ్ ముక్కున వేలేసుకున్నారు. విషయం బయటకు పొక్క టంతో డబ్బు నొక్కేసిన పోలీసు చోరాగ్రేసులు ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేసారు. దీంతో చోరీ సొత్తు మొత్తం రూ.25లక్షలు స్వాధీనం అయింది. సాంకేతికంశాలను పరిశీలించిన మీద ఈ మొత్తాన్ని బాధితులకు అందజేస్తామని ఏసీపీ రవికిరణ్ వెల్లడించారు. ఈ కేసులో ఘనత వహించిన పోలీసులపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేసారు.

## రూ.18.52 లక్షలతో పారిపోతున్న నిందితుడిని పట్టుకున్న పోలీసులు

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద చోరీ సొత్తుతో పరారవుతున్న లారీ క్లీనర్‌ను పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి రూ.18.52 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నందిగామ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిని ఏసీపీ రవికిరణ్ మీడియా ముందు ప్రవేశపెట్టారు. అనంతరం ఏసీపీ కేసు వివరాలను వెల్లడించారు. తెలంగాణలోని మధిర నుంచి ఈ నెల 17న లారీలో 300 బస్తాల మిర్చిని చత్తీస్‌గడ్‌లోని బిలాస్‌పూర్ తీసుకెళ్లారు. అక్కడ విక్రయించిన అనంతరం లారీ డ్రైవర్ షేక్ ఖయ్యూం ఆ డబ్బుతీసుకుని క్లీనర్ పల్లెపోగు కోటేశ్వరరావుతో కలిసి బయల్దేరాడు. అనంతరం క్లీనర్ 18.52 లక్షలతో పరారయ్యాడు. దీంతో నందిగామ పోలీసులకు లారీ డ్రైవర్ ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నందిగామ ఆటో స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న క్లీనర్ కోటేశ్వర రావును పట్టుకుని నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేశారు అని ఏసీపీ తెలిపారు.

## నేడు ఘనంగా జాతీయ స్పేస్ దినోత్సవం

### - ఇస్రో కేంద్రాలతో పాటు పలుచోట్ల కార్యక్రమాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 22 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్-3 ప్రయోగ విజయాన్ని జాతీయ స్పేస్ దినోత్సవంగా ప్రకటించిన తర్వాత ఇప్పటికే వాడవాడలా విజయోత్సవాలు నిర్వహించారు. సరిగ్గా గత ఏడాది ఆగస్టు 23న చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌లు చంద్రుని దక్షిణ ధ్రువంపై కాలుమోపిన సమయం గుర్తుంచుకొని జాతీయ స్పేస్ దినోత్సవాన్ని ప్రధాని మోడీ ప్రకటించారు. అనంతరం పార్లమెంటుకు ఎన్నికలు జరగడం, తిరిగి మోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరడంతో భారత అంతరిక్ష పరిశోధనపై మరింత దృష్టి పెట్టారు. ఒకవైపు రాకెట్ ప్రయోగాలు, మరోవైపు గగన్‌యాన్ ఏర్పాట్లు, పరిశోధనలతో పాటు చంద్రయాన్-3 విజయోత్సవాలు నిర్వహించారు. సాధారణంగా ఇస్రో ఆధ్వర్యంలో అక్టోబర్ మాసంలో అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా జరిగే కార్యక్రమం అయితే మన సత్తా చంద్రుని దక్షిణ ధ్రువంపై చాటి చెప్పడంతో భారత అంతరిక్ష పరిశోధన తలెత్తుకొని తిరిగేలా చేసింది. ఈ రోజును గుర్తుంచుకొని శాస్త్రవేత్తలకు దేశమంతా సలాములు కొడుతూ విజయోత్సవాలు జరిపారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి ఆయా ఇస్రో కేంద్రాల డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పట్టణాలు, నగరాలు, విశ్వవిద్యాలయాల్లో దేశ వ్యాప్తంగా వందల కార్యక్రమాలు జరిపారు.

## తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి :ఎంపి కలిశెట్టి , జయరాం



**తిరుమల,ఆగస్ట్ 22ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని గురువారం ఉదయం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, మాజీ ఎంఎల్‌సి బాబూరాజేంద్రప్రసాద్, మాజీమంత్రి జయరాం కుటుం బం దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు కోటి విరాళం



**తిరుమల,ఆగస్ట్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకువచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా నాణ్యతతో అన్నప్రసాదాలు వడ్డిస్తున్న ఎస్వీఅన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాత కోటిరూపాయలు విరాళమిచ్చాడు. గురువారం ఉదయం కాకినాడకు చెందిన ప్రసన్నకోట విరూపా పవర్ ప్రాజెక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 1,00,01,116 రూపాయలు చెక్కును టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి:మంత్రి ఆనంరామనారాయణ



**తిరుమల,ఆగస్ట్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి ఆనంరామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాన్, మంత్రి నారాలోకేశ్ ఆధ్వర్యంలో అన్ని సంక్షేమం దిశగా అడగులు వేస్తున్నారన్నారు. గురువారం వేకువజామున సినీనటుడు చిరంజీవితో కలసి మంత్రి ఆనం ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## శ్రీవారి సన్నిధిలో సినీనటుడు చిరంజీవి

### పుట్టిన రోజున స్వామివారి ఆశీస్సులందుకోవడం సంతోషం



**తిరుమల,ఆగస్ట్ 22ప్రభాతవార ప్రతినిధి:** సినీనటుడు, మాజీ కేంద్ర మంత్రి పద్మవిభూషణ్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా గురువారం వేకువజామున కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులందుకున్నారు. వేకువజామున నటుడు చిరంజీవి, తల్లి అంజనాదేవి, సతీమణి సురేఖ, కుమార్తె శ్రీజ, మనవరాళ్ళతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. చాలాకాలం తరువాత శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకోవడంతో సంతోషంగా ఉందని చిరంజీవి తెలిపారు. టిటిడి ఆలయ అధికారులు,తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, జనసేననేత డాక్టర్ హరిప్రసాద్, కిరణ్‌రాయల్ స్వాగతం పలికారు, టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, విఎస్ఒ అల్లంసురేంద్ర, ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం,శ్రీవారి చిత్రపటం బహుకరించారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన చిరంజీవిని చూసేందుకు భారీగాఅబిమానులు ఎగబడ్డారు. ఆయనతో కలసి సెల్ఫీలు తీసుకునేందుకు భక్తులు ,అభిమానులు ఆసక్తిచూపారు. తిరుమల డిఎస్పీ విజయశేఖర్,1టౌన్ సిఐ విజయకుమార్, 2టౌన్ సిఐ సత్యనారాయణ గట్టి భద్రత కల్పించారు.

## శ్రీవారి సేవలోనందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర



**తిరుమల,ఆగస్ట్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సినీనటుడు ,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, సినీనటి దివి, చిరంజీవి కుమార్తె శ్రీజ కుటుంబంతో కలసి వేంకటేశ్వరస్వామిని వేర్వేరుగా దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.


**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020. ఆంధ్రప్రదేశ్

**ఓ.ఎ.నెం.792/2023 లోని ఐఎ 1640/2024**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క రూల్ 5 లోని సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మరియు
మెస్సర్స్ అస్త్ర ఇంట్రాక్టివ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు టు,

**డి2: శ్రీ అబ్బిరెడ్డి నాగ సుబ్రహ్మణ్య వెంకట నరసింహారావు,** తండ్రి : శ్రీరామదాసు, #16-11/20/7/H/2A, 3వ అంతస్తు, వైష్ణవి కాంప్లెక్స్, డోమినోస్ పిజ్జా పైన, మూసారంబాగ్ మెట్రో స్టేషన్, సలీమ్ నగర్, మలక్‌పేట, హైదరాబాద్ - 500036.
**డి3: శ్రీ లాగుడు శ్రీను, ఫిజిక్స్ టీచర్,** కేరాఫ్ : సెయింట్ జోసఫ్ హై స్కూల్, అరకు ఆర్.ఎస్., విశాఖపట్నం - 531151.
**డి4: శ్రీ అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున స్వామి,** తండ్రి : శ్రీ రామదాసు, డి.నెం. 9-2-12/2, వెస్త వారి అగ్రహారం, వెంకటేశ్వర గుడి దగ్గర, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా - 533201.
**డి5: శ్రీ కిస్టపాటి విక్రమ్ రెడ్డి,** తండ్రి : శ్రీ సుబ్బయ్య, డి.నెం.2-41/ఎ, రెడ్డి కాలనీ, అప్పిరెడ్డిపల్లి, దేవరుప్పల మండలం, వరంగల్ జిల్లా - 506303.

**పేపరు ప్రచురణ ద్వారా సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున **ఓ.ఎ.నెం.792/2023, తేది.28.10.2024న** జాబితా (లిస్టెడ్) చేయటమైనది.
రుణం **రూ.1,56,48,326.06/-** వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి). చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ **తేది.28.10.2024న ఉదయం 10.30 గంటలకు** ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.
**(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 30 జూలై, 2024న ఇవ్వడమైనది)**
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు

23-8Pg6exHMNWJQE.qxd:23-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:26 AM Page 1



# సిఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

## కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 22, ప్రభాతవార్త:** అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈనెల 23న కొత్తపేట మండలం వానపల్లి లో జరిగే ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్లో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో అమలు చేసే ఉపాధి హామీ పనులను రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 23న గ్రామసభలు నిర్వహించి నిర్ణయించనున్నారని, ఆ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్తపేట మండలం వానపల్లిలో జరిగే గ్రామ సభలో పాల్గొనడానికి జిల్లాకు వస్తున్నారన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. గ్రామంలోని పళ్ళాలమ్మ అమ్మవారి గుడి దగ్గర ఏర్పాటు చేస్తున్న కార్యక్రమంలో సభా వేదిక ఏర్పాట్లు కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పర్యవేక్షించాలన్నారు. సభా వేదిక పరిసర ప్రాంతాల్లో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించడం, గ్రామసభను మార్గదర్శకాల ప్రకారం నిర్వహించేలా జిల్లా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు కార్యక్రమంలో అందరికీ తాగునీరు అందేలా చూడాలన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట జనరేటర్లను ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారులు గ్రామసభ జరిగే సమయంలో స్నాక్స్, రీ ఫ్రెష్మెంట్స్‌ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సభా ప్రాంగణంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి డాక్టర్లు, అత్యవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని 104, 108 వెహికల్స్‌ను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యాధికారులకు తెలిపారు. ముఖ్యమంత్రి కాన్వాయ్‌కి వాహనాలు ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాల్లో టోయింగ్ వేయకలను ఏర్పాటు చేయాలని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ ఏర్పాటు, గ్రీన్ రూమ్, వీవీఐపీల సీటింగ్ ఏర్పాట్లను ఆర్అండ్‌బి అధికారులు, అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి పర్యవేక్షించాలన్నారు. సభా ప్రాంగణంలో అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. సభా ప్రాంగణానికి చేరుకునే వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకి మీడియా పాసులు, సిబ్బందికి డ్యూటీ పాసులను కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఏర్పాటు చేయాలన్నారు. సౌండ్ సిస్టమ్, ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాట్లు, మీడియా కోఆర్డినేషన్, కార్యక్రమాన్ని లైవ్ కవరేజ్ చేయడం తదితర అంశాలను జిల్లా పౌర సంబంధాల అధికారి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, అమలాపురం ఆర్‌డిఓ జి.కేశవర్ధన్ రెడ్డి, కొత్తపేట ఆర్డీఓ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేదోక్తంగా సంకష్టహర చతుర్థి

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 22, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజాదికాలు వేదోక్తంగా అర్చకస్వాములు గురువారం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ పంచద్రవ్యాలతో అభిషేకం పూర్తిచేసి సుగంధ పరిమళ పుష్పాలతో చూడముచ్చటగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**- శ్రీ దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు:** గురువారం సందర్భంగా శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ పంచ ద్రవ్యాలతో అభిషేకం పూర్తిచేసి సుగంధ పరిమళ పుష్పాలతో చూడముచ్చటగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

**- దుర్గమ్మ సేవలో వ్యాసాశ్రమ పీఠాధిపతి:** దుర్గమ్మను గురువారం ఏర్పేడుకు చెందిన శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద గిరి స్వామీజి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

**- దుర్గమ్మ సేవ లో జమ్ము కాశ్మీ ర్ అధికారి:** దుర్గమ్మను గురువారం జమ్ము అండ్ కాశ్మీర్ పబ్లిక్ సర్వీస్ కమీషనర్ ప్రో తీష చంద్ర దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసా దం, శేష వస్త్రం, మె మెం టోలను అందిం చారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



కాశ్మీర్ పబ్లిక్ సర్వీస్ కమీషనర్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందచేస్తున్న ఆలయ సిబ్బంది

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న శాశ్వత అన్నదాన పథకానికి రు.1,00,011లను విరాళంగా బుధవారం విజయవాడకు చెందిన రాయప్రోలు బేబి సరోజిని విరాళంగా అందించారు. కొత్తపల్లి వెంకటకృష్ణ పేరిట అన్నదానం జరుపుటకు ఆలయ ఇఓ కెఎస్ రామారావుకు ఈ విరాళందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం , మెమెంటోలు ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- క్యూలైన్లలో ఈఓ తనిఖీలు :** దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల క్యూలైన్లను ఇఓ కెఎస్ రామారావు గురువారం తనికీ చేశారు. స్కానింగ్ పాయింట్ వద్ద ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు.



గణేశహోమం నిర్వహిస్తున్న దృశ్యం

# జమ్ముకాశ్మీర్‌లో పొత్తులు ఖరారు

## నేషనల్ కాన్ఫరెన్స్‌తో కలిసి పోటీకి కాంగ్రెస్ రెడీ

**శ్రీనగర్, ఆగస్టు 22:** జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో కాంగ్రెస్ పార్టీ కసరత్తులు వేగవంతం చేసింది. స్థానికంగా మంచి పట్టుఉన్న పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తులకు వచ్చింది. అవగాహనతో కూడిన పోటీ చేసేందుకు నిర్ణయించింది. ఎన్నికలకు పార్టీకేడర్‌ను చైతన్యం చేసేందుకు ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు శ్రీనగర్‌లో ఏర్పాటయిన కాంగ్రెస్ కేడర్ సమావేశంలో పాల్గొని ఎన్నికల్లో మనదే విజయం అంటూ పార్టీపరమైన హామీలు కూడా గుప్పించారు. ఇదిలా ఉంటే మరోపక్క నేషనల్ కాన్ఫ రెన్స్‌తో కూడా సంప్రదింపులు జరిపింది. సీనియర్ నాయకులు మాజీ ముఖ్యమంత్రులు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా ఇతర సీనియర్లతో జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయి. మొత్తం 90స్థానాల్లో ఏఏ స్థానాల్లో పోటీచేయాలన్నది కూడా ఖరారుచేసుకున్నట్లు సమాచారం. కాశ్మీర్‌లోయలో 12 స్థానాల్లో కాంగ్రెస్ పోటీచేయాలనినిర్ణయించింది. జమ్ముడివిజన్‌లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు 12 సీట్లను కూడా ఆఫర్‌చేసినట్లు సమాచారం. ఇటీవలజరిగినలోక్‌సభ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తుపెట్టుకుని కాంగ్రెస్ పోటీచేసింది. జమ్ములోని రెండు లోక్‌సభ స్థానాలు, లడక్‌లోని ఒక స్థానం నుంచి పోటీ చేసింది. కాశ్మీర్‌లోని మూడు స్థానాలనుంచి ఎన్సీ ముగ్గురిని పోటీకి దించింది. ఎన్సీ రెండు చోట్ల గెలుపొందగా కాంగ్రెస్ మూడు స్థానా ల్లోను ఓటమి పాల యింది. 90 స్థానాల్లో జమ్ము డివిజన్‌లో 43, కాశ్మీర్ డివిజన్‌లో 47 స్థానాలున్నాయి. వచ్చేనెల 18,25,అక్టోబరు ఒకటవ తేదీన మూడుదశల్లోజరిగే ఎన్నికలకుగాను ఇప్పటి నుంచే కాంగ్రెస్ తన ఎన్నికల వ్యూహాలను అమలుచేస్తోంది. 2014 తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో కాంగ్రెస్ ఫోకస్ పెంచింది.

చివరి ఎన్నికల్లో 87 స్థానాలకు పోటీచేయగా పిడిపి 28 సీట్లు గెలిచింది. బిజెపి 25 సీట్లు గెలిచింది. నేషనల్‌కాన్ఫరెన్స్ 15 సీట్లు, కాంగ్రెస్ 12 సీట్లు గెలిచాయి.

ఎన్కిల ఫలితాల్లో మెజార్టీకి అవసరమైన 44 సీట్లు మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో పిడిపి, బిజెపిలు కూటమిగా వచ్చి ముఫ్తీమహ్మద్ సయీద్ నాయకత్వంలోప్రభుత్వం ఏర్పాటుచేసినా మూన్నాళ్లముచ్చటగానే మిగిలింది. ప్రభుత్వాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలనను విధించారు. ఇపుడు తొలి అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసేందుకు బిజెపి కూడా సమాయత్తం అవుతోంది. స్థానిక పార్టీలు, కాంగ్రెస్ జమ్ము డివిజన్‌లో బిజెపిని 29 సీట్లకు తగ్గించాలని చూస్తున్నాయి. ఆతర్వాత ఎన్నికయి స్థానిక పార్టీలతోకలిసి ప్రభుత్వం ఏర్పాటుకు నిర్ణయించింది. బిజెపినుంచి పలువురు స్థానిక నాయకులు పార్టీని వీడివెళ్లి పోయారు.

# నేటి నుంచి రాష్ట్రం మీదుగా కొచ్చిన్-షాలిమార్ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ నేటి నుంచి రాష్ట్రం మీదుగా కొచ్చిన్-షాలిమార్-కొచ్చిన్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కొచ్చిన్ నుంచి షాలిమార్ వెళ్లే నెంబర్ 06081 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ నేటి నుంచి (ఈ నెల 23 సెప్టెంబర్ 13 వరకు) ప్రతి శుక్రవారాల్లో సాయంత్రం 4:20 గంటలకు కొచ్చిన్ నుంచి బయల్దేరి, ఆదివారం మధ్యాహ్నం 01:40 గంటలకు షాలిమార్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో షాలిమార్ నుంచి కొచ్చిన్‌కు బయల్దేరి నెంబర్ 06082 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 26 నుంచి సెప్టెంబర్ 16 వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 2:20 గంటలకు షాలిమార్ నుంచిబయల్దేరి బుధవారం తెల్లవారుజామున 4:20 గంటలకు కొచ్చిన్ చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు రాష్ట్రంలో రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, విజయగనరంలతో పాటు, కేరళ, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోని ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లలో నిలుస్తాయి.

# శాంతి భద్రతల విషయంలో చంద్రబాబు విఫలం

## - ప్రజాస్వామ్య బద్ధంగానే టిడిపి దౌర్జన్యాలను ఎదుర్కొంటాం

## - ఎస్పీని కలిసి జిల్లాలో శాంతిభద్రతలపై ఫిర్యాదు చేసిన వైఎస్సార్సీనేతలు

**అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్తే.. దాడులకు పాల్పడే ప్రయత్నం చేస్తున్నారని పెద్దారెడ్డి తాడిపత్రి నియోజకవర్గానికి వెళ్తే తప్పేంటని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితులపై తాడిపత్రిలో ఇటీవల జరిగిన ఘటనలపై జిల్లా ఎస్పీ జగదీష్‌ను వైసీపీ ముఖ్య నేతలు కలిసి వివరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శంకర్‌నారాయణ, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్, జేసిఎస్ కన్వీనర్ శివారెడ్డిలు గురువారం కలిశారు. ఈ సందర్భంగా తాడిపత్రిలో ఇటీవల మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై దాడికి యత్నించడమే కాకుండా వైసీపీ నేత నివాసంపై జరిగిన దాడులను, ఆస్తుల ధ్వంసాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. టిడిపి నేతలు అప్రజాస్వామికంగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా వైసీపీ నేతలకు రక్షణ కల్పించాలని ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితిపై ఎస్పీతో వారు చర్చించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ అనుమతితో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లారన్నారు. అయితే తాడిపత్రికి మాజీ ఎమ్మెల్యే వెళ్లేందుకు అధికార పార్టీ నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. తాడిపత్రిలో వైసీపీ కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందని, వైసీపీ శ్రేణులపైనే దాడులు చేసి తిరిగి వారిపైనే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయకత్వంలో వ్యవస్థలకు రక్షణ లేకుండా పోతోందని ఒక మాజీ ఎమ్మెల్యేకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారని చంద్రబాబునాయుడు మాట్లాడుతున్నారని 1995 నాటి పరిస్థితులు అంటే జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితి ఘోరంగా ఉండేదని, తిరిగి అలాంటి పరిస్థితులను తీసుకొస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్దతుల్లో పోరాడుతామని శాంతి భద్రతలు శాంతియుతంగా తమ ప్రయత్నం చేస్తున్నామని వైసీపీ నేతలకు రక్షణ లేకుంటే తామే రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని స్పష్టం చేశారు.

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో ఉండే పరిస్థితి కల్పించాలని లేదంటే తామే తాడిపత్రికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. కేవలం అధికార పార్టీకి సమయం ఇవ్వాలన్న భావనతోనే తాము ఉన్నామని అయితే టిడిపి నేతలు దీనిని అలుసుగా తీసుకుంటే తాము కూడా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.



ఎస్పిని కలిసిన అనంతరం విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, వైఎస్సార్సీ నేతలు

# కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య క్విడ్ ప్రోకో

## చీకటి ఒప్పందానికి రాజ్యసభ అభ్యర్థే సాక్షి

## 38 మంది ఎమ్మెల్యేలున్నా బిఆర్ఎస్ నామినేషన్ ఎందుకు వేయలేదు?

## అదానీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ధర్నా చేయడం సిగ్గుచేటు

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొద్ది రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు తెలంగాణ ప్రజలకు నష్టం చేకూరేలా ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒకన ప్రకటన విడుదల చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీల అమలు కోసం రాష్ట్ర ప్రజలంతా గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. ముఖ్యంగా రైతులందరికి రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెబుతున్నా మాటలకు క్షేత్రస్థాయి అమలైన తీరుకు పొంతనే లేదన్నారు. నూటికి 70 శాతం మంది రైతులు రుణమాఫీ అందక తీవ్ర ఆందోళనతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తులం బంగారంతో పాటు స్కూటీతో పాటు ప్రతి మహిలకు రూ.2,500ల చొప్పున నెలనెల నగదు ఇస్తామని హామీలను నమ్మి ఓటేసిన మహిళలంతా వాటి కోసం గత ఎనిమిది నెలలుగా ఆశగా ఎదురుచూస్తు న్నాన న్నారు. ఒక్కో నిరుద్యోగికి ప్రతినెల రూ.4,000 నిరుద్యోగ భృతి, వృద్దులకు నెలనెలా రూ.4,000 చొప్పున ఆసరా పెన్షన్ అందిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన మాటలను నమ్మి రాష్ట్రంలోని నిరుద్యోగులు, వృద్దులు ఆశతో ఉన్నారన్నారు.

ఎనిమిది నెలలు అయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రధానప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ అందుకు భిన్నంగా వ్యవహరించడం విస్మయం కలిగిస్తోందన్నారు. అధికార పార్టీతో బిఆర్ఎస్ కుమ్మక్కైందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడం సాధ్యం కాదని తేలిపోయిందన్నారు. అధికార కాంగ్రెస్‌పార్టీ బిఆర్ఎస్‌తో కలిసి ప్రజల చర్చను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. ఇద్ద మధ్య క్విడ్ ప్రోకో (నీకింత నాకింత లాభం) ఒప్పందంలో భాగంగా కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, మియాపూర్ భూములు, నయీం డైరీ కేసులను పూర్తిగా నీరుగార్చారన్నారు. కెసిఆర్ కుటుంబాన్ని జైలుకు వెళ్లకుండా తప్పించారన్నారు. లిక్కర్ కేసులో అడ్డంగా దొరికి జైలు పాలైన కెసిఆర్ కుమార్తె కవితకు బెయిలు ఇప్పించేందుకు స్వయంగా కాంగ్రెస్ నేత కోర్టులో విశ్వప్రయత్నం చేస్తూ వాదనలు వినిపించారన్నారు. అందుకు ప్రతిఫలంగా బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సీటుకు మద్దతు ఇచ్చిందన్నారు.

బాధ్యతాయుతమైన అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆడుతున్న డ్రామాలను, ఇద్దరి మధ్య కొనసాగుతున్న చీటకి ఒప్పందాలను బిజెపి ఒప్పందాలను బిజెపి కొనసాగుతున్న చీకటి ఒప్పందాలను బిజెపికి ఎప్పటికప్పుడు బట్టబయలు చేస్తుండంతో ఓర్వలేని కాంగ్రెస్, బిఆర్ పార్టీలు రెండు కుమ్మక్కై ప్రజలకు ప్రయోజనం లేని అంశాలపై లొల్లి చేస్తూ చర్చను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. అదేవిధంగా బిజెపిని బదనాం చేసేందుకు అదానీ, సెబీ అంశాలను సిఎం రేవంత్‌రెడ్డితో సహా కాంగ్రెస్ నేతలు తెరపైకి తీసుకొచ్చి పక్కదాని పట్టిస్తున్నారన్నారు. దావోస్ వెళ్లినప్పుడు ఆదానీ గ్రూప్ చైర్మన్ ఆదానీ గ్రూప్ చైర్మన్ గౌతం ఆదానీతో సమావేశమై రూ.12400కోట్ల ఒప్పందాలు కుదర్చుకున్నారన్నారు. గ్యారెంటీలు, రుణమాఫీపై దృష్టిసారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# నేను ప్రజల మనిషిని.. సెక్యూరిటీ అవసరం లేదు

## మంత్రి పదవిపై ఎలాంటి చర్చ జరగలేదు

## నిరంకుశ పాలనను అంతమొందించేందుకే

## కాంగ్రెస్‌తో పొత్తు: మీడియాతో ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షుడు ప్రొ.కోదండరాం తనకు కేటాయించిన సెక్యూరిటీని నిరాకరించారు. తాను ప్రజల మనిషిననీ, సెక్యూరిటీ ఉండటం వల్ల ప్రజలతో తనకున్న సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ప్రొ.కోదండ రాం గురువారం మీడియా ప్రతినిధులతో పలు అంశాలపై చిట్‌చాట్ నిర్వహిం చారు. ఎమ్మెల్సీగా తన పాత్ర కొత్తగా ఉందనీ, వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు సమస్య లపై విజ్ఞాపన పత్రాలు ఇస్తున్నారనీ, వాటిని పరిశీలించి పరిష్కా రానికి సంబంధిత అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎలాగైతే ప్రజల మధ్యన ఉన్నామో ఇప్పుడు కూడా అదే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తాననీ, ఈ శని ఆదివారాల్లో శిక్షణా తరగతులు ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. తనకు మంత్రి పదవి ఇచ్చే విషయంపై ఎలాంటి చర్చ జరగలేదనీ, కానీ విస్తృతమైన పాత్ర పోషించాలని కోరుతున్నారని తెలిపారు. ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అభివృద్ధి కోసం మరో పోరాటం చేయాలని జయశంకర్ సార్ చెప్పేవారనీ, ఇప్పుడు అదే విధంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజల సమస్యలను తెలిపేందుకు అవకాశం ఉండేది కాదనీ, నిరసన కార్యక్రమాలు చేపడితే ముందస్తు అరెస్టులు నిర్బంధాలతో అప్రజాస్వామికంగా వ్యవహరించే వారని అలాంటి పరిస్థితుల్లో ఐక్య పోరాటాల ద్వారా నిరంకుశ పాలనను ఓడించడానికి తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టీజేఎస్ పార్టీ చేసే అంశంపై రాష్ట్ర కమిటీలో చర్చించాలనీ, డబ్బుల రాజకీయాల్లో వెనకబడి ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఒక నైతిక శక్తిగా నిలబడ్డామన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయడం సాహసోపేత నిర్ణయమనీ, కొద్ది మంది రైతులకు రుణమాఫీ జరగలేదనీ, గత ప్రభుత్వంలో రేషన్ కార్డు పంపిణి జాప్యం వల్ల రుణమాఫీలో ఇబ్బందులు తలెత్తాయని స్పష్టం చేశారు. పదేళ్ల మున్సిపల్ శాఖ మంత్రిగా చేసిన కేటీఆర్ అక్రమ కట్టడాలను ఎందుకు కూలగొట్టలేదనీ, అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్ లీజుకు తీసుకున్నానని చెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పదేళ్ల తెలంగాణను విధ్వంసం చేసిన వాళ్లే నీతి మాటలు మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి ఎమ్మెల్సీ కోదండరాం విమర్శించారు.



# గ్రేటర్ హైదరాబాద్ శివార్లలో మరో హత్య

## బిటెక్ విద్యార్థిని కత్తులతో పొడిచిన నిందితులు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర శివార్ల లో ఓ బిటెక్ విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. స్నేహితులతో కలిసి హోటల్‌కు వచ్చిన సదరు విద్యార్థిపై కత్తులతో ప్రత్యర్థులు దాడి చేసి కడతేర్చారు. ఈ సంఘటన నగరానికి కూతవేటు దూరంలో ఉన్న బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. గత పక్షం రోజుల్లో ఇదే పిఎస్ పరిధిలో ఈ హత్య రెండవది కావడం గమనార్హం. సరిగ్గా రెండు వారాల క్రితం బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులో రౌడీషీటర్ రియాజ్‌ను ప్రత్యర్థులు కారుతో ఢీకొట్టి రివాల్వర్‌తో కాల్పులకు తెగబడి రాడ్లు, కర్రలతో మోది హత్య చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇంతలో ఇదే పిఎస్ పరిధిలో మరో హత్య జరగడం కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచుగా హత్యలు జరుగుతుండడం అటు పోలీసుల్లో ఇటు ప్రజల్లో కలవరం రేకెత్తిస్తు న్నది. గురువారం సాయంత్రం జరిగిన హత్యాస్థలిని మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. తాజాగా జరిగిన బిటెక్ విద్యార్థి హత్యకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా మధిర ప్రాంతానికి చెందిన శాంతయ్య కుటుంబం చాలా సంవత్సరాల క్రితం బాలాపూర్ ప్రాంతానికి వచ్చి నివసిస్తున్నది. అయితే శాంతయ్య కొడుకు మోండ్రు ప్రశాంత్ (21) నాదర్‌గుల్‌లోని ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతు న్నాడు. అయితే గురువారం సాయంత్రం కాలేజీ నుండి బాలాపూర్‌కు వచ్చిన ప్రశాంత్ స్థానికంగా ఉన్న మండి 37 అరేబియన్ రెస్టారెంట్‌కు వచ్చాడు. అక్కడ పాన్‌షాప్ వద్ద ఏదో విషయంలో గొడవ జరగగా అక్కడే ఉన్న నలుగురిలో ఒకడు కత్తితో దాడి చేసి విచక్షణారహితంగా పొడిచాడు. దీంతో తీవ్ర గాయాల పాలైన విద్యార్థి విలవిలలాడుతూ అక్కడికక్కడే మృతి చెందాడు.

# ప్రపంచంలో రెండో అతిపెద్ద వజ్రం లభ్యం

## 2,492 క్యారట్ల విలువైనదిగా కంపెనీ వెల్లడి

**గాబొరోన్(బోట్స్‌వానా), ఆగస్టు 22:** బోట్స్‌వానాలోని కరోవే గనిలో 2492 క్యారట్ల అత్యంత విలువైన వజ్రం లభిం చింది. ప్రపంచంలోనే ఇది రెండో అతి పెద్ద వజ్రమని లుకారా డైమండ్ కార్పొరేషన్ గురువారం వెల్లడించింది. కరోవే గనిలో ఏర్పాటుచేసిన ఎక్స్‌రే డిటెక్షన్ టెక్నాలజీ ఆధారంగా ఈ వజ్రాన్ని గుర్తించినట్లు కంపెనీ తెలిపింది.


1905లో దక్షిణాఫ్రికాలో వెలికితీసిన 3106 క్యారెట్ల కల్లినల్ వజ్రయం ప్రపంచంలోనే అతిపెద్దది. అయితే తాజాగా లభించిన ఈవజ్రం రెండో అతిపెద్ద వజ్రంగా నిలిచిందని కంపెనీ వివరించింది. ఈ వజ్రం విలువ, నాణ్యత విషయాలను మాత్రం కంపెనీ వెల్లడించలేదు. ఈ అసాధారణమైన 2,492 క్యారెట్ల వజ్రాన్ని గుర్తించడం ఎంతోసంతోషంగా ఉందని లుకారా కార్పొరేషన్ అధ్యక్షుడు విలియం లాంబ్ వ్యాఖ్యానించారు.

# నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి ఏప్రిల్ ఆఖరుకల్లా భూసేకరణ పూర్తి చేయాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 22,ప్రభాతవార్త:** నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ ఎట్టి పరిస్థితిలో అడ్డు కాకూడదని, వచ్చే యేడాది ఏప్రిల్‌కల్లా పూర్తి చేయాలని నీటి పారుదలశాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులకు హితవు చెప్పారు. గురువారం సెక్రటేరియట్‌లో నల్లగొండ లోకసభ సభ్యుడు కుందూరు రఘువీర్‌రెడ్డి, శాసనసభ్యులు కుందూర్ జయవీర్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలతో పాటు ఇఎన్‌సి అనిల్‌కుమార్, నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, చీప్ ఇంజనీర్లు అజయ్ కుమార్, నాగేశ్వరావు తదితరులు పాల్గొని నల్లగొండ జిల్లాలోని నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పురోగతి, నీటివనరుల అభివృద్ధి, మరమ్మతులపై కార్యచరణపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్య క్షతన సమీక్ష చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భూసేకరణ విషయంలో భూములు కోల్పోతున్న రైతులతో త్వరితగతిన సంప్రదింపులు జరపాలని సూచించారు. అటవీశాఖ భూములకు అదనంగా చెల్లించాల్సిన చెల్లింపుల విషయంలో కూడా ప్రతపాదనలు చేయాలని కోరారు. పెండిగ్‌లో ఉన్న 23 కోట్ల రూపాయల బకాయిలు చెల్లిం చాలని సూచించారు. నాగార్జున సాగర్ నియో జకవర్గంలో కొత్తగా నిర్మించ తలపెట్టిన చెక్‌డ్యామ్ నిర్మాణానికి పాలనపరమైన అనుమతులు తీసుకోవడంతో పాటు మొత్తం ఐదు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ నిర్వహణ మొదలు పెట్టామని తెలిపారు.

ఎఎంఆర్‌పి పరిధిలోని లోలెవల్ కెనాల్‌లో జంగల్ కటింగ్ వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. నాగా ర్జునసాగర్ కెనాల్ పరిధిలోని కాలువలు మరమ్మతు చేయాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి సూచించారు.



23-8pg5.qxd:23-8pg5.qxd 1/1/02 6:18 AM Page 1



# శాంతి స్థాపనకు భారత్ మద్దతు

## పోలండ్‌లో ప్రధాని నరేంద్రమోడీ



**వార్సా, ఆగస్టు 22:** ఉక్రెయిన్‌తోపాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. యుద్ధ క్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వా నికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశా లతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

**పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ..**

రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోడీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరు దేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోడీకి ఘనస్వాగతం లభించింది. 'భారత్-పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 యేళ్ల తర్వాత భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది' అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాన టస్క్ స్పందిస్తూ..'చివరకు, 45యేళ్ల తర్వాత.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది' అని ఎక్స్‌లో పోస్టులో చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోడీ భేటీ కానున్నారు.

**పోలండ్ విదేశాంగ మంత్రితో..**

ప్రధాని మోడీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కితో భేటీ అయ్యారు. ఉక్రెయన్ సంక్షోభం, ఇండో-పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహాకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.



### ఇండియా కూటమి అధికారంలోకి రాగానే

# జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

## శ్రీనగర్ పార్టీ సమావేశంలో ఎంపి రాహుల్ గాంధీ

**శ్రీనగర్, ఆగస్టు 22:** జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక రాష్ట్రహోదా కల్పిస్తామని, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మారిన జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించడంతోపాటు ప్రజలకు స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించడం తమ బాధ్యత అని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్ గాంధీఅన్నారు. జమ్ముకాశ్మీర్ ప్రజలతో మమేకం అయ్యామని, కాంగ్రెస్ పార్టీకి జమ్ముకాశ్మీర్‌తో ఉన్న బంధం రక్తసంబంధం లాంటిదని అన్నారు. ఇండియాకూటమి నేతగా ఆయన కాశ్మీర్‌లో ఎన్నికల సందర్భంగా తొలిపర్యటన చేసారు. రాష్ట్రహోదాను ఎన్నికలకుముందే ఇస్తారని భావించామని, కానీచేయలేదని ఆయన ఎన్డీయేపై మండిపడ్డారు. ఎన్నికలు ముందే ప్రకటించినందున తమపార్టీప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనేరాష్ట్రహోదా కల్పిస్తామని ప్రకటించారు. వచ్చేనెల 18, 25, అక్టోబరు ఒకటవ తేదీ జరిగే పోలింగ్‌లో జమ్ముకాశ్మీర్ ప్రజలు 2014 తర్వాత మొట్టమొదటి అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొంటున్నారని విద్వేషాన్ని వీడి ప్రేమను పంచే పార్టీలనే ఎన్నుకోవాలని కోరారు. భారత్ జోడో యాత్రలో విద్వేషాల బజారు నుంచి ప్రేమదుకాణాలు తెరుద్దామని చేసిన నినాదాన్ని ఈసందర్భంగా గుర్తుచేసారు. జమ్ముకాశ్మీర్‌ప్రజలంటే తనకు ఎంతో అభిమానమని, తనకు ఈ ప్రజలతో ఎంతో పురాతన సంబంధం ఉందని, రక్తసంబంధం ఉందని అన్నారు. శ్రీనగర్‌లో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేతో కలిసి రాహుల్ సభలో పాల్గొనిప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీకే కాకుండా ఇండియా కూటమి ప్రధాన బాధ్యత అని రాష్ట్రహోదా కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. స్వాతంత్ర్యం తర్వాత అనేక కేంద్ర పాలితప్రాంతాలకు రాష్ట్రహోదాలభించిందని, కేవలం జమ్ముకాశ్మీర్‌కు మాత్రమే జాప్యం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటమికి జమ్ముకాశ్మీర్‌ప్రజలే ముఖ్యమని ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఇదేమీ రాజకీయాలు చేసేప్రకటన తాను చేయడంలేదని రాహుల్ స్పష్టంచేసారు. 2012లో కూడా జమ్ముకాశ్మీర్‌లో ఒకటన్నెల్ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా కూడా రాహుల్ ఇదేమాట చెప్పారు. తాను కాశ్మీరీనని జీవితాంతం జమ్ముకాశ్మీర్‌ప్రజలతోనే సంబంధాలు కొనసాగిస్తానని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్యసభ విపక్షనేత మల్లిఖర్జున్‌ఖర్గే కూడా ఓటర్లు చైతన్యవంతులు కావాలని, సరైననేతలనే ఎన్నుకోవాలనిపిలుపునిచ్చారు.



## మహిళలపై లైంగిక దాడుల నియంత్రణకు కఠిన చట్టం

### ప్రధాని మోడీకి బెంగాల్ సిఎం లేఖ

**కోల్‌కతా, ఆగస్టు 22:** దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు, చిన్నారులపై లైంగిక దాడులు ఆందోళన రేకెత్తిస్తున్నాయని, వీటి నియంత్రణకు కఠిన చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాశారు. కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటన కలకలం రేపిన క్రమంలో మోడీకి దీదీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశవ్యాప్తంగా రోజూ దాదాపు 90 లైంగిక దాడుల కేసులు నమోదవడం భయోత్పాతం కలిగిస్తోందని ప్రధానికి రాసిన లేఖలో మమతాబెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారని పశ్చిమబెంగాల్ సిఎం ముఖ్యసలహాదారు అలపన్ బందోపాధ్యాయ్ గురువారం వెల్లడించారు. దేశవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న అరాచకాలు సమాజంలో విశ్వాసాన్ని, మనస్సాక్షిని ప్రభావితం చేస్తున్నాయని ఈ లేఖలో ఆమె పేర్కొన్నారు. మహిళలు భద్రతతో విశ్వాసంతో జీవించేలా చూసేందుకు ఈ అరాచకాలకు చరమగీతం పాడేందుకు పూనుకోవడం మన కర్తవ్యమని దీదీ లేఖలో ప్రస్తావించారు. అత్యంత హేయమైన ఈ తరహా నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కేంద్రం చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి కేసుల్లో 15 రోజుల్లోనే విచారణ ముగిసేలా చూడాలని లేఖలో అభ్యర్థించారు.

## రైతు సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

### -సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22 :** శంభుప్రాంత సరిహద్దు వద్ద జాతీయ రహదారి ఏర్పాటు చేసిన బారికేడ్లు తొలగించడంపై సుప్రీంవిచారణ జరిపింది. హరియాణాలోని అంబాలా సమీపంలోని శంభూ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను వారం రోజుల్లోగా తొలగించాలని హైకోర్టు ఇచ్చిన హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం రైతుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు బహుళ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. రైతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలను కోరింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్వల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తెలిపింది. రైతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలను కోరింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంక్ దత్తా, జస్టిస్ ఉజ్వల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తెలిపింది. ఆగస్టు 12న అత్యున్న న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు నిరసన తెలుపుతున్న రైతులతో తాము సమావేశం నిర్వహించామని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకు తెలియజేసింది.

అంతేగాక, జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బారికేడ్లను పాక్షికంగా తొలగించేందుకు అంగీకరించినట్లు వివరించింది. ఈ ఏడాది ఫిబ్రవరి రైతు ఉద్యమం సందర్భంగా 'చలో ఢిల్లీని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే వాటిని వారంలోగా తొలగించాలని పంజాబ్-హరియాణా హైకోర్టు ఆదేశించింది.

## మాజీ ప్రధాని షేక్ హసీనా దౌత్య పాస్‌పోర్టు రద్దు!

### 40కి పైగా కేసులు నమోదు!



**ఢాకా, ఆగస్టు 22 :** మాజీ ప్రధాని షేక్ హసీనా దౌత్య పాస్‌పోర్టును ప్రభుత్వం రద్దు చేసింది. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన ఈ దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్‌పోర్ట్ ఉన్న వారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసాలేకుండా ప్రయాణించే వీలుంటుంది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో ప్రధానిగా ఉన్న షేక్ హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఆగస్టు 5 నుంచి ఆమె భారత్ ఆశ్రయం పొందుతున్నారు.

మరోవైపు దేశధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి సారథిగా నియమితులయ్యారు. ఈ ప్రభుత్వమే పాస్‌పోర్టును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ఆమెకు దౌత్యపరంగా ఉన్న అన్ని వెసులుబాట్లు లేకుండా పోతాయి. ఆ పాస్‌పోర్టు వల్లే ఆ భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలా ఉంటే చట్ట బద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషలిస్ట్ పార్టీ భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. బంగ్లాలో చోటు చేసుకున్న హింసాఆకండకు సంబంధించిన హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి.

ఈవిషయంలో విచారణ జరిపేందుకు హసీనాను తమ దేశానికి అప్పగించాలని తాజాగా బీఎన్‌పీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లామ్ అలంగిర్ డిమాండ్ చేశారు.

## రాజకీయం చేయకండి..చట్టం తనపనిచేస్తుంది!

### బెంగాల్ టిఎంసి సర్కారు, కేంద్రానికి సుప్రీం చురకలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** చట్టం తనపని తాను చేసుకుని పోతుందని, కేంద్రం,పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు కోల్‌కత్తా డాక్టర్ హత్యాచారం సంఘటనను రాజకీయం చేయవద్దని సుప్రీం చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ చురకలువేసారు. భారత సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా, బెంగాల్‌ప్రభుత్వ కౌన్సెల్ కపిల్ సిబాల్‌లు కేసు విచారణలోజరిగిన వాదనల్లో ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. సిబాల్ ఈ కేసులో ఎలాంటి రెచ్చగొట్టేప్రకటనలు చేయవద్దని ఆదేశాలివ్వాలని కోరారు. దీనిపై మెహతా స్పందిస్తూ ఎవ్వరూ కూడా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని అన్నారు.

బెంగాల్‌లో రాష్ట్రమంత్రి చేసిన ప్రకటన మావద్ద ఆధారాలతో ఉందని, ఈ ప్రకటనను తీవ్రంగా పరిగణించాలని పేర్కొన్నారు. తమ నాయకురాలిపై ఎవరైనా వేలుచూపించి మాట్లాడితే ఆ వేళ్లు విరిచేస్తామని చేసిన ప్రకటన విడియోను మెహతా ప్రస్తావించారు. ఇందుకు ప్రతిగా తాను సైతం విపక్ష నాయకుల ప్రకటనలను చూసాం ని, అవసరమైతే బుల్లెట్లుకూడా పేలతాయని సువేందు అధికారి చేసిన ప్రకటనను కోర్టు దృష్టికి తెచ్చారు. వెంటనే సుప్రీం చీఫ్‌జస్టిస్ జోక్యంచేసుకుని రాజకీయం చేయవద్దని, చట్టం తనపని తానుచేసుకుపోతుందని, సత్వర విచారణ తర్వాత ఖచ్చితమైన నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు. ప్రధానప్రతిపక్షంగా ఉన్న బిజెపి బెంగాల్‌లో నిరసన ప్రదర్శనలుచేస్తూ టిఎంసిని టార్గెట్‌చేసిన సంగతి తెలిసిందే. మమతా ఆధ్వర్యంలోని టిఎంసి కూడా అందుకు ప్రతిగా విమర్శలుచేస్తోంది. బిజెపి కల్లబొల్లి ఆరోపణలు చేస్తూ రాష్ట్రప్రభుత్వ ప్రతిష్టను మంటగలుపుతోందని అన్నారు. బెంచ్‌పై ఉన్న మరో ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలు కూడా డాక్టర్ల భద్రత, రక్షణకు ప్రాధాన్యం ఇచ్చారు.

కేవలం మార్గదర్శకాలు మాత్రమే కాదని, ఖచ్చితంగా పాటించేవిధంగా ఉత్తర్వులు ఇస్తామని బెంచ్ ప్రకటించింది. న్యాయం, వైద్యం సమ్మెలోకి వెళ్లకూడదని బెంచ్ ప్రకటించింది. వైద్యులు వెంటనే తమ విధుల్లోకి చేరాలని, దేశంలోని నిరుపేదల ఆరోగ్యాన్ని మరింత అధ్వాన్న స్థితికి చేర్చకూడదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లోప్రజలు వైద్యుల నియామకాలకోసం రెండేళ్లకుపైగా వేచి ఉన్న సందర్భాలున్నాయని చెపుతున్న సుప్రీం కోర్టు ఇందుకోసం నేషనల్ టాస్క్‌ఫోర్స్‌ను సిఫారసుచేసింది. అలాగే కమిటీలో సభ్యులను కూడా ప్రకటించిన సంగతి తెలిసిందే.

## బిడ్డలను బంధువులకు అప్పగించినా తండ్రే సంరక్షకుడు: 'సుప్రీం' కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 22 :** చిన్నారులైన తన బిడ్డల(మైనర్లు) బాధ్యతల్ని బంధువులకు అప్పగించిన తండ్రే సంరక్షకుడిగా హక్కును కలిగి ఉంటాడని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. బంధువుల దగ్గర ఉన్న తన కుమార్తెను అప్పగించాలని ఓ తండ్రి వేసిన పిటిషన్‌పై ఈ మేరకు తీర్పు నిచ్చింది. కరోనా సమయంలో గౌతమ్‌కుమార్ దంపతులకు కుమార్తె పుట్టింది. అప్పటికే వారికి ఒక కుమారుడు ఉన్నాడు. కుమార్తె జన్మించిన 10 రోజులకే తల్లి మరణించింది. దాంతో ఆ ఇద్దరు చిన్నారుల సంరక్షణను గౌతమ్‌భార్య అక్కా చెల్లెళ్లకు అప్పగించారు.ఆ తర్వాత మళ్లీ పెళ్లిచేసుకున్న అతని పిల్లలిద్దర్ని తనకు అప్పగించాలని బంధువులను కోరాడు. వాళ్లు కుమారిడిమాత్రమే పంపించారు. కుమార్తెను అప్పగించడానికి నిరాకరించడంతో గౌతమ్‌కుమార్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. పాప బాధ్యతను బంధువులకే న్యాయస్థానం అప్పగించింది. అప్పుడప్పుడు వెళ్లి కుమార్తెను చూసుకొనే అవకాశం కలిగించింది. ఈ తీర్పును ఆయన సుప్రీం కోర్టులో సవాల్ చేయగా విచారణ జరిపిన జస్టిస్ బిఆర్‌గవాయ్ జస్టిస్‌కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం తీర్పును వెలువరించింది. కొంతకాలం పిల్లల బాధ్యతలను బంధువులు చూసుకున్నంత మాత్రాన తండ్రికిఉన్న సంరక్షణ హక్కును తిరస్కరించకూడదు. ఢిల్లీలోనే నివసిస్తున్న కుమారుడు, కుమార్తెను చదివించుకునేంత స్తోమత ఉంది.పాపను తండ్రికి అప్పగించాలి. ఆ చిన్నారులను వచ్చి చూసే హక్కు, బంధువులైన ఆ మహిళలకు ఉంటుంది. అని ధర్మాసనం పేర్కొంది.

## ఆ వరదలకు మా డ్యామ్ కారణం కాదు: భారత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** బంగ్లాదేశ్ వరదలకు భారత్‌లోని డ్యామ్ కారణం కాదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. బంగ్లాదేశ్ భారీ వర్షాలు వరదలతో ఇబ్బంది పడుతోంది. ఆ దేశ తూర్పు ప్రాంతంలోని పలు జిల్లాలోని ప్రాణనష్టం సంభవిస్తోంది. అయితే అక్కడ సంభవించిన వరదలకు భారత్ డ్యామ్ కారణమని ఆరోపణలు వచ్చాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం సవివరంగా స్పష్టత ఇచ్చింది. త్రిపురలోని గోమతి నది ఉన్న డ్యామ్ గేట్లను తెరవడం వల్ల ఈ పరిస్థితి ఎదురైందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. 'భారత్, బంగ్లాదేశ్‌ల్లో ప్రవహిస్తోన్న ఈ నదీపరివాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అయితే బంగ్లాలో వరదలకు దిగువ పరివాహక ప్రాంతాల నుంచి వచ్చిన నీరు కారణమ్లే అని వెల్లడించింది.ఈ డ్యామ్ సరిహద్దు నుంచి చాలా దూరంలో ఉంది. దీని ఎత్తు కూడా తక్కువే. దీని నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 40 ఎమ్‌డబ్ల్యూ పవర్‌ను బంగ్లాదేశ్ ఉపయోగించుకుంటోంది.

ఇక ఆగస్టు 21 నుంచి త్రిపురతోపాటు బంగ్లాదేశ్‌లోని పలు జిల్లాలో భారీవర్షాలు కురుస్తున్నాయి. డ్యామ్‌లో నీటి ఉధృతిని గురించి సమాచారాన్ని మేం అందించాం. వరదల కారణంగా ఏర్పడిన విద్యుత్ అంతరాయం వల్ల సమాచార పంపిణీలో సమస్యలు ఏర్పాడ్డాయి. ఇతర మార్గాల్లో కమ్యూనికేషన్ కొనసాగించేందుకు మేం ప్రయత్నించాంఅని విదేశాంగ శాఖ పేర్కొంది.ఈ భారీ వర్షాల వల్ల త్రిపురలో కూడా వరదలు సంభవించాయి. ఇప్పటివరకు 34 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఏకధాటిగా కురుస్తున్న వానలతో కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడడం, నీటిలో కొట్టుకుపోవడం వల్ల 9 మంది ప్రాణాలు కోల్పోయారు. పలు నదులు క్రిటికల్ లెవెల్‌నుదాటి ప్రవహిస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో పలు మరణాలు సంభవించాయి.


## మమతతో మేనల్లుడికి అభిప్రాయ భేదాలు!

**కోల్‌కతా, ఆగస్టు 22:** కోల్‌కతాలో ఆర్జికాం వైద్యకళాశాలలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ విభేధిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సిబిఐ వెంటనే దర్యాప్తు చేసి బాధితురాలికి న్యాయం చేయాలంటూ సిఎం చేస్తున్న ర్యాలీలకు అతడు దూరంగా ఉండటం ఈ వాదనలకు మరింత బలం చేకూరుస్తోంది. ముఖ్యంగా ఆర్జీకార్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌పై ఆరోపణలు వచ్చిన వెంటనే అతడిని సస్పెండ్ చేయడం ఆపై కలకత్తా నేషనల్ మెడికల్ కాలేజీలో అతడికి పోస్టింగ్ ఇవ్వడంపై అభిషేక్ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా తన క్లీన్ ఇమేజ్‌ను కాపాడుకొనేందుకు ఇష్టపడే మమతా బెనర్జీ ఆర్జికార్ మెడికల్ కాలేజీ విషయంలో మాత్రం కఠిన చర్యలు తీసుకోలేదని అభిషేక్ బెనర్జీ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. సిఎంతో సన్నిహితంగా ఉండే ఓ చిన్న డాక్టర్ల బృందం సహకారం ఘోష్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ ఇమేజ్‌ను ప్రజల్లో కాపాడాలంటే కఠిన వైఖరిని అనుసరించాలని అభిషేక్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం.

వాస్తవానికి ఆగస్టు 14న కొందరు గూండాలు కళాశాలలో చొరబడి అరాచకం సృష్టించినపుడు కూడా అభిషేక్ తక్షణమే పోలీస్ కమిషనర్‌తో మాట్లాడి కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు. ఇక సుప్రీంలో విచారణ జరుగుతున్న సమయంలోను మమతానే నేరుగా మీడియాతో సంబంధాలను పర్యవేక్షించారు. అభిషేక్ బెనర్జీ మీడియా బృందాన్ని ఆమె పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. పశ్చిమబెంగాల్ హత్యాచార ఘటనలో గతవారం ఆర్‌జికార్ ఆసుపత్రిపై జరిగిన విధ్వంసానికి సంబంధించి ముగ్గురు పోలీసు అధికారులు సస్పెండ్ అయ్యారు. ఆసుపత్రిపై విధ్వంసం జరిగిన సమయంలో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు అసిస్టెంట్ పోలీస్ కమిషర్లను, ఒక ఇన్‌స్పెక్టర్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలతో వారిపైచర్యలు తీసుకొన్నట్లు కోల్‌కతా పోలీస్ విభాగం వెల్లడించింది. ఈ విషయంపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది. ఇక మాజీ ప్రిన్సిపల్ సందీప్‌పై ఉన్న అవినీతి ఆరోపణలు ఒక్కొక్కటిగా వెలుగచూస్తున్నాయి. ఆయన అనాథ శవాలనుకూడా విక్రయించేవాడని, బంగ్లాదేశ్‌కు అక్రమంగా ఔషధాలు ఎగుమతి చేసావాడని, ఆర్థిక అక్రమాలకు పాల్పడుతున్నాడంటూ గతేడాది విజిలెన్స్ కమిషన్, ఎసిబి, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లకు ఆర్‌జికార్ మాజీ వైద్యుడు , ప్రస్తుత ముర్షిదాబాద్ వైద్య కళాశాల డిప్యూటీ సూపరిటెండెంట్ అక్తర్ అలీ ఫిర్యాదు చేశారు. దీనిపై కూడా ప్రభుత్వం దృష్టిపెట్టింది.

## అధ్యక్ష ఎన్నికల పోటీ నుంచి వైదొలగనున్న రాబర్ట్ కెన్నడీ జూనియర్

**వాషింగ్టన్, ఆగస్టు 22:** అమెరికా అధ్యక్ష ఎన్నికల పోరు నుంచి స్వతంత్ర అభ్యర్థి రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ వైదొలగనున్నారు. ఈ విషయాన్ని గురువారం అమెరికా మీడియా సంస్థలు న్యూయార్క్‌టైమ్స్, సిఎన్ఎన్ వెల్లడించాయి. ప్రస్తుతం కెన్నడీకి దేశవ్యాప్తంగా 8.7 శాతం ఓటర్ల మద్దతు ఉన్నట్లు ది హిల్ పత్రిక నిర్వహించిన సర్వే పేర్కొంది. ఆయన భవిష్యత్తులో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతు ఇవ్వనున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌లో ట్రంప్-హారిస్ మధ్య తీవ్రమైన పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా కెన్నడీ మద్దతు ఆయనకు లభించడంతో స్వింగ్ స్టేట్స్‌లో ఎన్నికల ఫలితాలను ఇది ప్రభావితం చేసే అవకాశం ఉంది.



అమెరికాలోని ప్రముఖ రాజకీయ కుటుంబ వారసుడిగా, లాయర్‌గా జూనియర్ కెన్నడీ సుపరిచితం.ఆయన కూడా ట్రంప్, కమలాకు పోటీగా ఎన్నికల బరిలోకి దిగారు. కానీ, ప్రచారంలో అనుకున్నంత దూకుడు లేదు. ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం అమెరికాలోని అరిజోనా నుంచి దేశప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఆయన ప్రచార బృందం వెల్లడించింది. అదే సమయంలో ఆయన తన ప్రచారాన్ని కూడా సస్పెండ్ చేయవచ్చని సిఎన్ఎన్ అంచనా వేసింది. మరోవైపు రిపబ్లికన్ రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ కెన్నడీని పొగడ్తలతో ముంచెత్తారు. 'అతడో బ్రిలియంట్. అతడితో నాకు చాలారోజులుగా పరిచయం ఉంది. ఆయన వైదొలగుతున్నారనే విషయం నాకు తెలియదు. ఒకవేళ ఆయన ఆ దిశగా ఆలోచిస్తే.. స్వాగతిస్తాను' అని పేర్కొన్నారు.

## కెనడాలో కీలక రైల్ నెట్‌వర్క్‌ల బంద్..

### ఉత్తర అమెరికాపై తీవ్ర ప్రభావం

**ఒట్టావా, ఆగస్టు 22:** కెనడాలోని రెండు కీలక రైల్ నెట్‌వర్క్‌ల కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో ఉత్తర అమెరికా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనుంది. కెనడా నేషనల్, ది కెనడా పసిఫిక్ కన్సాస్ సిటీ సదరన్ సంస్థలకు చెందిన 9,000 మంది ఉద్యోగులు నేడు సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి నెలకొంది. అమెరికా, కెనడా మధ్య రైల్ మార్గంలో ఎగుమతి అయ్యే సరుకుల్లో మూడోవంతు ఈ సంస్థలే తరలిస్తాయి. ఫలితంగా అమెరికాలోని వ్యవసాయ, ఆటోమొబైల్, గృహనిర్మాణ, ఇంధన పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకు సరఫరా చేయడంలో తీవ్రఅవరోధాలు ఏర్పడనున్నాయి. అమెరికా, కెనడా పరస్పరం ఒకదానిపై మరొకటి ఆధారపడటంతో ఈ సమ్మె ప్రభావం ఎక్కుగా ఉండే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనావేస్తున్నారు. ఇంజిన్లు, ట్రాన్స్‌మిషన్లు, ఇతర పరికరాల సరఫరా తగ్గితే అమెరికాలోని ఆటోమొబైల్ పరిశ్రమలు కూడా తాత్కాలికంగా మూతపడే అవకాశంఉంది. ముఖ్యంగా అమెరికా రైతులు ఎరువుల కొరత ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక కెనడా సరిహద్దుల్లో నిర్వహించే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు క్లోరిన్ సరఫరా కూడా నిలిచిపోనుంది. రోడ్డుమార్గంలో ఈ సరకును రవాణా చేయడానికి తగినన్ని ట్రక్కులు అందుబాటులోలేవు. అండర్సన్‌ఎకనామిక్ గ్రూప్ అంచనాల ప్రకారం మూడు రోజుల్లో 300 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అంచనా వేసింది. ఈ సంస్థలు సమ్మెలోకి వెళ్లనున్న నేపథ్యంలో గతవారంనుంచే ప్రమాకరమైన కెమికల్స్ సరఫరా ఆర్డర్లను తీసుకోవడం మానేసినట్లు తెలుస్తోంది. కెనడా నేషనల్, ది కెనడా పసిఫిక్ కన్సాస్‌సిటీ సదరన్‌సంస్థలు ఏకకాలంలో సమ్మెకుదిగడం ఇదేతొలిసారి. 2022లో సిపికెసి సంస్థ 60 గంటలు మూతపడింది. ఈ సమ్మెను ఆపేందుకు ఇప్ప టికే కెనడా కార్మిక శాఖ మంత్రి, ఆ సంఘాలు, సంస్థలయాజమాన్యాలతో చర్చలు జరుపుతున్నారు.



## కూనవరం మండల తహశీల్దార్‌గా నాగబాబు

కూనవరం, ఆగష్టు 22, ప్రభాతవార్త

కూనవరం మండల తహశీల్దార్‌గా కె.నాగబాబు గురువారం రోజున బాధ్యతలను చేపట్టారు. గతంలో ఈయన పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కూనవరం యూనిట్ స్పెషల్ డిప్యూటీ తహ శీల్దార్‌గా పనిచేయడం జరిగింది. తహశీల్దార్‌గా అదనపు బాధ్యతలను చేపట్టారు.



## గెడ్డలో పడి వ్యక్తి మృతి

ఆరిలోవ, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోగల పెదగదిలి వద్ద ఉన్న బ్రిడ్జి క్రింద గెడ్డలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గురు వారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మచ్చుకర్ల సొంబాబు(49) అనే వ్యక్తి క్యాటరింగ్ అండ్ సప్లయర్స్ చేస్తూ జీవనం సాగించేవాడు. గత కొన్నాళ్లగా సొంబాబు మద్యానికి బానిసవ్వడంతో పూర్తిగా ఆరోగ్యం చేడిపోయి పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతుండేవాడు. సొంబాబు ఆరోగ్యం క్షీణించడంతో ఎప్పుటికప్పుడు పడిపోతూ ఉండే వాడని పోలీసులు తెలిపారు. 20న భార్యకు బయటకు వెళ్తానని చెప్పి ఇంటి నుండి వెళ్ళిన వ్యక్తి తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు సొంబాబు ఆచూకీ కోసం వెతకగా 22వ తేది గురువారం ఉదయం గెడ్డలో పడి మృతిచెంది ఉండడంతో పోలీసులకు సమాచారం అందజేశారు. మలవిసర్జన కోసం వెళ్ళి పడి పోయి మృతిచెంది ఉండవచ్చునని పోలీసులకు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. సొంబాబు మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కెజిహెచ్‌కు తరిలించారు. ఆరిలోవ సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రెండు ఆశ్రమోన్నత పాఠశాలల్లో దోమలు మందు పిచికారీ

### దోమ తెరలను వినియోగించాలి : ఎంటిఎస్ పి.సోమరాజురెడ్డి

రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త

రెండు గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల్లో రెండో విడత దోమలు మందు పిచికారీ గురువారం పూర్తయ్యిందని మలేరియా టెక్ని కల్ సూపర్‌వైజర్ పల్లాల సోమరాజురెడ్డి తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ పర్యవేక్షణలో అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల, జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో పిచికారీ పూర్తయ్యింది. జెడ్డంగి ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయురాలు వారాత్రి శైలజ అధ్యక్షతన విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమ రాజురెడ్డి మాట్లాడుతూ దోమతెరలను వినియోగించుకోవాలన్నారు. ఎంటియస్ పి.సోమ రాజురెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొప్పు విక్టోరియా రాణి, వారాత్రి శైలజ, వార్డెన్లుజర్తా వెంకటలక్ష్మి, ఎంపిహెచ్ఇఓ కోసూరి లక్ష్మణరావు, సిహెచ్ఓ చిన్నయ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామూల్, ఏఎన్ఎంలు మల్లేశ్వరి, నూకాలమ్మ,ఎం.ఎల్.హెచ్.పి కుమారి, ఆశవర్కర్లు పెయ్యల రాజులమ్మ, చెక్కా అరుణకుమారి గొర్లె వసంతకుమారి పాల్గొన్నారు.



## శ్వాస సమస్యతో మూడు నెలలు శిశువుని మెరుగైన వైద్యానికి తరలింపు

రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త

చికిలింత పంచాయితీ పెదగర్రంగి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ హెల్పర్లు వెంకటలక్ష్మి జన్మనిచ్చిన మూడు నెలల మగశిశువుకి శ్వాస సమస్య రావడంతో జెడ్డంగి పిహెచ్‌సికి గురువారం మద్యాహ్నం తీసుకుని వచ్చారు. పిహెచ్‌సి వైద్యాధికారి డా.నాగార్జున వైద్యపరీక్షల ను చేసి తల్లి విజ్ఞాపనపై నర్సీపట్నం ఆసుపత్రికి రిఫర్ చేసారు. 108 వాహనంలో పైలెట్ బాపూజీ, ఇయంటి అర్జున్ పర్యవేక్షణలో నర్సీ పట్నం ఆసుపత్రికి తరలించారు. తల్లి, శిశువుతో బాటు అంగన్‌వాడీ వర్కరు లక్ష్మి, ఆశవర్కరు కోసూరి కాంతం వెళ్ళారు. పైలెట్ బాపూజీ, ఇయంటి అర్జున్ పాల్గొన్నారు.



## రాజవొమ్మంగి తహశీల్ధారుగా కె.సత్యనారాయణ

రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల తహశీల్ధారుగా కరక సత్యనారాయణ గురువారం విధుల్లోకి చేరారు. ఇన్‌చార్జి తహశీల్ధారు అల్లు సత్యనారాయణ నుండి బాధ్యతలను ఆయన స్వీకరించారు. ఎన్నికలకు ముందు దేవీపట్నం తహశీల్ధారుగా పనిచేయడం జరిగిందని సత్య నారాయణ అన్నారు. ఎన్నికలకు ముందు గుడివాడ బదిలీపై వెళ్ళి అక్కడ నుండి రాజవొమ్మంగి తహశీల్ధారుగా వచ్చినట్లు వెల్లడించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని సత్యనారాయణ అన్నారు. నూతన తహశీల్ధారుని కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు కలిసారు. తహశీల్ధారు కె.సత్య నారాయణ, డిప్యూటీ తహశీల్ధారు అల్లు సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, జూనియర్ అసిస్టెంట్ కుంజం సచిన్‌కుమార్, త్రినాథ్, విఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.



## మధ్య తరగతి యువకుడి కథే సీతారాం సిత్రాలు

### 30న విడుదల, హీరో లక్ష్మణ్, దర్శకుడు నాగశశిధర్‌రెడ్డి

విశాఖపట్నం ఆగస్టు 22, ప్రభాతవార్త

సీరారాం చిత్రాలు సినిమా బృందం విశాఖలో సందడి చేసింది. రైజింగ్ హాండ్స్ ప్రొడక్షన్ నెం.1గా తెరకెక్కుతున్న సీరారాం చిత్రాలు నాగశశిధర్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందింది. హీరోగా లక్ష్మణ్ హీరోయిన్‌గా భ్రమరాంబిక, కిశోర్‌దాత్రిక్ ముఖ్యపాత్రలో నటిస్తున్న చిత్రం, గురువారం విశాఖ నగరంలో నిర్వహించారు. హీరో లక్ష్మణ్ మాట్లాడుతూ ఇందులో అందరూ కొత్త నటీ, నటులే నటించారన్నారు. చిత్ర ట్రైలర్స్ టీజర్‌కి మంచి స్పందన వచ్చింది, మధ్యతరగతి యువకుడు పట్నం వచ్చిన నేపథ్యంలో నడిచే కథ అన్నారు. ఈనెలలో బెస్ట్ ఫినిషింగ్ ఇస్తుంది అని అన్నారు. హీరోయిన్ భ్రమరాంభిక టీచర్ పాత్రలో నటించారు. తన వింధ్యా విహారి వంటి ఎన్నో వెబ్ సిరీస్‌లు చేశారు. రుద్రకిరణ్ వీనుల విందుగా సంగీతం అందించారు. చిత్రంలో ఐదు పాటలు బాగా వచ్చాయి అన్నారు. తమ సినిమా టీమ్‌నీ అభినందించారు. ఇది మర్చిపోలేని ప్రశంస అన్నారు. సం దీప్, నిర్మాత పవన్‌రాజ్, నిర్మాతులగాపీ పార్ధసారధి, డి.నాగేంద్రరెడ్డి, కృష్ణచంద్ర విజయభట్టు పాల్గొన్నారు.

## సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఏపీ టూరిజం సాంస్కృతిక శాఖ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని గురువారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. 35వ వార్డు జనసేన ఇన్చార్జ్ కోసూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యంగా దక్షిణ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ తరఫున అనేక సహాయ సహకార కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేయాలని వంశీకృష్ణ శ్రీనివాస్ నాయకత్వంలో దక్షిణ నియోజకవర్గం గ్రీన్ సిటీగా మార్పు చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛ ఇంధన భవిష్యత్ కోసం మార్గం సుగమం చేసిన గీతం యొక్క ఐఎస్ఎఫ్ఎస్ 2024

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయంలో 2024ఆగస్టు 19, 20తేదీల్లో జరిగిన అంతర్జాతీయ సింథటిక్ ఇంధనాల సదస్సు (ఐఎస్ఎఫ్ఎస్ 2024)మొదటి ఎడిషన్ విజయవంతంగా ముగిసింది. స్వచ్ఛ ఇంధనం పర్యావరణ అభివృద్ధిపై అంతర్జాతీయ సదస్సు శాశ్వత ప్రభావాన్ని చూపింది గీతం విశ్వవిద్యాలయం ఇండియా స్మార్ట్ గ్రిడ్ ఫోరమ్ (ఐఎస్జిఎఫ్), ఆమిటీ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో 24మంది అంతర్జాతీయ, భారతీయ నిపుణులు తోపాటుగా 150మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. వీరు శక్తిపరివర్తన కోసం సస్టైనబుల్ హైడ్రోజన్ ఇంధనాల ఏకీకరణపై చర్చించారు. ఆనాపతేశంలో నీతి ఆయోగ్ గౌరవ సభ్యులు డాక్టర్ విజయకుమార్ సరస్వత్, యుఎస్ ప్రభుత్వానికి క్లీన్ఎనర్జీపై సీనియర్ సలహాదారు డాక్టర్ జాన్మెక్ అలిస్ ఫ్లీనర్ ప్రసంగాలు చేశారు. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు (ఎస్ఎంఆర్లు) హైడ్రోజన్ ఉత్పత్తి, కార్బన్ క్యాప్చర్ యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్ (సిసియుఎస్)లో అత్యాధునిక పరిశోధన సాంకేతిక పురోగతిని కూడా ఈ సదస్సు ప్రదర్శించింది. ఎస్ఎంఆర్ డిజైన్లో ఎల్జానిక్ కీలక పాత్ర, హైడ్రోజన్ ఉత్పత్తి కోసం సముద్రపు నీటి నుంచి కార్బన్ డై ఆక్సైడ్ విభజన వినియోగాన్ని అన్వేషించడం వంటి ముఖ్య అంశాలలో ఉన్నాయి. కాన్ఫరెన్స్ చైర్ డా.గణపతి మాట్లాడుతూ మేము ఇప్పుడే ప్రయాణాన్ని ప్రారంభించాము, ఒక దశాబ్దంలో భారతదేశం శిలాజ ఇంధనాలలో స్వయం సమృద్ధి సాధిస్తుందని, ఆర్థికంగా ఎదుగుతుందని బలంగా నమ్ము తున్నాను తద్వారా శక్తి స్వతంత్రంగా ఉన్నటువంటి దేశంగా మారుతుంది అని అన్నారు.

## పది ఏఐ వాషింగ్ మెషీన్ల శ్రేణిని ప్రారంభించనున్న శామ్‌సంగ్

విశాఖపట్నం ఆగస్టు 22, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ పండుగ సీజన్ ముందు 10వాషింగ్ మెషీన్ లను పరిచయం చేయబోతున్నట్టు ప్రకటించింది. కంపెనీ ఈ నెలాఖరులో విడుదల చేయబోతున్న దాని రాబోయే ఫ్రంట్ లోడ్ ఏఐ పవర్డ్ వాషింగ్ మెషీన్ కొను ఇటీవల టీజర్‌ను విడుదల చేసింది.హైఎండ్ బెస్పోక్ ఏఐ సిరీస్ గృహోపకరణాలు మెరుగైన కనెక్టివిటీని స్మార్ట్ హోమ్ అనుభవాన్ని మార్చడానికి సిద్ధంగా ఉన్న తెలివైన వినియోగదారు స్నేహపూర్వక పరిష్కారాలతో అనుభవాలను అందిస్తాయి.

## క్రెడిట్ ఫస్ట్ యూపీఐ యాప్‌ను ప్రారంభించిన సూపర్ డాట్ మనీ

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

క్రెడిట్ ఫస్ట్ యూపీఐ యాప్‌ను సూపర్ డాట్ మనీ ప్రారంభించింది. బీటా దశలో 10సూపర్ మనీ క్రెడిట్ ఫస్ట్ యూపీఐ సర్వీస్ ప్లాట్‌ఫామ్ విజయవంతమైన బీటా దశ తర్వాత ఈరోజు అధికారికంగా తన యాప్‌ను ప్రారంభించిందని సంస్థ ప్రతినిధి ప్రకాష్ సికారియా చెప్పారు. 10మిలియన్లకు పైగా లావాదేవీలను నడిపించిన, యాప్ గణనీయమైన స్వీకరణను ప్రదర్శిస్తుందన్నారు. యూపీఐ సొల్యూషన్స్ పై క్రెడిట్ మొదట కరెక్టమైన పరిష్కార పురోగ సాధ్యం చేయనున్నారు. దాని కోసం యూపీఐ ప్రోగ్రామ్ ప్రవేశపెడుతోందన్నారు. సూపర్ మనీ మొదటి సరిపోల్చారు రూపే క్రెడిట్ కార్డు ఇది యూపీఐ పట్లులపై వడ్డీని కలిగి ఉండే వాలెట్ లాగా పనిచేస్తుందన్నారు.

## జీ తెలుగులో ప్రతి రోజు ధారావాహికలు

ఆరిలోవ, ఆగస్టు 22, ప్రభాతవార్త

ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్‌ని జీ తెలుగు ఇక నుంచి ఆదివారం కూడా ప్రసారం చేస్తుందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు.సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6గం.ల నుంచి 9గం.ల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ ఆగస్టు 25 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయని, ఇక నుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయన్నారు. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాయంత్రం 6గం.కు, మా అన్నయ్య 6:30గం.కు, నిండు నూరేళ్ల సావాసం రాత్రి 7గం.కు, మేఘ సందేశం 7:30గం.కు, పడమటి సంధ్యారాగం 8గం.కు, త్రినయని 8:30గం.కు ప్రసారం కానున్నాయన్నారు.

# క్షతగాత్రులకు చంద్రబాబు పరామర్శ



విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

సెజ్ ప్రమాద బాధితులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించి మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ప్రకటించారు. గురువారం ఉదయం సీఎం చంద్రబాబునాయుడు విజయవాడ నుండి విమానంలో విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడ నుండి హెలికాప్టర్ గుండా బీచ్‌రోడ్డులో గల కోస్టల్ బ్యాటరీ వద్దకు చేరుకుని అక్కడ నుండి రోడ్డుమార్గం గుండా మెడికవర్ ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రతీ ఒక్కరి వద్దకు వెళ్ళి అసలు అక్కడ ఏమి జరిగింది గుర్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఏమి కాదని క్షతగాత్రులకు చెప్పారు. ముందుగా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి క్షతగాత్రుల పరిస్థితిని ప్రతీ ఒక్కరి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితకుటుంబ సభ్యులతో మాట్లాడి తానున్ననని ఏమి కాదని ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. అక్కడ నుండి కేజిహెచ్‌లో గల మార్చురీ (శవాలగది) వద్దకు రోడ్డు మార్గం గుండా చేరుకున్నారు. అక్కడ మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 17 మంది మృతి చెందగా 36 మందికి గాయాల య్యారని చెప్పారు. క్షతగాత్రుల్లో 10 మంది తీవ్రంగా గాయపడటం జరిగిందని 26మంది స్వల్పంగా గాయపడ్డారు. ఎంత ఖర్చు అయినా బాధితులదరికీ ఉత్తమ వైద్య సేవలం దిస్తామని అవసరమైన వారికి ప్లాస్టిక్ సర్జరీ కూడా చేయిస్తామని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తాం అని, తీవ్ర గాయాలపాలైన వారికి రూ.50లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇస్తాం అని ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థాలు నాశనమయ్యాయని ఆయన దుయ్యబట్టారు. దాని పర్యవసానమే ఈ ప్రమాదం అని ఇలాంటి ఘటనల్లో ఇదే చివరిది కావాలని ఆయన ఆకాంక్షించారు.

### వైకాపా తప్పుడు పనులు చేసి విమర్శిస్తోంది...

వైకాపా తప్పుడు పనులు చేసి తమను విమర్శిస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. తప్పుడు పనులు చేసి చేతకాక విమర్శలు చేయడం సరికాదని మండిపడ్డారు. అనంతరం ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన చిన్నారులను చంద్రబాబు పరామర్శించడానికి పిల్లల వార్డుకు చేరుకున్నారు. అక్కడ పిల్లలతోమాట్లాడి ఏవిధంగా ఉందని బాగా చదుకోవాలని ఆయన సూచించారు. చిన్నారుల ఆరోగ్యం కోసం ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన అక్కడ నుండి అచుతాపురం బయలుదేరి వెళ్ళారు.

## నిరుద్యోగ యువతకు ఆధునిక సాఫ్టేవేర్, హార్డ్‌వేర్ సాంకేతిక అంశాలపై శిక్షణ

విశాఖపట్నం ఆగస్టు 22, ప్రభాతవార్త

నిరుద్యోగ యువతకు ఆధునిక సాఫ్టేవేర్ హార్డ్ వేర్ సాంకేతిక అంశాలపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారీటైం అండ్ షిప్ బిల్డింగ్ (సెమ్స్), విశాఖపట్నం పోర్టు ఆధారిటీ సంయుక్తంగా శిక్షణను ఇస్తున్నాయి. ఇందులో భాగంగా వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్ వేర్ హౌస్ సిక్కర్ వంటి విభాగాలలో శిక్షణను ఇచ్చారు. మొదటి విడతగా మహిళా సాధికారతను దృష్టిలో ఉంచుకుని గత మే నెలలో 25మంది విద్యార్ధినులక ఇన్ వెంటరి కంట్రోలర్ కోర్సులో 60రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. వీరిలో 17మందికి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ప్రసిద్ధి చెందిన పరిశ్రమలలో ఉపాధిని పొందారు. ఇక తాజాగా రెండు మూడు బ్యాచ్లలో 50మందికి శిక్షణ ఇవ్వగా 40మంది హైదరాబాద్ చెన్నైలలో ప్రముఖ సంస్థలలో ఉపాధి పొందారు. కోర్సు పూర్తి చేసుకుని ఉపాధి పొందిన విద్యార్ధినులను పోర్టు ఛైర్మన్ ప్రసంశించారు. వారంతరికీ పోర్టు ఛైర్మన్ డా.ఎం అంగముత్తు అప్పోయింట్మెంట్ సర్టిఫికేట్లను అందజేశారు. విద్యార్ధులు ఉన్నత విద్యను అభ్యసించాలని తద్వారా సమీప పట్టణాల్లో ఉపాధి పొందేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్ధులు సానుకూలంగా ఆలోచించి అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు సంస్థకు మంచి పేరు తీసుకురావలని కోరారు. సెమ్స్ విభాగాధిపతి మాట్లాడుతూ కోర్సు పూర్తి చేసిన 50మందిలో 40మంది హైదరాబాద్ చెన్నైలలోని పేరున్న సంస్థల్లో ఉపాధిని పొందారని వెల్లడించారు. పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్‌కుమార్, దూబే, విభాగాధిపతులు సీనియర్ అధికారులు సెమ్స్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ మీడియాకు అందజేశారు.



## లోచలిపట్టు నెం-1 వసతి గృహంలో ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

పాడేరు, ఆగస్ట్22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న లోచలిపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర గృహం నెం-1 పాఠశాలలో స్కూల్ మెయింటెన్స్ ఫండ్‌తో నిర్మించిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను పాడేరు గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకు ఐ.కొండలరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ వసతి గృహంలో 450 మంది గిరిజన విద్యార్థులు విద్యనభ్యసించడంతో విద్యార్థులు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్టు డిడి కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం హెచ్‌డబ్ల్యుఓ పి.చిట్టిబాబు, ఎన్ఎఫ్ఎల్ హెచ్ఎం తాంగుల రంగారావు, సైన్స్ ఉపాధ్యాయులు ముఖి శేషాద్రి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొ న్నారు. అలాగే కోటవురట్ల మండలం కైలాషపట్నం చర్చిలో జరిగిన కలుషిత ఆహారం తిని ముగ్గురు చిన్నారులు మృతి చెందటమే కాకుండా తీవ్ర అస్వస్థతకు గురై కెజిహెచ్ వివిధ ఆస్పత్రుల్లో చికిత్సలు పొందుతున్న విషయం విధితమే. అయితే సంఘటనను రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ తీవ్రంగా పరిణిస్తూ ఏజెన్సీలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను, వసతి గృహాలను రోజూ పర్యవేక్షిస్తూ అక్కడ సౌకర్యాలు, అలాగే వంట గది, మెనూ ఏవిధంగా ఉంది. పరిశుభ్రత తదితర వాటిని తనిఖీలు చేపట్టేందుకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసారు. ఈ తనిఖీల్లో డిడి ఐ.కొండలరావు, పాడేరు మండల తహశీల్దార్, పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, హెచ్‌డబ్ల్యుఓ పి.చిట్టి బాబు, తాంగుల రంగారావు, ముఖి శేషాద్రి, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన శ్రీశివసాయి 'అందమే ఆనందం' సినీ సంగీత విభావరి

జగదాంబ, ఆగస్టు 22, ప్రభాతవార్త

అందమే...ఆనందం శీర్షికన నగరంలోని శ్రీశివసాయి సాంస్కృతిక సినీ సంగీత సంస్థ 23వ సినీ సంగీత విభావరి 'అందమే-ఆనందం'పేరిట ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు వి.ఎం.గోపాలరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు. వినాయకచవితి, మాయాబజార్,లక్షాధికారి,రాక్షసుడు రావోయిచందమామ, రాముడు, భీముడు తదితర చిత్రాల్లోని పలు గీతాలను గాయకులు వి.ఎం.గోపాలరావు, శ్యాంసుందర్, ఇజ్రాయిల్, రాము, బొమ్మిడి సత్యనారాయణ, అప్పారావు, ఎన్‌విఆర్ మూర్తి, సాత్విక, మాధురి, వాసంతి తదితర గాయనీ, గాయకులు మధురంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఈకార్యక్రమానికి వ్యాఖ్యాతగా లక్ష్మిస్వరూప వ్యవహరించి వన్నెతెచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్ నిర్మాణ్ కంపెనీ అధిపతి విజయకుమార్, ఆత్రేయ స్మారక పీఠం అధ్యక్షుడు గంటిమురళీ, ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.



## సాదాసీదాగా కూనవరం మండల సర్వసభ్య సమావేశం

కూనవరం, ఆగష్టు 22, ప్రభాతవార్త

కూనవరం మండల సర్వసభ్య సమావేశం కోతులగుట్ట వద్ద నున్న మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున సాదాసీదాగా జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎంపిపి అధ్యక్షురాలు పాయం రంగమ్మ అధ్యక్షత వహించారు. పలు శాఖల అధికారులు హాజరై మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించడం జరిగింది. ఎన్ఆర్ఈజీఎస్ పద్దుపై ఎపిఒ శ్రీకాంత్ మాట్లాడారు. గతంలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను వివరించడం జరిగింది. అలాగే 23న జరుగబోయే గ్రామ పంచాయతీ ప్రత్యేక గ్రామ సభలను విజయవంతం చేయాలని అంటూ సభలలో గ్రామాభివృద్ధి పనులతో పాటు వ్యక్తిగత లబ్ధినిచ్చే పథకాలున్నాయని వివరించారు. పశువుల షెడ్లు, గొర్రెల షెడ్లు, కోళ్ళఫారాలు నిర్మించుకోవ చ్చునని పథకాల వివరాలను తెలిపారు. వ్యవసాయశాఖ పద్దుకు సంబంధించిన అధికారి మాట్లాడారు. వారం రోజుల్లో సబ్సీడీపై పెసలు, మినుము విత్తనాలు రానున్నాయన్నారు. అలాగే కొన్ని ఆర్‌బికెలలో ఎరువులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు కొమరం పెంటయ్య మాట్లాడుతూ గత వరదలలో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వలేదని విమర్శించారు.గత 25సం.గా పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న వారిని తొలగించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, ఇది మంచి పరిణామం కాదని విమర్శిం చారు. ఎంపిడీఓ లక్ష్మిరెడ్డి, తహసీల్దార్ నాగబాబు, ఎంపిటిసిలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పిహెచ్‌సి వైద్యాధికారి సునీల్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ భాను ప్రకాష్, ఇంజనీరింగ్‌శాఖ నుంచి టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, వెలుగు ఎపిఎం భాస్కర్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకంలో ఇళ్ళు నిర్మించుకుని బిల్లులు రానివారు సంప్రదించండి : ఇన్‌చార్జి ఏఇ వెంకటరాజు

రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త

2016సం. నుండి 2020సం. మధ్య కాలంలో ప్రభుత్వ పథకంలో ఇళ్ళుని నిర్మించుకుని వివిధ దశల్లో ఆగిపోయినవారు. బిల్లులు రాని వారు గృహనిర్మాణశాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని రాజవొమ్మంగి గృహనిర్మాణశాఖ ఇన్‌చార్జి ఏఇ వెంకటరాజు అన్నారు. రాజవొమ్మంగి మండలంలో పిఎంఎవై పథకంలో 2016సం. నుండి 2018సం. మధ్యకాలంలో 252 మంది లబ్ధిదారులు ప్రభుత్వ పథకంలో ఇళ్ళు నిర్మాణ పనులు చేపట్టారన్నారు, గృహనిర్మాణ పనులు పూర్తయినవారు. వివిధదశల్లో ఉన్నవారు సంబంధిత సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను సంప్రదించి జియోటేకింగ్ చేయించుకోవాలన్నారు. వాటిని ఉన్నత స్థాయి అధికారులకు పంపిస్తామన్నారు. 2016సం.నుండి 2020సం. మధ్య కాలంలో రూరల్ హౌసింగ్ పథకంలో 424 మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరందరూ గృహ నిర్మాణశాఖ అధికారులను కాని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను కలిసి ఇంటి నిర్మాణపనులను చూపించాలని ఇన్‌చార్జి ఏఇ వెంకటరాజు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలియజేస్తున్నారు.



## రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాలు : డా.యామినీప్రియ

రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త

చికిలింత పంచాయితీ కరుదేవపాలెం, కొండలింగంపర్తి గ్రామాల్లో గురువారం జెడ్డంగి పిహెచ్‌సి డా.యామినిప్రియ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. 48 మంది రోగులకు డా.యామినిప్రియ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. వర్షాలు తీవ్రంగా కురుస్తున్న రీత్యా ప్రతీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాత్రులు నిద్రించే సమయంలో దోమ తెరలను వాడాలని సూచించారు. జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వ వైద్యసేవలను పొందాలన్నారు. కాచిచల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. కొండలింగంపర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చేతులు పరిశుభ్రతపై హెచ్‌వి రమణ అవగాహన కల్పించారు. హెల్త్‌అసిస్టెంట్ కోన్ల రాజబాబు, హెచ్‌వి రమణ, ఎఎన్ఎం సింహాద్రి, ఎం.ఎల్.హెచ్.పి.మురళి, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, పాల్గొన్నారు.

## పర్యాటక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతాం

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో అగ్రగామి స్థానంలో నిలుపుతామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. దేశంలో మరే రాష్ట్రానికి లేనన్ని వందల కిలోమీటర్ల పొడుగునా సముద్రతీరం ఎత్తయిన కొండలు జలపాతాలు, ఆంధ్ర ఊటీ అరకు ఎంతో ప్రాచీనమైన పురాతన ఆలయాల మరెన్నో ఆకర్షణీయమైన ప్రదేశాలతో ఇమిడి కృతమై ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టూరిజం పరంగా మరి ఎంతో అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల వారిని భాగస్వామ్యులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ టూరిజం ఫోరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బుధవారం సాయంత్రం బీచ్ రోడ్డులో గల ప్రముఖ హోటల్ లో జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం ఫొరంకు తాజాగా ఎన్నికైన అధ్యక్షునిగా కె.విజయ్‌మోహన్ ప్రశాంత్ సింగు పవన్ కార్తీక్ (కార్యదర్శి) జయదీప్ బిస్వాస్ (సంయుక్త కార్యదర్శి) లక్ష్మీశ్రీధర్ (కోశాధికారి) సంతోష్‌కుమార్, తరుణ్‌కాకాని, శ్రీనివాస్ చిట్టూరి పాడి శ్రీనివాస్ కుమార్, సభ్యులుగా శివకుమార్ వెంకట్ ఆనంద్ వరద మంత్రి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. టూరిజం మంత్రితోపాటు టూరిజం కార్యదర్శి ఏపిటిఏ సీఈవో ఏపీటీడీసీఎండి కలిగి ఉండే ఈ టూరిజం ఫారం ప్రాజెక్టులు తీసుకువచ్చేం దుకు ప్రణాళిక బద్ద కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విజయ్ మోహన్ మాట్లాడుతూ పర్యాటక రంగాన్ని పరిశ్రమగా గుర్తిం చాలన్నారు. 2025ని ఆంధ్ర ప్రదేశ్ సందర్శన సంవత్సరంగా ప్రకటించాలని కోరారు. లిక్కర్ పాలసీని సవరించాలని హోటళ్లలో బార్ లైసెన్స్ కొత్త పాలసీని సరళీకృతం చేయాలని బ్రాండ్ అంబాసిడర్ వైజాగ్‌ని ఒరిస్సా చహత్తీస్‌గఢ్‌లకు గేట్‌వే డెస్టినేషన్‌గా ప్రచారం చెయ్యాలని కోరారు. శక్తిపీఠాలను టెంపుల్ టూరిజంగా మలిచేందుకు తగిన ప్రొత్సహాన్ని అందించాలని దేశంలోనే మొదటి ఓపెన్ స్కై ఎయిర్‌పోర్టుగా వైజాగ్‌ని ప్రకటించాలని విన్నవించారు. ఈ సమావేశానికి ఫోరం కార్యదర్శి పవర్ కార్తిక్ అధ్యక్షత వహించారు. ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ సిఐఐ, ఫ్యాప్సీ టిటిఏప ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ ఈవెంట్ మేనేజర్ అసోసియేషన్ (వైజాగ్) ప్రతినిధులు మంత్రికి పలు ప్రతిపాదనలు చేశారు. ఏపీ అడ్వెంచర్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ తరుణ్ కాకాని మాట్లాడుతూ రాష్ట్రంలోకి పెట్టుబడులు వస్తాయనీ రెగ్యులేటరీ బాడీలో ప్రాతినిధ్యాన్ని పొందుతామని చెప్పారు. ఈ వినతులపై మంత్రి సానుకూలంగా స్పందించి ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటక రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దుతామని ఏపీకి పెట్టుబడిదారులను స్వాగతిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ప్రభు కిషోర్, దసపల్లా హోటల్స్ చైర్మన్ రాఘవేంద్రరావు, కంకటాల మల్లిక్, సన్ రే రిసార్ట్స్ చైర్మన్ రాజబాబు నగరంలోని పలు నక్షత్రాల హోటల్లో సీఈవోలు, జిఎంలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం..

అనకాపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

అచ్చుతాపురం, ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గురువారం జరిగిన మీడియాలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ విషయం తెలిసిన వెంటనే చాలా బాధపడ్డానని, చిన్న వయసు గల యువతీ యువకులు మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యసే వలు అందించాలంటూ ఉన్న తాధికారులకు ఆదేశాలు జారీ చేసామని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన కంపెనీ యాజమాన్యం పైప్రమా దంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలంటూ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేస్తా మని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన కంపెనీ యాజమాన్యం పై తక్షణ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వం కంపెనీల భద్రతపై దృష్టి సారించని కారణంగా ఇటువంటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. తిరిగి వారే విమర్శలు చేయడం బాధ్య తారాహిత్యమని అన్నారు. ప్రమాదంలో 17మంది మృతి చెందారని వారి కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారంగా అందించనున్నట్లు తెలిపారు. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి 50లక్షలు, స్వల్పంగా గాయ పడిన వారికి 25లక్షలు చొప్పున ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కాగా గురువారం మధ్యాహ్నం 2.34గంటలకు హెలికాప్టర్ ద్వారా ఎషెన్షియా ఫార్మా కంపెనీకి చేరుకున్న సీఎం చంద్రబాబు చేరుకున్నారు. ప్రమాద ఘటన జరిగిన బ్లాకులను సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఘటన జరిగిన ప్రదేశాలను మ్యాప్ ద్వారా ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ ఎషెన్షియా ఫార్మా కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఫార్మా కంపెనీ ప్రమాదంపైరాష్ట్ర మంత్రులుస్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాత్రికేయులు సమావేశం అనంతరం సాయంత్రం 5.25గంటలకు ఫార్మా కంపెనీ నుంచి హెలికాప్టర్‌లో ఎయిర్‌పోర్టుకు బయలుదేరారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్రా కార్మిక కర్మాగారాల శాఖ మంరతి వానంశెట్టి సుభాష్, అనకాపల్లి పార్లమెంట్‌సభ్యులు సిఎం రమేష్, శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు, సుందరపు విజయకుమార్ బండారు సత్యనారాయణమూర్తి, మాజీఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్, ఎస్పి దీపిక పాటిల్, విశాఖ సెజ్ డెవల్మెంట్ కమిషనర్ ఎం శ్రీనివాసరావు జెఎన్సీసిఎంఎ సెక్రటరీ జె సుబ్బారావు, ఎషెన్షియా ఫార్మా కంపెనీ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌టిఎల్ ట్రిడెంట్ నమూనాపై హర్షం

జగదాంబ, ఆగస్టు 22, ప్రభాతవార్త

90వ వార్డు ఎన్ఎస్‌టిఎల్‌నున 90వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటి మెంబర్ బొమ్మిడి రమణ మర్యాద పూర్వకంగా గురువారం కలి సారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90వ వార్డు ఎన్ఎస్ టిఎల్ ఫ్యామిలీగేట్ వద్ద ఎన్ఎస్‌టి ఎల్ ఏర్పాటు చేసిన ట్రిడెంట్ ఎన్ఎస్‌టిఎల్ నమూనా ఏర్పాటు చేయడంపట్ల తన హర్షం వ్యక్తంచేసారు. భవిష్యత్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. విశాఖజిల్లా ఉపాధ్యక్షుడు నరవ పైడి రాజు, యలమంచిలి కిశోర్, నమ్మి లావణ్య కుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## జోడుగుళ్ళపాలెం బీచ్‌లో గుర్తు తెలియని మృతదేహం

ఆరిలోవ, ఆగస్టు 22, ప్రభాతవార్త



జోడుగుళ్ళపాలెం బీచ్‌లో గురువారం ఉదయం గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. ఆరి లోవ పోలీసులు అందించిన సమాచారం మేరకు జోడుగుళ్ళపాలెం పోలీస్ చెక్‌పోస్టు ఎదురుగా ఉన్న బీచ్‌లో ఓ వృద్ధుడు మునిగి ఒడ్డుకు వచ్చి గట్టుమీద పడిపోయి మృతిచెందాడు. దీంతో స్థానికులు పోలీ సులకు సమాచారం అందించడంతో ఆరిలోవ పోలీ సులు ఘటన స్థలానికి చేరుకొని చుట్టు ప్రక్కల వారికి వృద్ధుడు కోసం వివరాలు అడిగి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ ఆసుపత్రి తరలించారు. అయి తే వృద్ధుడు వయస్సు 60ఏళ్ళు ఉండవచ్చునని, ఎవరైన ఇతన్ని గుర్తుపట్టినట్లేయితే ఆరిలోవ పోలీసులకు సంప్రదించాలని సీఐ గోవిందరావు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆరిలోవ, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఆరిలోవ సబ్‌స్టేషన్ 33/11 కె.వి. ఆరిలోవ ఎస్ఎస్‌లో గల 11కెవి ఆరిలోవ ఫీడర్ మరమ్మత్తులు కారణంగా శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చినగదిలి, పెదగదిలి, హెల్త్‌సిటీ, దీనదయాళ్‌పురం, సిద్దార్ధ బీసీ కాలనీ, కమర్షియల్ టాక్స్ ఆఫీసు, శాలిపేట, తోటగరువు, గాంధీనగర్, బాలాజీ నగర్, శ్రీహరినగర్, రవీంద్రనగర్, ముస్తాఫా కాలనీ, పార్వతీనగర్, బిటిఆర్‌నగర్, డ్రైవర్స్ కాలనీ, ఎస్ఎస్ఎంకె టవర్స్, కోకో కోలా బిల్డింగ్, సుందరయ్యనగర్, టిఐసీ పాయింట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-3 ఎ.ఇ. ఆపరేషన్స్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ **I, NATTI POORNIMA** W/O NATTI NARENDRA KUMAR R/O 24-159/6/2, SHIPYARD LAYOUT, SIMHACHALAM, VIZAG changing my name from NATTI POORNIMA to CHINTHAGUNTI POORNIMA W/O NATTI NARENDRA KUMAR henceforth being called as **CHINTHAGUNTI POORNIMA** for all purposes.
(Ro.No.20660)

★ **I, GAVARA RAMYA SREE** W/O GAVARA AGNEL JOHNES NAIDU R/O 34-14-19, MANUEL STREET, GNANAPURAM, VIZAG changing my name from GAVARA RAMYA SREE to RAVULAPALLI RAMYA SREE W/O GAVARA AGNEL JOHNES NAIDU hence forth being called as **RAVULAPALLI RAMYA SREE** for all purposes.
(Ro.No.20682)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం, 23 ఆగస్టు, 2024




బాధితులకు ధైర్యం చెప్పిన ..

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అనకాపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

బాధిత కుటుంబాలు ఆధైర్యపడొద్దని ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. పట్టణంలోని ఉషా ప్రైమ్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్న అచ్చుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా కంపెనీలోని కార్మికులను, ప్రమాద బాధితులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఎంపి సీఎం రమేష్ , ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద ఉన్నారు. ఈసందర్భంగా వారు క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాని ఆసుపత్రి వర్గాలను కోరారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను...

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ
- క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందిస్తాం
- అచ్చుతాపురంలోని ప్రమాద స్థలం పరిశీలన

# ఆదుకుంటాం





6లో



# రూ.కోటి పరిహారం

- ఫార్మా అగ్నిప్రమాద బాధితులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన కలెక్టర్ హారేంధిర ప్రసాద్

విశాఖపట్నం ఆగస్టు 22 , ప్రభాతవార్త

ఫార్మా ప్రమాద మృతులకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు విశాఖ కలెక్టర్ హరిందర్ ప్రసాద్ ప్రకటించారు. గురువారం ఉదయం కేజిహెచ్ మార్చురీ వద్ద అదేవిధంగా చికిత్స పొందుతున్న వారికి కూడా పరిహారం అదించనున్నట్లు ఆయన తెలిపారు. క్షతగాత్రుల గాయాల తీవ్రతను బట్టి నష్టపరిహారం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో 41 మంది బాధితులు చికిత్స పొందుతున్నారని , మృతుల సంఖ్య పెరిగే అవకాశం లేదని కలెక్టర్ హరిందర్ ప్రసాద్ చెప్పారు.

# ఫార్మా కంపెనీపై కేసు నమోదు

- మంత్రి కొల్లు రవీంద్ర



విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

అచ్చుతాపుం ఫార్మా కంపెనీ ప్రమాదం దిగ్భ్రాంతి కలిగించిందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. 17 మంది మృతిచెందడం బాధాకర మన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ చెప్పారు. ఇప్పటికే కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేశామన్నారు. కంపెనీ నుంచి మంచి బాధితులకు పరిహారం ఇప్పిస్తామన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చివరి బాధితుడి వరకు న్యాయం చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

# పర్యాటకాన్ని అగ్రస్థానంలో నిలుపుతాం

- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్







6లో



# గుడ్ జాబ్ .. గో ఎహెడ్

- అనకాపల్లి జెసి జాహ్నవిని అభినందించిన సిఎం చంద్రబాబు

అనకాపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఐఎఎస్ కేడర్‌లో ఉన్నవారిని అభినందించడం చాలా అరుదుగా జరుగుతుంది. అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మా కంపెనీలో పెద్ద ప్రమాదం జరిగిన నేపథ్యంలో గురువారం ఆయన విశాఖ అనకాపల్లి జిల్లా విచ్చేసారు. ఈ సందర్భంగా యువ అధికారిణి అనకాపల్లి జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవిని అభినందించడం విశేషం. ఫార్మా కంపెనీలో ప్రమాదం ఏ విధంగా జరిగిందో ఆయన జేసీని అడిగి తెలుసుకున్నారు.కంపెనీలో భద్రతా ప్రమాణాలు ఎలా ఉన్నాయో ఆరా తీశారు. అలాగే ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సారథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను జేసీ ఆయనకు వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తం కావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గత నెలలో జిల్లా కలెక్టర్ పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం చేపట్టాల్సిన చర్యలు గురించి వారిని అప్రమత్తం చేసామని జేసీ చెప్పడంతో గుడ్ జాబ్ ...గో ఎహెడ్ అంటూ భుజం తట్టారు.



# నేడు మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి రాక

విశాఖపట్నం, ప్రభాతవార్త :

అచ్యుతాపురం సెజ్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించేందుకు శుక్రవారం మాజీ సిఎం జగన్ నగరానికి రానున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ శ్రేణులు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతం పలకనున్నారు. అనంతరం ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తారు.



# ఫార్మా మృతుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ

విశాఖపట్నం ఆగస్టు 22 , ప్రభాతవార్త

అచ్చుతాపురం సెజ్ ప్రమాద బాధితులకు ఎంపీ శ్రీభరత్ ఆధ్వర్యంలో రూ.కోటి చెక్కులను గురువారం పంపిణీ చేసారు. సెజ్‌లోని మెడికల్ కంపెనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు సీఎం చంద్రబాబునాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం తీవ్ర గాయాలపాలైన వారికి రూ.50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించారు. తక్షణమే పరిహారం అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. దీంతో మృతుల కుటుంబాలకు ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జితో కలిసి చెక్కులను అందజేసారు.

# నిరుద్యోగ యువతకు శిక్షణ

- సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్ బిల్డింగ్, పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో




6లో

# అందుబాటులో ఉచిత ఇసుక

- అల్లూరి కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పి అమిత్ బర్దర్



9లో

# ఫార్మా ప్రమాదంపై హైలెవల్ విచారణ కమిటీ

- జిల్లా అధికారులు, మంత్రులతో సీఎం చంద్రబాబు సమీక్ష



9లో

# రెండో రోజు పశు వైద్య శిబిరం



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 22, ప్రభాతవార్త

మండలంలోని సోవ్వా మారుమూల పంచాయతీలో పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో గురువారం సోవ్వా పంచాయతీలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 354 పశువులకు గాలికుంటు వ్యాధి టీకలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి రాజశ్రీ మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు: తీవ్రమైన జ్వరం, చూడి పశువులు ఇసుకపోవడం, ఎద్దుల్లో పని సామర్థ్యం తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తుందని ఆమె అన్నారు. పూర్తి వివరాల కోసం వైద్యాధికారిని గాని లేదా పశువు సమర్ధాక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1922ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సిబ్బంది సంజీవ్, అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టూరిజం, సినిమాటోగ్రాఫి శాఖామంత్రిని కలిసిన పరిమి భువనేశ్వరి

భీమునిపట్నం ఆగస్టు, 22, ప్రభాతవార్త



విశాఖపట్నం విచ్చేసిన రాష్ట్ర టూరిజం ,సినిమాటోగ్రాఫి శాఖా మంత్రి వర్యులు శ్రీ కందుల దుర్గేష్ ని నోవాటల్ హొటల్లో భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో భీమునిపట్నం జీవీఎంసీ 1వ వార్డ్ ఇంచార్జ్ పరిమి భువనేశ్వరి తో 1వ వార్డ్ నాయకులు పరిమి ప్రీతం ,తమ్మిన అశోక్, పందిరి తారాకేష్ ,ప్రభ ,గౌరి శంకర్ సూర్య తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలు వివరిచడం జరిగింది

## నక్కపల్లిలో భారీ వర్షం..

### చినదొడ్డిగల్లులో కూలిన పురాతన భవనం..

నక్కపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త



మండలంలోని పలుచోట్ల గురువారం ఉదయం ఈదురుగాలితో కూడిన వర్షం పడింది పలుచోట్ల నీరు నిలిచిపోయింది నరక ప్రాంతంలో భారీ వర్షానికి దిగు ప్రాంతాలు ఉన్న రైతులు కలిసి సంతోషం వ్యక్తం చేశారు ఇది ఇలా ఉండగా మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో గురువారం కురిసిన బారీ వర్షానికి పురాతన భవనం కూలి ప్రక్కనే ఉన్న పెంకుటిల్లుపై పెంకుటిల్లు పై పడింది.



ఈ పురాతన భవనం కూలినప్పుడు ఎవరు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం సంభవించలేదు పక్కనే ఉన్న పెంకుటింట్లో నివాసం ఉంటున్న వారు మేడ కూలిన శబ్దానికి భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. వెలగా సుబ్రహ్మణ్యంనకు చెందిన పురాతన భవనం ఇంటిని సుమారు 66 సంవత్సరాల క్రితం మట్టి గోడలతో నిర్మించారు. ఇంటి యజమానులు ఉద్యోగాల రీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. దశాబ్దకాలంగా ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పాటు ఇంటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. ఈ క్రమంలో భవనం కూలిపోయే ప్రమాదం ఉందని పక్కనే నివాసం ఉంటున్న వారు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆ భవనం యజమానులకు పలు పర్యాయాలు మొరపెట్టుకున్నారు. పాక్షికంగా కూలడం వలన పెద్ద ప్రమాదం తప్పిందని లేదంటే తమ ప్రాణాలకే ముప్పు వాటిల్లేదని పొరుగున నివాసం ఉంటున్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా భవనం యజమానులు కాని, ప్రభుత్వ అధికారులు కాని స్పందించి శిధిలావస్థకు చేరుకున్న పురాతన ఈ భవనాన్ని తొలగించాలని సమీపంలో నివాసం ఉంటున్న వారు కోరుతున్నారు.

## అల్లు సింహాద్రి కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర నేత" వీసం"

నక్కపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి నాయకుడు అల్లు సింహాద్రి కుటుంబాన్ని రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ నాయకులు వీసం రామకృష్ణ గురువారం పరామర్శించారు. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదం మృతి చెందిన గోవింద మరణ వార్త తెలుసుకున్న ఆయన మండలంలోని సీతంపాలెం లో ఉన్న తన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చరు పార్టీ కుటుంబానికి అండగా ఉంటదని రామకృష్ణ కుటుంబ సభ్యులకి తెలిపారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగపు ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, సర్పంచ్ తల్లా భార్గవ్, యువ నాయకుడు చిన్ని తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

### పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు..

నక్కపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త



మెగాస్టార్ చిరంజీవి వేడుకలను నక్కపల్లి లో ఆయన అభిమానులు అట్టహాసంగా గురువారం నిర్వహించి పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చిరంజీవి ఫ్యాన్స్ ఉత్తరాంధ్ర యూత్ నాయకుడు మీగడ సత్యనారాయణమూర్తి, జిల్లా యూత్ కార్యదర్శి లంక శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు కొలనాటి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

## నేటి నుండి మీకోసం ఫిర్యాదుల స్వీకరణ

పాడేరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

ఈనెల 23 వ తేదీ నుండి ఐటీడీఏ సమావేశ మందిరంలో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లా అధికారులందరూ మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరై ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనలో నిందుతుడుని కఠినంగా శిక్షించాలి

భీమునిపట్నం ఆగస్టు, 22, ప్రభాతవార్త



అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా మండలి ఆధ్వర్యంలో కలకత్తా లో వైద్య విద్యార్థి హత్యాచార ఘటనలో నిందుతుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ జాతీయ ఆర్గనైజింగ్ చైర్మన్ ఓరగంటి సుబ్బారావు పిలుపుతో విజిలెన్స్ కమిటీ జాతీయ కార్యదర్శి భాగం స్వాతి సుధాకర్ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రాజ్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. నిరసనలో భాగం భాగం స్వాతి సుధాకర్ మాట్లాడుతూ అత్యంత హేయమైన ఈ ఘటనపై నిందుతుడు కి ఉరిశిక్ష లాంటి కఠినమైన శిక్ష ను త్వరగా పడేలా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉందని,ఈ విషయంలో అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా మండలి ముందుంటుందని తెలిపారు ఈ నిరసన కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ జాతీయ కార్యదర్శి భాగం స్వాతి సుధాకర్ - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రాజ్ కుమార్ - రాష్ట్ర కార్యదర్శి కే.వెంకట రమణ - మానవ హక్కుల ఎక్జిక్యూటివ్ చిల్ల ప్రకాష్ రెడ్డి (తాటితూరు) పాల్గొన్నారు

## గ్రామ సభలను జయప్రదం చేయండి :ఎండిఓ "శ్రీనివాసరావు"

నక్కపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఒకరోజే నిర్వహించే గ్రామసభలను ప్రజలందరూ సహకరించి జయప్రదం చేయాలని ఎండిఓ వీ. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. మండలంలో అన్ని గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం జరిగే గ్రామ సభకు రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ లతోపాటు మండల స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొంటారని, గ్రామ సభలను జయప్రదం చేయాలని కోరారు . ఈ గ్రామసభల్లో గ్రామస్థాయిలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఈ గ్రామ సభలు నిర్వహణ జరుగుతుందని చెప్పారు.

## సీతంలో బి.బి.ఏ ,బి.సి.ఏ అడ్మిషన్స్ ప్రారంభం

మధురవాడ, ఆగస్టు, 22, ప్రభాతవార్త

స్థానిక గాజువరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో బి.బి.ఏ మరియు బి.సి.ఏ కోర్సులలో చేరేందుకు విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఈనెల 22 నుంచి ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కళాశాలకు హాజరైతే సత్వరం రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 24 తేదీన ముగుస్తుందని, తమ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి జె.ఎన్.టి.యు- గురజాడ విజయనగరం అనుబంధంలో బి.సి.ఎ మరియు బి.బి.ఎ కోర్సులు అందిస్తున్నామన్నారు. తమ కళాశాలలో ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, అత్యుత్తమ శ్రేణిలో డిజిటల్ క్లాస్ రూమ్స్,కంప్యూటర్ ల్యాబ్స్ మరియు డిజిటల్ లైబ్రరీ ఉన్నాయని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా అన్ని సదుపాయాలతో హాస్టల్ వసతి కూడా ఉందని, విద్యార్థులు ఈనెల 24వ తేదీ లోపల తమ రిజిస్ట్రేషన్ ఓ.ఎ.యు.డి.సి వెబ్సైట్లో చేసుకోవాలని తెలిపారు. ముందుగా జేఎన్టీయూ విజయనగరం ఎంచుకోవాలని, తదుపరి కోర్సులను ఎంచుకోవాలని, ఈ విషయంలో విద్యార్థులు జాగ్రత్త వహించాలని సూచించారు.

# 90 శాతం రాయితీతో 296 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలు పంపిణీకి ప్రభుత్వం నుంచి అనుమతి

### వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు........



ముంచంగిపుట్టు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో రబీ సీజన్ 2024 సంవత్సరంలో సాగు కోసం 296 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలు 90% రాయితీపై పంపిణీ చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇస్తామని ముంచంగిపుట్టు వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ విత్తనాలను జోలాపుట్, మాకవరం, మంచింగి పుట్టు, కుమడ, కుజబంగి, కిలగడ రైతు సేవా కేంద్రంల ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. రాజ్మా సాగు చేసే రైతులు తమ గ్రామ రైతు సేవా కేంద్రం లోని వ్యవసాయ/ఉద్యాన సహాయకులను సంప్రదించి విత్తనాలను పొందవచ్చునని మండలానికి కేటాయించిన ఈ విత్తనాలను మొలక శాతం నిర్ధారించిన తరువాత రైతులకు అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఎలమంచిలి పట్టణంలో ప్రజల పాలిట శాపంగా మారిన కాలవలు...

ఎలమంచిలి, ఆగస్టు, 22, ప్రభాతవార్త



పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షములకు కాలువలో ఉన్న సెల్తో అంతా రోడ్లపైన ప్రవహించడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు అసలే వర్షాకాలం కావడంతో ఈ సెంటు రోడ్డుపై రావడంతో వ్యాధులను బారిన పడే అవకాశం ఉందంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్న కాలవులపై ప్రత్యేక దృష్టి సాధించడంలో విఫలమయ్యారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి ఇళ్ల తరబడి ఎలమంచిలి పట్టణ ప్రజలకు శాపంగా తయారైన డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా చలన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది . కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ మొట్టమొదటిసారిగా యాదాద్రి కాలువ పర్యవేక్షించారు అధికారులకు సమగ్ర సూచనలు కూడా చేశారు రానున్న వర్షాకాలంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని కూడా ఆదేశించారు ఏదో సాధించేస్తామని ఉద్దేశంతో యాదాద్రి కాలువ పూడికతీత పనులను చేపట్టారు కానీ వర్షపు నీరును కాలంలోకి వెళ్లే మార్గం మటుకు చేయలేదు దీంతో వర్షపు నీళ్లతో పాటు యాదాద్రి కాలంలో ఉండే నీరు కూడా రోడ్లపై ప్రార్ధిస్తున్నాయి మరి ఎమ్మెల్యే వర్షాకాలంలో ఇబ్బందులు రాకుండా చూడాలన్న ఆదేశాలు ఏమయ్యాయి అంటూ ప్రజలు మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు . దీనికి తోడు మెయిన్ రోడ్డు మీద షాపులు వారు తమ శాపం ముందు ఎత్తుగా తయారు చేయడం కోసం గ్రావెల్తో వ్యక్తం చేయడంతో వర్షపు నీరు అంతా రోడ్డుపైనే ఉంటుంది మున్సిపల్ అధికారులు సమన్వయ లోపం ఉండడం వల్లే ఈ సమస్య తలెత్తుతుంది అన్నది విమర్శలు అధికంగా అనిపిస్తున్నాయి ఇంజనీరింగ్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు శానిటేషన్ అధికారుల మధ్య సమన్వయ లోపం ఈ వ్యవహారంతోటే స్పష్టంగా కనబడుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వతంగా పరిష్కరించే దశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.. ఎలమంచిలో ప్రధానంగా గాంధీనగరం, మిలిటరీ కాలనీ మెయిన్ రోడ్ జలాలు వీధి ఓరుగంటి వారి వీధి ఇలా మున్సిపాలిటీ పరిధిలో చాలా వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉండటంవల్లే డ్రైనేజీ నీరు వర్షపు నీరు రోడ్ల పైన ప్రవహిస్తున్నాయంటూ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## 24న అనకాపల్లి జోన్లో తాగునీటికి అంతరాయం

విశాఖపట్నం, ఆగస్టు, 22, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 7వ జోన్ అనకాపల్లి పరిధిలో జీవీఎంసీ అమృత్ 2.0 లో భాగంగా తాగు నీటి సరఫరా మెరుగుపరుచుటకు గాను ఈనెల 24వ తేదీ శనివారం అనకాపల్లి జోన్ లో తాగు నీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజినీరు శేఖర్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. జీవీఎంసీ అమృత్ ప్రాజెక్టు 2.0లో తాగునీటి సరఫరా మెరుగుపరచుటకు పి. ఎస్.సి పైపులైన్ల స్థానంలో 500 ఎంఎం వ్యాసార్ధం కలిగిన డి.ఐ పైపులైన్లను వున్న పైపులైన్లకు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. అందువలన ఆగస్టు 24వ తేదీ శనివారం అనకాపల్లి (తుంపాల) హెడ్ వాటర్ వర్క్స్ నుండి ప్రస్తుతం ఉన్న పి.ఎస్.సి పైప్ లైన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయు అనకాపల్లి ప్రాంతమంతా త్రాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. తాగునీరు సరఫరా అంతరాయమునకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయబడునని ఆయన తెలిపారు. కావున ప్రజలకు తాగునీటికీ కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము జీవీఎంసీ వారికి అనకాపల్లి ప్రాంత ప్రజలు సహకరించవలసినదిగా కమిషనర్ వారి తరుపున కోరుచున్నామని కార్యనిర్వాహక ఇంజినీరు తెలియజేశారు.అత్యవసరం అయినచో నీటి ట్యాంకర్లు కొరకు నీటి సరఫరా సహాయక ఇంజినీర్లను ఈ ఫోన్ నెంబర్లలో 8247066778, 8978486139 సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు

## వన్ స్టాప్ సెంటర్లో కాంట్రాక్ట్ పద్ధతిన పని చేయుటకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:

పాడేరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారత కార్యాలయంనకు మంజూరైన వన్ స్టాప్ సెంటర్ నందు కాంట్రాక్ట్ పద్ధతిన పని చేయుటకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలము ఉంటుదని, 25 -42 సంవత్సరాల మధ్య వయసు గల ఆసక్తి గల మహిళా అభ్యర్థులు సెప్టెంబర్ రెండవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు నేరుగా స్త్రీ శిశు సంక్షేమ కార్యాలయంలో గాని, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా గాని సమర్పించ వచ్చని తెలిపారు. ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు స్వీకరి0చ బడవని స్పష్టం చేసారు. ఖాళీల వివరాలు, ఇతర పూర్తి వివరాలు.. వెబ్సైటులో అందుబాటులో ఉన్నాయన్నారు. పోస్టుల వివరాలు సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ -1, కేసు వర్కర్లు -2, పేరా లీగల్ లాయర్ -1, పేరా మెడికల్ పర్సన్ -1, సైకో-సోషల్ కౌన్సిలర్ -1, ఆఫీస్ అసిస్టెంట్ విత్ కంప్యూటర్ నాలెడ్జ -1, మల్టి పర్పస్ స్టాఫ్/కుక్ -3, నైట్ సెక్యురిటీ/నైట్ గార్డ్ -3,

## నేటి నుండి గ్రామసభలు...

ఎలమంచిలి, ఆగస్టు, 22, ప్రభాతవార్త

: నేటి నుండి జరిగే గ్రామసభల్లో యలమంచిలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు,గ్రామశాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తప్పకుండా పాల్గొవాలని తెలుగుదేశం పార్టీ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి వెంకటరమణారావు కోరారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఈ గ్రామ సభలో పాల్గొని తమ గ్రామాలకు ఎటువంటి వసతులు కావాలో గ్రామసభలో నమోదు చేయించుకుని, తమ తమ గ్రామాల అభివృద్ధికి కావలసిన అన్ని రకాల పనులను గ్రామ సభలో పాల్గొని చర్చించి, గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు.

## కెజిహెచ్ బాధితులను పరామర్శించిన అల్లూరి జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , జడ్పీ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర


పాడేరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం శివారు రాజగోపాలపురంలో ఆహారం కలుషితమై అస్వస్థతకు లోనై కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న పరిశుద్ధాత్మ అగ్ని స్తుతి ఆరాధన ట్రస్ట్ (పాసా) చిన్నారులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి చిన్నారితో మాట్లాడారు. పరిశు ద్ధాత్మ అగ్ని స్తుతి ఆరాధన ట్రస్ట్ నిర్వహిస్తున్న ఆశ్రమం పని తీరుపైన అక్కడ అందిస్తున్న ఆహారం పైన ఇదివరకు అందించిన సేవలు పైన పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. కలుషిత ఆహారం తీసుకున్న తర్వాత అనాధాశ్రమ నిర్వాహకులు ఏం చేశారు? అన్న వివరాలను తెలుసుకొని మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద ని భాగ్యలక్ష్మి, సుభద్ర కోరారు.

## ఘనంగా పద్మ విభూషన్ డాక్టర్ మెగాస్టార్ చింజీవి 69వ జన్మదిన వేడుకలు

పాడేరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు. గంగులయ్య ఆధ్వర్యంలో చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇంచార్జి డా. గంగులయ్య మాట్లాడుతూ మథర్ థెరిసా స్ఫూర్తితో చిరంజీవి ఐ బ్యాంక్ మరియు చిరంజీవి బ్లడ్ ద్వారా ఎందరో ఆనాధలను, దివ్యాంగులకు ప్రపంచాన్ని చూసే విధంగా కృషి చేసిన మహనుభావుడు అని కొనియాడారు.అలాగే మెగా ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దామోదల. జగన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా..వంపూరు. గంగులయ్య, మెగా ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దామోదల.జగన్, అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత, మండల అధ్యక్షులు. నందోళి. మురళి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు సీసాల.భూపాల్, పట్టణ అధ్యక్షులు మజ్జి. నగేష్, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ. హెచ్.అనిల్ కుమార్, మండల నాయకులు సంగోడి. నగేష్, కుంచె.ప్రసాద్,డి.సాయి కుమార్, భద్ర చంటి సోమరాజు శివకుమార్, మణికంత ఏస్. సోమ రాజు. పి.తాతారావు మెగా ఫ్యాన్స్ విశ్వనాధం అభిమానులు జనసైనికులు వీర మహిళలుపాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, ఆగస్టు, 22, ప్రభాతవార్త

ఆనందపురం సబ్ స్టేషన్ 11 కే వి, పెద్దిపాలెం 11 కేవి గంభీరం లైన్లు మెయింటెనెన్స్ కొరకు , ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయ బడునని జోన్-3 ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. దుక్కవానిపాలెం, ఈగలవానిపాలెం, పాలవలస, మెట్టమీద పాలెం, తర్లువాడ, నగరంపాలెం, గుడిలోవ, పెద్దిపాలెం, పల్లిపేట, పొడుగుపాలెం, చందక, కుసులువాడ, జగన్నాధపురం ,గొట్టిపల్లి, వెంకటాపురం, తదితర ప్రాంతాల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఈఈ తెలిపారు.

## నేడు ఉపమాకకు రానున్న మంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్..

నక్కపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఒకరోజే నిర్వహించే గ్రామసభలు లో భాగంగా మండలంలోని ఉపమాక గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం జరిగే గ్రామ సభకు రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ లు కలసి పాల్గొంటారని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ గురువారం ప్రకటనలో తెలిపారు . మధ్యాహ్నం జరిగే ఈ గ్రామ సభకు ఉమ్మడి కూటమిలో ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఆగని అక్రమ గ్రావెల్ తరలింపు...

### చూసి చూడనట్లు వివరిస్తున్న అధికారులు....



ఎలమంచిలి, ఆగస్టు, 22, ప్రభాతవార్త

ప్రభుత్వాలు మారిన అక్రమ ఇసుక గ్రావెల్ రవాణా యదేచ్ఛగా సాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో గ్రావెల్ పోలవరం కాలువ మట్టి కొంతమంది తరలించి వ్యాపారం చేసుకునేవారు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అక్రమ గ్రావెల్ తవ్వకాలు పూర్తిగా నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. తధానుగుణంగా కొంతకాలంగా అక్రమ గ్రావెల్ మట్టి తరలింపును పూర్తిగా అరికట్టారు కొద్ది రోజుల క్రితం నుండి కొంతమంది అక్రమ గ్రావెల్ మట్టి తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు . దీనిని ఎవరైనా అడిగినా తాము అధికార పక్షానికి సంబంధించిన వారు మని అధికారులను బెదిరిస్తూ మరి వ్యాపారాన్ని సాగిస్తున్నారు అధికారులు కూడా కొద్ది రోజుల్లో బదిలీలో వెళ్ళిపోతాం కదా మాకెందుకులే అంటూ చూసి చూడనట్లు వివరిస్తున్నారు ఒక ప్రక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ లో భాగంగా ఉచిత ఇసుక ను ఉచితంగా ఇస్తా దీనిపై నివేదికలో తీసుకువచ్చి త్వరలోనే పూర్తిస్థాయి లో దీనిని ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపడతామంటూ ప్రస్తుతం డిపోల ద్వారా ఇసుకను సప్లై చేస్తున్నారు కానీ కొంతమంది అక్రమంగా తీసుకుని రవాణా చేస్తూ ఉన్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు దీనిని ఆసరాగా తీసుకుని అధిక మొత్తానికి గ్రావెల్, ఇసుక, మట్టి తరలించేందుకు సిద్ధమవుతున్నారు . ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొందరు అనధికారికంగా ఇసుకలను నిల్వచేసి అధిక మొత్తానికి అమ్ముతున్న పట్టపగలే ప్రధాన రోడ్డు మీదగా ఇసుక రవాణా చూస్తున్న ఇటు అధికారులు గానీ అటు పోలీసు సిబ్బంది గానీ చూస్తూ చూడనట్లు వివరించడం కోసమేరుపు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ పలువురు కోరుతున్నారు

## భూగర్భ మురుగు నీటి కాలువలలో మనుషులు దిగి పరిశుభ్రం చేయరాదు.

### జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్.నరేష్ కుమార్

విశాఖపట్నం, ఆగస్టు, 22, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల ఏ ప్రాంతంలోనైనా భూగర్భ మురుగు నీటిపారుదల వ్యవస్థకు సంబంధించి భూగర్భ మురుగునీటి కాలువలల్లో (అండర్ గ్రౌండ్ డ్రైనేజీలలో) ఎవరూ దిగి ఎటువంటి పరిశుభ్రతా చర్యలు చేపట్టరాదని, భూగర్భ మురుగునీటి పారుదల కాలువలలో మనుషులు దిగి మాన్యువల్గా పరిశుభ్రం చేసే పనులను నిషేధించడమైనదని, జీవీఎంసీకి సంబంధించిన మిషనరీతోనే అధికారిక అనుమతితోనే భూగర్భ నీటికాలువలను శుభ్రపరుస్తున్నామిన జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్.నరేష్ కుమార్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు తెలిపారు.జీవీఎంసీ పరిధిలో గల భూగర్భ మురుగునీటిపారుదల కాలువలలోనికి ఎవరైనా దిగినట్లుగా, పరిశుభ్రం చేస్తున్నట్లుగా గమనించినా,గుర్తించినా వెంటనే జీవీఎంసీ టోల్ ఫ్రీ 1800 4250 0009 నెంబర్ నకు ఫోన్ చేసి తెలియపరచవలసినదిగా విశాఖ నగర ప్రజలకు కమిషనర్ తరఫున ప్రధాన వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆనందపురం, ఆగస్టు, 22, ప్రభాతవార్త



ఇటీవల విజయనగరం జిల్లా జొన్నాడ గ్రామం వద్ద పదిమంది గీత కార్మికులతో వెళ్తున్న వ్యాన్ బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా పలువురు తీవ్ర గాయాలు అయ్యాయి. అందులో దాకమర్రి గ్రామానికి చెందిన గొంప బంగారయ్య కోమాలోకి వెళ్లడంతో విజయనగరంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. రోజుకి రూ.20 వేలు వరకు ఖర్చవుతుంది ఆస్పత్రి వారు చెప్పడంతో నిరుపేద కుటుంబం కావడంతో స్వచ్ఛంద సంస్థలను ఆశ్రయించారు. ఈ మేరకు ఆనందపురం గ్రామానికి చెందిన జై జవాన్ ఫౌండేషన్ టీమ్ వారు కొంతమంది దాతలు సహాయంతో రూ.14 వేల వరకూ సేకరించారు. దురదృష్టవశాతం గొంప బంగారయ్య నాలుగు రోజులు క్రితం మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, కోశాధికారి కుప్పరామలక్ష్మి కుప్ప అప్పారావు కుప్ప శ్రీను చుక్క గణేష్ కుప్ప ఆనంద్ కార్తీక్ మెరుగు రాము పాల్గొన్నారు.

## ఫార్మా పరిశ్రమ ప్రమాదంలో మృతుని కుటుంబానికి రూ.కోటి చెక్ అందజేత



అచ్చుతాపురం, ఎలమంచిలి, ఆగస్టు, 22, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం దిబ్బ పాలెం (వాసెట్టి పాలెం) గ్రామ నివాసి యల్లబిల్లి చిన్నారావు నిన్న జరిగిన ఎసేన్సియా ఫార్మా పరిశ్రమ ప్రమాదంలో చనిపోయారు,వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు కోటి రూపాయలు చెక్ ను అందజేశారు

## సీఐ కుమారు స్వామిని సత్కరించిన పలువురు నాయకులు

నక్కపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త



నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే .కుమార్ స్వామిని మండలం తో పాటు పట్టణానికి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వ కలసి సత్కరించారు. బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్ తో పాటు నక్కపల్లి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు కోసూరి నాని బాబు తో లోకేష్, ప్రసాద్ నాని, రవి, భాస్కర్ ,సాయి కుమార్ ,రాజా, దుర్గ, అప్పన్న ,గణేష్ ,హేమంత్, సతీష్ ,సాయి, తేజ, కూటమి నాయకులు . వెలగా సుధాకర్. దేవరపు లోవరాజు. బోక్సురాంబాబు లు ఉన్నారు.

## అరకులోయలో రెండు బైకులు డి - ఇద్దరు యువకులు మృతి

### మరో ఇద్దరు యువకులకి తీవ్ర గాయాలు



అరకులోయ, ఆగస్టు, 22, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని చినలబుడు పంచాయితీ తురాయిగూడ గ్రామం, నాంది ఫౌండేషన్ మలుపు వద్ద గురువారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో మండలంలోని పెదలబుడు గ్రామానికి చెందిన జన్ని మనోజ్ .(17) , చొంపి గ్రామానికి చెందిన సురేంద్ర నాయుడు (22) అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే ఈ ప్రమాద సంఘటనలో సిద్దు, ధనుష్ అనే ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సంఘటనను గమనించిన అటుగా వెళుతున్న గిరిజనులు తీవ్రంగా గాయపడిన ఇద్దరు యువకులను చికిత్స నిమిత్తం అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడిన ఇద్దరు యువకుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. ద్విచక్ర వాహనాల ప్రమాద సంఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందడంతో మండలంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి : మరొకరికి తీవ్ర గాయాలు..

నక్కపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద దొడ్డి గళ్ళు కు వెళ్లే రహదారిలో ఉన్న సబ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు నక్కపల్లి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద దొడ్డి గళ్ళు శివారు సీతంపాలెం గ్రామానికి చెందిన అల్లు సింహాద్రి( 38) ,గొర్ల బాబ్జి లు కలిసి పని ముగించుకుని గ్రామానికి బైకుపై వెళుతుండగా కుక్క అడ్డుగా రావడంతో పడిపోయిన సంఘటనలో సింహాద్రి తలకు బలమైన గాయం కావడం బండి పైన ఉన్న మరో వ్యక్తి గొర్ల బాబ్జి కి బలమైన గాయాలు అవ్వడంతో విశాఖ కేజిహెచ్ కు ఇరువురిని తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సింహాద్రి బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు : సిఐ కన్నప రాజు



ఎటపాక, ఆగస్టు, 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని ఎటపాక సిఐ కన్నప రాజు హెచ్చరించారు. గురువారం స్టేషన్ లో జరిగిన పత్రిక సమావేశం లో ఆయన మాట్లాడారు. ఎటపాక మండల పరిధిలో కోడి పందేలు, పేకాట,గంజాయి ఇసుక అక్రమ రవాణా వంటి కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు అని అన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు.

## "బట్టపనుకులు"లో తాగునీటి వినియోగంపై సర్వే

### గ్రామంలో "ఫంక్షనాలిటీ అఫ్ అసెస్మెంట్ సర్వే బృందం " పర్యటన

కొయ్యూరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త



మండలంలోని బట్టబనుకుల పంచాయతీ బట్టల గ్రామంలో గురువారం ఫంక్షనాలిటీ ఆఫ్ అసిస్టెంట్ సర్వే బృందం తనిఖీలు నిర్వహించారు. మండల ఆర్డబ్ల్యూఎస్ జెయి విశ్వతేజ నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో -ఫీల్డ్ అసెట్స్, సోర్స్ పాయింట్లు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ లను, 12 నివాస గృహాలను, అలాగే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వ సంస్థలు, పాఠశాల, ఐదుగురు ఎఫ్ టి కే మహిళా సభ్యులకార్యక్రమాలునూ, గ్రామ నీరు పారిశుధ్య కమిటీ ఏర్పాటును , ఆ కమిటీసభ్యుల వివరాలు తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జల్ జీవన్ మిషన్ డిపిఎంయు జిల్లా కోఆర్డినేటర్ పి.పుల్లయ్య కో-ఫెసిలిటేషన్ చేసారు.ఈ కార్యక్రమంలో డీపీఎం రాజేష్ , డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆనంద్ , ఐపీఎస్ఓఎస్ సర్వే సభ్యులు రహంతుల్లా, గ్రామసర్పంచ్ బాలకృష్ణ , పంచాయతీ కార్యదర్శి ప్రసన్న,ఇంజినీరింగ్ అసిస్టెంట్లు,అంగన్వాడీ వర్కర్స్,పంప్ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రాంతీయ హాస్పిటల్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



పాడేరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో స్థానిక శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సందర్శించారు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రోగులకు క్షతగాత్రులకు పరామర్శించి హాస్పిటల్లో జరుగుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు,బి శాసన సభ్యులు విశ్వేశ్వర రాజు హాస్పిటల్ సూపార్డెంట్ డా.పి.విశ్వామిత్ర తో మాట్లాడుతూ హాస్పిటల్లో రోగులకు వైద్యం సరిగ్గా అందించడం లేదని చాలా మంది పిర్యాదులు చేస్తున్నారని. కావున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన వైద్యం అందించి ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు. అలాగే నిత్యం సిబ్బంది ఉండేలా చొరవ తీసుకోవాలని డా"విశ్వామిత్ర కి శాసన సభ్యులు కోరారు,

## నేడు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు, 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేడు అనగా ఆగస్టు 23 శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదిన వేడుకల కార్యక్రమం నిర్వహించడం జరుగునని, ఈ కార్యక్రమానికి విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి హాజరు కానున్నారని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు గురువారం తెలిపారు. కావున టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని అదనపు కమిషనర్ కోరారు.

## నేడు జరిగే గ్రామ సభను ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కండి.

**నేచర్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ సింహాచలం, కస్తూరి కావ్య.**



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 22, ప్రభాతవార్త

మండలం పరిధిగల కొల్లాపూటు గ్రామపంచాయతీ కేంద్రంలో బూసివలస సచివాలయం కేంద్రం ఆవరణ లో నేడు జరిగే గ్రామసభను పంచాయితీ పరిధిగల గ్రామాల ప్రజలు, వార్డు సభ్యులు, డోక్రా మహిళా సభ్యులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ మెట్లు, సిహెచ్ డబ్ల్యు, అంగన్వాడి కార్యకర్తలు, యూత్ యువతి యువత అందరూ గ్రామసభలో భాగస్వామ్యం కావాలని నేచర్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్స్ సింహాచలం, కస్తూరి కావ్య పలు గ్రామాలకు సందర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా13,326 గ్రామ పంచాయతీలకు ఒకే రోజున గ్రామ సభలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. గ్రామ సభలో నిర్వహణలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2023- 24 ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో చేపట్టినటువంటి పనుల పురోగతిని ఉన్న పనులను అధికారులు గ్రామసభలో చదివి ప్రజలకు వివరిస్తానన్నారు. 2024 -25 సం,, సంబంధించి కొత్త పనులు 40 రకాల పనులు గుర్తించి వాటి అమలు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత అధికారులకు పంపనున్నారని గ్రామ ప్రజలకు వివరించారు. ఈ గ్రామసభలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## "మౌలిక సదుపాయాల" కల్పనకై సమగ్ర ప్రణాళిక..!

**మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ సూచన**



కొయ్యూరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

2024-25 ఏడాది కి గాను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని శివారు గ్రామాలలో సైతం రానున్న కాలంలో చేపట్టే అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయల కల్పన కై అవసరమైనవాటిని గుర్తిస్తూ తగిన ప్రతిపాధన లు,సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేసి అందించాలని మండల ఇంజీనీరింగ్ అధికారి రామకృష్ణ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రతి పంచాయతీ లో ప్రజలకు అవసరమైన తాగునీరు, సాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, పంచాయతీ బిల్డింగులు, స్కూల్ బిల్డింగులు, అంగన్వాడి, నివాస గృహాలు, ఇతర అన్ని మౌలిక సదుపాయల కల్పనకై ఆయా పంచాయతీ ల్లో గ్రామ సభల నిర్వహించి తద్వారా ప్రజల అభిప్రాయం మేరకు తగిన ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందని మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడంలో భాగంగా మండల పరిధిలో 33 పంచాయతీల్లో మౌలిక సదుపాయాలు కల్పనకై తగిన ప్రతిపాదనలతో కూడిన ప్రణాళిక లను గ్రామ సభల ద్వారా తీర్మానం చేసి అందజేయాలని కోరారు. ఈ మేరకు అన్ని పంచాయతీ ల్లో సర్పంచ్ లు, ఎంపిటీసీ లు ఇతర స్థానిక ప్రజాప్రతినిధులంతా గుర్తించిన సమస్యల వివరాలను సిద్ధం చేసుకోవాలని మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ తెలియజేసారు. ఈ నెల 23 న గ్రామాల్లో జరిపే గ్రామ సభల్లో ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు విధిగా పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## అత్యాచార ఘటనపై జనసేన ఫైర్

**మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ**



కొయ్యూరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

పశ్చిమ బెంగాల్లోని ఓ మెడికల్ కాలేజీలో 31 ఏళ్ల ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటనను తీవ్రంగా ఖండిస్తూ గురువారం రాత్రి మండల కేంద్రంలో జనసైనికులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఇటువంటి ఘటనలు దేశంలో మరెక్కడ మరెప్పుడూ జరగకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని జనసైనికులు మండల పార్టీ అధ్యక్షులు గూడెం లక్ష్మణ్, బూత్ కమిటీ చైర్మన్ సాగిన బుజ్జిబాబు, జిపి స్కూల్ చైర్మన్ పీల సుధీర్, మహిళా అధ్యక్షురాలు భావన సాయి జయంతి, నక్కారి శ్రీను, పలువురు రాజేంద్రపాలెం గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ప్రతి ఒక్కరూ సమాజంపై బాధ్యతాయుతంగా మెలగాలి.



ముంచంగిపుట్టు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

ప్రజాసేవేలక్ష్యంగా పనిచేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలంతా సహకరించి సమాజంపై బాధ్యతాయుతంగా మెలగాలని ముంచంగి పుట్టు ఎస్సై కే రవీంద్ర ప్రజలను కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గురువారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో మండలంలో గల వర్తకులు, మోటారు యూనియన్ నాయకులు, డ్రైవర్లు, స్థానిక వర్తకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గిరిజనులు తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు వలన కలిగే అనర్థాలను వివరిస్తూ, మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య మరియు తరచూ జరుగుతున్న వాహన ప్రమాదాలను వాటి వలన కలిగే ఇబ్బందులను ప్రజలకు వివరించారు. యువత విషయాన్ని గ్రహించి సన్మార్గంలో నడిచి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా మండల కేంద్రంలో వారపు సంతలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఏర్పడుతుందని ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారిస్తామని అందుకు వాహనదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ఐ రవీంద్ర కోరారు.

## గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు..



నక్కపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త


నక్కపల్లి జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న చేనేత కాలనీ లో ఆది ప్రతిష్ఠితంగా నిర్మించిన గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులతోపాటు మిగతా అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు గురువారం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేపట్టారు.

## ఆర్టిసి కాంప్లెక్స్ ఆవరణలో కేక్ కట్ చేసిన అనంతరం

నక్కపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టె లు పంపిణీ చేయడంతో పాటు నక్క పల్లి బాలికల హైస్కూల్లో పిల్లలకు చాక్లెట్ లు పంపిణీ చేసి ఆ పాఠశాల ఆవరణలో మొక్క లు నాటారు. ముందుగా చిరంజీవి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ స్థానిక ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కొసూరి శ్రీను, నాగు, దేవవరపు లోవరాజు, ముద్దా త్రినాధరావు, గిడ్డిరెడ్డి రమేష్, పొల్నాటి నానాజీ, తుమ్మ కామేశ్వరరావు, కొల్నాటి శివ, బిసి కొసూరి శ్రీను,బొక్క రాము, అల్లాడ రాము, దేవవరపు వెంకట సత్తియ్య, నడిగట్ల అప్పన్న, నాని, తుమ్మ దుర్గాప్రసాద్, బాలాజీ అభిమానులు పాల్గొన్నారు.

## నక్కపల్లి ఆసుపత్రికి బెడ్ షీట్స్ పంపిణీ..



నక్కపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి కి బెడ్ షీట్స్ అనకాపల్లి కి చెందిన అప్పలనాయుడు ( బుజ్జి ), విశాఖ కి చెందిన శ్రీధర్ వర్మ లో కలిసి 100 బెడ్‌షీట్స్ ఆసుపత్రి మాజీ చైర్మన్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా అందజేశారు. ఇదే కాకుండా కొప్పిశెట్టి వెంకటేష్ మరో 100 బెడ్‌షీట్స్ తన సొంతంగా అందజేశారు. హాస్పిటల్లో ప్రతి రోజు బెడ్ షీట్ మార్పి రోజు కి ఒక కలర్ వెయ్యాలని రాష్ట్ర హోమ్ శాఖ మాత్యులు వంగల పూడి అనిత ఆదేశాల మేరకు చర్యలు చేపట్టడం జరిగిందని వెంకటేష్ తెలిపారు. ఈ బెడ్ షీట్స్ ను ఆసుపత్రి చేతుల మీద గా హాస్పిటల్ సూపరింటెండెంట్ శిరీష కు అందజేశారు. ఈ కార్యక్రమం లో దార్ల కృష్ణ. కాళ్ళ శ్రీను.. పొడగట్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో 1లక్ష 65 వేల టన్నుల ఉచిత ఇసుక : కలెక్టర్ దినేష్‌కుమార్



పాడేరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న రెండు ఇసుక రీచ్లలో 1 లక్ష 65 వేల 557 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఉచిత ఇసుక సరఫరాపై గురువారం కలెక్టరేట్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టన్ను ఇసుక లోడింగుకు మాత్రమే రూ.300 లు చెల్లించవలసి ఉంటుందని చెప్పారు. అదనంగా వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎటపాక మండలం గుండాల గ్రామంలో రెండు రీచ్లు ఉన్నాయని ఆయన చెప్పారు. ఇసుక రీచ్ వద్ద ఇసుక బుకింగ్ చేసుకోవడానికి అనుమతించబడదని కలెక్టర్ స్పష్టం చేసారు. ఇసుక వినియోగదారులు డిజిటల్ విధానంలో చెల్లింపులు చేయాలన్నారు. నగదు లావా దేవీలు నిర్వంచడం జరగదని కలెక్టర్ పేర్కొన్నారు. గుండాల సచివాలయంలో ఇసుక బుకింగ్ చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా వాహనాలను కార్యాలయంలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అదనంగా వసూళ్లకు పాల్పడితే రాష్ట్ర స్థాయిలో 18005994599, జిల్లా స్థాయిలో 18004256061 టోల్ ఫ్రీ సంబరుకు ఫోన్ చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. ఈ ఫిర్యాదులు పరిష్కరించడానికి జాయింట్ కలెక్టర్ను ప్రత్యేకాధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఫిర్యాదులను 24 గంటల్లో పరిష్కరిస్తామన్నారు. ఇసుక రవాణా వాహనాలను జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి కార్యలయంలో నమోదు చేసుకుని యూనిక్ ఐడి నెంబరుపొందాలని చెప్పారు. ఈనెల 23న సమావేశం నిర్వహించి రవాణా చార్జీలను నిర్ణయిస్తామన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఇసుక పాయింట్ల వద్ద పోలీసు తనిఖీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చలానా లేకుండా ఇసుక రీచ్లకు వెళ్ల కూడదన్నారు. ఇసుక సరఫరా కు అక్రమాలకు పాల్పడి చర్యలు తీసుకుంటామనీ ఎస్పీ హెచ్చరించారు.స్థానిక అవసరాల మేరకు నాణ్యమై ఇసుకను సరఫరా చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ప్రైవేటు అవసరాలకు స్థానికంగా ఇసుకను సేకరిస్తున్నారని చెప్పారు. ఇసుక ధరలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు.

## జ్వరంతో మంచం పట్టిన సర్పంచ్

**వాతావరణం మార్పులతో గ్రామాల్లో పెరుగుతున్న జ్వరాల తీవ్రత**



కొయ్యూరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

ప్రస్తుతం వాతావరణంలో చోటు చేసుకున్న పెను మార్పులతో గ్రామాల్లో వైరల్ జ్వరాల తీవ్రత పెరిగింది. ఇందులో భాగంగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం గత కొద్ది రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతూ గురువారం స్థానిక రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సకై చేరారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో యాదృచ్ఛికంగానే అపారిశుద్ధ్యం పెరిగిపోయి తద్వారా దోమల ఉధృతి కూడా పెరిగింది. సంబంధిత అధికారులు పారిశుధ్య పరిరక్షణ చర్యలు చేపడుతున్నప్పటికీ గత కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో అపారిశుధ్యం నిర్మూలనకు రాక, జ్వరాల తీవ్రతకు దారితీసింది. అయితే అధికారులే కాకుండా ప్రజలు కూడా ఎవరికి వారు అవగాహన కలిగి ఉండి అపారిశుధ్య నిర్మూలనకు నడుంబిగిస్తేనే దోమల ఉధృతిని నియంత్రించి తద్వారా జ్వరాలు తీవ్రతను తగ్గించవచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## 2030 నాటికి గాలికుంటు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

**సెప్టెంబర్ ఒకటి నుండి పశు గణన చేపట్టండి - పశు సంవర్ధక అధికారులకు కలెక్టర్ ఆదేశం**



పాడేరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

2030 నాటికి జిల్లాలో పశువులకు సంక్రమించే గాలికుంటు వ్యాధి పూర్తిగా నిర్మూలించి గాలికుంటు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో గాలికుంటు వ్యాధి టీకాల వినియోగంపై పశు సంవర్ధక శాఖ రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 5,95,500 ఆవులు, గేదెలు ఉన్నాయని, వాటిని గాలికుంటూ వ్యాధి సోకకుండా రెండవ దశ టీకాలు వేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఏడాది జన్మిస్తున్న 13,500 ఆడ పెయ్యలకు బ్రుసెల్లా వ్యాధి సోకకుండా బ్రుసెల్లా టీకాలు వేయాలని ఆదేశించారు. మొదటి విడతలో 4,500 పెయ్యలకు, మిగిలిన రెండు విడతలలో 4,500 చొప్పున పెయ్యలకు బ్రుసెల్లా టీకాలు వేయాలన్నారు. ఈ వ్యాధి పశువుల నుండి మానవులకు సంక్రమించే అవకాసం ఉన్నందున మనుష్యులకు సంక్రమించకుండా నాలుగు నుండి ఎనిమిది మాసాల వయసుగల ఆడ పెయ్యలకు టీకాలు వేయాలన్నారు. పాడి రైతులకు అవగాహన కల్పించాలని, పశు కామందులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. వచ్చే నెల ఒకటవ తేదీ నుండి పశు గణన చేపట్టాలని పశుసంవర్ధక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. సిహెచ్. నరసింహులు, పశు వైద్యులు డా. రాజీవ్ కిరణ్, డా. సుజన తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్ లో కైలాసపట్నం అనాధాశ్రమ చిన్నారులకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పరామర్శ



అరకులోయ, ఆగస్టు, 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం శివారు రాజగోపాలపురంలో ఆహారం కలుషితమై అస్వస్థతకు గురై కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న పరిశుద్ధాత్మ అగ్ని స్తుతి ఆరాధన ట్రస్ట్ (పాసా) చిన్నారులను గురువారం అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం పరామర్శించారు. కే జీ హెచ్ ను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ తో కలిసి ఆశ్రమ చిన్నారులు చికిత్స పొందుతున్న చిన్న పిల్లల వార్డులో పర్యటించారు. కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురైన ప్రతి చిన్నారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ప్రతి చిన్నారికి ధైర్యం చెప్పారు. చిన్నారులు త్వరితగతిన కోలుకునేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ శివానందం కి ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సూచించారు.

## పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి నుంచి ఎనిమిది మంది విద్యార్థులు డిశ్చార్జ్



పాడేరు, ఆగస్టు, 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం శివారు రాజగోపాలపురంలో ఆహారం కలుషితమై అస్వస్థతకు గురై పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎనిమిది మంది విద్యార్థులను గురువారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.వీరి ఆరోగ్యం నిలకడగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఉండటంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.వీరిని వారి వారి సొంత గ్రామాలకు పంపించే చర్యలు తీసుకున్నారు.

## మంచి ఫల సాయాన్ని అందించి ఆర్థికంగా ఉపయోగపడే పండ్ల మొక్కల పెంపకంపై రైతులు దృష్టి సారించాలి

**రాష్ట్ర విజిలెన్స్ డిప్యూటీ కమిషనర్ మల్లికార్జున్.....**

ముంచంగిపుట్టు, ఆగస్టు, 22, ప్రభాతవార్త



మంచి ఫల సాయాన్ని ఇచ్చి ఆర్థికంగా ఉపయోగపడే పండ్ల మొక్కలను పెంచేందుకు గిరిజన రైతులు ముందుకు రావాలని, ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర విజిలెన్స్ డిప్యూటీ కమిషనర్ మల్లికార్జున్ రైతులను కోరారు. గురువారం మండల కేంద్రంలో గల వనబసింగి పంచాయతీ లుంగా పుట్టు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో హార్టికల్చర్ ద్వారా గిరిజన రైతులు పండిస్తున్న డ్రాగన్ ఫ్రూట్ పంటతోపాటు, సిల్వర్ ఓక్ ప్లాంటేషన్ను ఆయన పరిశీలించారు. గిరిజన రైతులతో మాట్లాడి డ్రాగన్ ఫ్రూట్ సాగులో పాటిస్తున్న మెలుకువలు పై వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. డ్రాగన్ ఫ్రూట్ పెంపకం వల్ల రైతులు మంచి ఆర్థిక లాభాలను ఆర్జించవచ్చని అందుకు మన్య ప్రాంతం వాతావరణం అనుకూలమైన ప్రాంతమని రైతులకు ఆయన తెలిపారు. ఈ సాగును మరింత విస్తీర్ణంలో సాగు చెయ్యాలన్నారు. అందుకు అవసరమైన ప్రోత్సాహకాన్ని ఉపాధి హామీ పథకం ద్వారా తాము అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మండలంలో హార్టికల్చర్ ద్వారా ఈ ఏడాది సాగులో ఉన్న 2 లక్షల 80 వేల డ్రాగన్ ఫ్రూట్ ప్లాంటేషన్ స్థితిగతులపై ఆరా తీసి వాటి రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో డ్రాగన్ ఫ్రూట్ సాగుకు అనుకూలమన్నారు. గిరిజన గ్రామాల్లో విస్తరణ పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని డ్రాగన్ ఫ్రూట్ కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో గిరిజన రైతులు డ్రాగన్ ఫ్రూట్ సాగుపై దృష్టి పెట్టి అధికంగా దిగుబడి సాధించి ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. డ్రాగన్ ఫ్రూట్ సాగు అధికంగా చేసి మంచి ఫలసాయంని పొందితే మన్య ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి ఎగుమతి చేసి మంచి ఆర్థిక లాభాన్ని పొందవచ్చని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ కుమార్ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సంగమనాయుడు , ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ బొత్సా



అనకాపల్లి, ఆగస్టు, 22, ప్రభాతవార్త

అచ్యుతాపురం సేజ్ ప్రమాద బాధితులకు గురువారం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పరామర్శించారు. గురువారం ఆయన అనకాపల్లి ఉషా ప్రైమ్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, కరణం ధర్మ శ్రీ, మలసాల రమణారావు, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద, అనకాపల్లి ఎంపిపి గొర్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బోయపాలెం ఎస్ ఆర్ కాలేజీ యాజమాన్యం తమకు ఇవ్వవలసిన అద్దె బకాయిలు వెంటనే చెల్లించాలి



విశాఖపట్నం, ఆగస్టు, 22, ప్రభాతవార్త

బోయపాలెం ఎస్ ఆర్ కాలేజీ యాజమాన్యం తమకు ఇవ్వవలసిన అద్దె బకాయిలు వెంటనే చెల్లించాలని భవన యజమాని బాదం వెంకట కృష్ణ సత్యనారాయణ కోరారు.విశాఖపట్నం జీవీఎంసీ గాంధి విగ్రహం వద్ద గురువారం చేపట్టిన శాంతియుతంగా ధర్నాలో అయన మాట్లాడుతూ రోహిణి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ నిర్వహిస్తున్న ఎస్ ఆర్ కాలేజీ యాజమాన్యానికి ఇరవై ఏళ్ల అగ్రిమెంట్ తో తమ భవనాన్ని అద్దెకు ఇచ్చామని కొంతకాలం సక్రమంగా అద్దె చెల్లించారని తరువాత ఏవేవో సాకులు చెప్పి గత 31 నెలలుగా అద్దె చెల్లించకుండా తమను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదనగా చెప్పారు.పలుమార్లు కాలేజ్ ఎదుట తమ నిరసన తెలిపామని అయినా కాలేజీ యాజమాన్యం నుంచి స్పందన లేదని వాపోయారు.సుమారు మూడు కోట్ల రూపాయలవరకు అద్దె బకాయిలు చెల్లించాలని తెలిపారు.భవన నిర్మాణం కోసం తాను పలువురి వద్ద వడ్డీలకు అప్పు చేసానని కాలేజ్ యాజమాన్యం తమకు అద్దె చెల్లించకపోవడంతో రుణదాతలనుంచి తనకు వత్తిడి పెరిగిపోయి మానసికంగా,ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదురుకొంటున్నామని మీడియా ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు.భవన నిర్మాణం కోసం బ్యాంకులో లోను తీసుకున్నామని, పలువురి వద్ద నిర్మాణ సామాగ్రి అరువు పద్దతిలో తీసుకున్నామని అందరినుంచి తమకు తీవ్రమైన వత్తిడి వస్తోందన్నారు.బ్యాంకు యాజమాన్యం బకాయిలు చెల్లించకపోతే భవనం సీజ్ చేస్తామని నోటీసులు కూడా జారీ చేసిందని తెలిపారు. తెలంగాణలో ఎస్ ఆర్ యూనివర్సిటీ నిర్వహిస్తున్న ప్రముఖుడు వరదారెడ్డి కుమారుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో విశాఖలో కాలేజీ నిర్వహిస్తున్నారని తెలిపారు.తెలంగాణాలో వరదారెడ్డి కి ఉన్న పేరుప్రఖ్యాతులు చూసి తమభవనాన్ని లీజుకు ఇచ్చినట్లు తెలిపారు.తమకు రావలసిన అద్దెబకాయిలు వెంటనే చెల్లించకపోతే తనకు చావే శరణ్యమన్నారు.వెంటనే సదరు యాజమాన్యం తమ బకాయిలు చెల్లించి తమను ఆదుకోవాలని వెంకట కృష్ణ సత్యనారాయణ కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బిల్డింగ్ సహ యజమాని బి విజయ మాధవి, వెంకట శర్మ, అజయ్, దళిత సంఘం నాయకుడు కింతాడ అప్పలరాజు తదితరులు పాల్గొని ఎస్ ఆర్ కాలేజీ యాజమాన్యం దురాగతాలు పై నినాదాలు చేసారు.

## ప్రస్తుతం కంటెంట్ ఉన్న చిత్రాలకు విశేష ఆధరణ



విశాఖపట్నం, ఆగస్టు, 22, ప్రభాతవార్త

ప్రస్తుతం కంటెంట్ ఉన్న చిత్రాలకు విశేష ఆధారంగా లభిస్తుందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. డిమాంటి కాలనీ 2 చిత్ర యూనిట్ గురువారం సాయంత్రం మద్దిలపాలెం సిఎంఆర్ సెంటర్ లో సందడి చేసింది. కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, హీరోయిన్ ప్రియా భవాని శంకర్ దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు, నిర్మాత బి సురేష్ రెడ్డి హాజరై అలరించారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సినీ పరిశ్రమ విశాఖ పుట్టినిల్లు అన్నారు. సుదీర్ఘకాలంగా విశాఖలో ఎన్నో చిత్రాలను నిర్మించారని గుర్తు చేశారు. డిమాంటి కాలనీ 2 పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. నిర్మాత బి సురేష్ రెడ్డి మాట్లాడుతూ థ్రిల్లింగ్ ను సినిమా అంతా తలపిస్తుంది అన్నారు. హీరోయిన్ ప్రియా భవాని శంకర్ మాట్లాడుతూ ఈ చిత్రంలో తాను నటించడం అత్యంత సంతోషకరంగా పరీక్షలు అందర్నీ తన నటతో అలరిస్తానని నమ్మకం ఉంద భీమా వ్యక్తం చేశారు. దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు మాట్లాడుతూ కచ్చితంగా తెలుగు ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి గురి చేసే సినిమా ఇది అన్నారు. అనంతరం ప్రముఖ కొరియోగ్రాఫర్ లుక్స్ రాజశేఖర్ వేసిన నృత్యాలు, సాంస్కృతి కార్యక్రమాలు, ఆకట్టుకున్నాయి.

## సమస్యలు లేకుండా... సులభతర రీతిలో ఇసుక సరఫరా

**సీపీతో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**అగనంపూడి స్టాక్ యార్డు వద్ద అందుబాటులో 61 వేల మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నట్లు వెల్లడి**

**సెప్టెంబర్ 11 నుంచి నూతన పాలసీ అమలు, మరింత సులభంగా ఇసుక సరఫరా ఉంటుందని ప్రకటన**



విశాఖపట్నం, ఆగస్టు, 22, ప్రభాతవార్త

జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సులభతర రీతిలో ఇసుక సరఫరా చేసేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగానే ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నామని, రవాణా, ప్రాసెసింగ్ ఛార్జీలు మాత్రమే వసూలు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ప్రజల అవసరాలకు సరిపడా జిల్లాలో ఇసుక నిల్వలు ఉన్నాయన్నారు. ఉచిత ఇసుక విధానం, ఇతర అంశాలపై పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి గురువారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం జిల్లాలో అగనంపూడి డిపో నుంచి మాత్రమే ఇసుక సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. భీమిలిలో ఇసుక సరిపడా లేకపోవటంతో ఒక్క డిపోనే నిర్వహిస్తున్నామని చెప్పారు. అగనంపూడి డిపోలో ప్రస్తుతం 61 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని వెల్లడించారు. అక్కడ నుంచి రోజూ 100 వాహనాల ద్వారా ఇసుకను ప్రజలు తీసుకెళ్తున్నారని వివరించారు. జూలై 08వ తేదీ నుంచి కూడా ఉచిత ఇసుక విధానం ప్రకారం ఇసుకను సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.

**అక్రమ విధానాలు అవలంబిస్తే కఠిన చర్యలు**

నిబంధనలు అతిక్రమించి ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని ఎవరు తప్పు చేసినా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. రవాణా ఛార్జీల విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన మేరకే వసూలు చేయాలని లేని యెడల సంబంధిత వాహనాలను బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. ఇక నుంచి వెయిటింగ్, రద్దీ లేకుండా బుకింగ్, లోడింగ్ వేర్వేరు చోట్ల ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. గాజువాక మండలం పినమడక సచివాలయంలో ఇసుక కావాల్సిన వారికి రిజిస్ట్రేషన్ లేదా బుకింగ్ చేస్తారని, అక్కడ స్లిప్ తీసుకొని వెళ్తే అగనంపూడి డిపో వద్ద నిర్ణీత సమయంలోగా ప్రజలకు ఇసుక అందిస్తారని పేర్కొన్నారు. బుకింగ్ సమయంలోనే స్లాట్ చెబుతారని, ఆ మేరకు ఏ సమయానికి వెళ్తే సరిపోతుందో చూసుకొని ప్రజలు వెళ్లాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. జిల్లాలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకొని శ్రీకాకుళం నుంచి అదనపు ఇసుకను తెప్పిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 11 నుంచి నూతన పాలసీ విధానం అమల్లోకి వస్తుందని, అప్పటి నుంచి మరింత సులభంగా ప్రజలకు ఇసుక సరఫరా ఉంటుందని పేర్కొన్నారు.

**సమస్యలుంటే ఫిర్యాదు చేయవచ్చు...**

ఇసుక విషయంలో సమస్యలుంటే టోల్ ఫ్రీ నెం.1800 599 4599కు లేదా %ఎవ్రజ-ఋఏవ్రఋఅశ్రీ.ఎశీఎ% అనే చిరునామాకు మెయిల్ చేయవచ్చని సూచించారు. ఎక్కడైనా అవకతకలు జరిగినట్లయితే జాయింట్ బృందాలు పరిశీలించి చర్యలు తీసుకుంటాయని చెప్పారు. కృత్రిమ కొరత సృష్టించినా లేదా అధిక రవాణా ఛార్జీలు వసూలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజూ జరిగే ఇసుక బుకింగ్, లోడింగ్ స్థితిగతులపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రజా ఫిర్యాదులపై జిల్లా, రాష్ట్ర స్థాయిలో సమీక్ష ఉంటుందని, తదుపరి చర్యలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఫార్మా ప్రమాదంపై హై లెవల్ విచారణ కమిటీ ఏర్పాటు

విశాఖపట్నం ఆగస్టు 22 , ప్రభాతవార్త

పరిశ్రమల్లో ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. సెజ్‌లోజరిగిన ప్రమాద బాధితులను పరామర్శించేందుకు చంద్రబాబు గురువారం నగరానికి చేరుకున్నారు. అక్కడ నుండి అచుతాపురం బయలుదేరి వెళ్ళిన ఆయన ముందుగా పరిశ్రమలో జరిగిన ప్రమాదాని పరిశీలించారు. పరిశ్రమలో కలియతిరిగి ఘటన జరిగిన తీరును అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్‌కోసం కమిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రెడ్‌జోన్ పరిశ్రమలు కచ్చితంగా ఎస్‌వోపిని అనుసరించాలని సూచించారు. ప్రమాదాలు వీలైనంత వరకు తగ్గించేందుకు ప్రయత్నం చేస్తా మన్నారు. కొన్ని పరిశ్రమలు బాధ్యతారాహిత్యంగా ఉంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అచ్చుతాపురం ఫార్మా పరిశ్రమలో జరిగిన ఘటనపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేస్తున్నట్లు ఏపీ సీఎం వెల్లడించారు. ఇండస్ట్రీలలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో నిబంధనల మేరకు ఎస్‌ఓపీ అనుసరించలేదని తెలుస్తోందని చెప్పారు. పరిశ్రమలో ఏం జరిగింది అనే విషయంతో పాటు లోపాలపై కమిటీ విచారిస్తుందని తెలిపారు. కమిటీ నివేదిక వచ్చాక తప్పు ఎవరు చేసినప్పటికీ వదిలిపెట్టమని ఆయన వివరించారు. గత ఐదేళ్లలో విశాఖలో 119 ఘటనల్లో 120 మంది మృతి చెందారన్న చంద్రబాబు పరి శ్రమల్లో పూర్తిస్థాయి భద్రతాప్రమాణాలు చేపట్టలేదని అసహనం వ్యక్తం చేశారు.

## సేంద్రియ ఎరువులను రైతులు శాస్త్రీయ పద్ధతిలో ఉపయోగించాలి



చింతూరు ఆగస్టు22 ప్రభాతవార్త

రైతులు సేంద్రియ ఎరువులను శాస్త్రీ పద్ధతిలో ఉపయోగించి దిగుబడిని పెంచుకోని లాభాలు గడించాలని టిడిపి రాష్ట్ర యస్.టి.సెల్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం కూనవరం మండలం రేగులపాడు రైతు భరోసా కేంద్రంలో ఎరువుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్న,సన్నకారులు రైతులకు యూరియా, డిఎపి ఎరువులను సబ్సీడిపై పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రైతులు పంటలకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనె వ్యవసాయాధికారులకు తెలియజేసి, వారి సూచనలకు అనుగుణంగా ఎరువులను ఉపయోగించాలని, పంటల దిగుబడి పెంచుకోవాలని కోరారు. గ్రామ స్థాయి వ్యవసాయ సిబ్బంది శేషు,రైతులు బోగ్గా ముత్తయ్య,కన్నయ్య,కుంజా సుబ్బు,మోసం రాము, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



చింతూరు, ఆగష్టు22, ప్రభాతవార్త :

బాల్య వివాహాల నిర్మూలనలో భాగంగా చింతూరు ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలోని బోడ్డుగూడెం,చింతూరు ఎజిహెచ్‌యస్ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థినులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.చింతూరు సిడిపివో విజయగౌరి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల జరిగే దుష్పలితాలను విద్యార్థినులకు వివరించారు. సోషల్ మీడియా, సినిమా ప్రభావంతో చిన్న వయస్సులో వివాహలు చేసుకోవటం వల్ల ఆరోగ్య దెబ్బతినటం, కుటుంబ భాధ్యతలు మోయాల్సి రావటం వంటి సమస్యలు ఎదురవుతాయన్నారు. కార్యక్రమములో ఉపసర్పంచ్ బాబురావు,హెచ్‌యం లలిత,మహిళా పోలీస్ అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న వినాయక విగ్రహాల తయారీ



**శృంగవరపుకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

దేవతల ప్రథమ పూజ్యుడు విఘ్నేశ్వరుడు, లంబోదరుడు, గణనాధుడు అయిన వినాయకుడు చవితి వేడుకలు దగ్గర పడుతున్నాయి. మరో మూడు వారాల్లో రానున్న చవితి పండుగ మహోత్సవ వేడుకల్లో భాగంగా ఈ సందర్భంగా గణపతి విగ్రహాల తారీ ఊపందుకున్నాయి. మండలంలోని పోతనాపల్లి గ్రామానికి చెందిన పలువురు గణపతి విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఎస్.కోటలోని ఆకుల డిపో వద్ద గణపతి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏడాది చిన్న విగ్రహాల తయారీ నుంచి పెద్ద విగ్రహాల వరకు అన్ని రకాలుగా దాదాపు రెండు వందలు పైగా తయారు చేస్తున్నట్లు తయారీ దారులు తెలిపారు. విగ్రహాల తయారీ కోసం సుమారు ఆరు లక్షల వరకు పెట్టుబడులు పెట్టామన్నారు. ఇప్పటికే 90 శాతం పైగా విగ్రహాలను తయారు చేశామని తెలిపారు. ఒక్కొక్క విగ్రహం సైజును బట్టి ప్రాంతం ధర 1500 వందల మంది నుంచి 15 వేల రూపాయల వరకు ఉంటుందన్నారు. విజయనగరం, విశాఖ, అల్లూరిసీతారామరాజు జిల్లాలతో పాటు ఎక్కువగా ఒడిశా రాష్ట్రంలోని పాడువ, జోలాపుట్, మాచ్‌ఖండ్ తదితర ప్రాంతాల్లో నుంచి గణపతి విగ్రహాలను కొనుగోలు చేస్తారని వారు తెలిపారు. మొత్తం మీద రానున్న వినాయక చవితి వేడుకలు కోసం ప్రస్తుతం ఎస్.కోటలో విగ్రహాల తయారీ ఊపందుకున్నాయి.

## టౌన్ సిఐగా అప్పలనాయుడు బాధ్యతలు స్వీకరణ



**సాలూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

సాలూరు పట్టణ నూతన సిఐగా బి.అప్పలనాయుడు గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకముందు ఇక్కడ సిఐగా విధులు నిర్వహించిన సి.హెచ్ వాసునాయుడు ఎస్‌డిపిఎస్ టాస్క్‌ఫోర్స్ అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీపై వెళ్ళగా ఆ జిల్లాలో జికెవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన బి.అప్పలనాయుడు టౌన్ సిఐగా ఇక్కడ జాయిన్ అయ్యారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని అలాగే శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఈ సందర్భంగా టౌన్ కొత్త సిఐ తెలిపారు.

## నిధులు దుర్వినియోగం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**కురుపాం, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

భద్రగిరి గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖలో నిదులు దుర్వినియోగం చేసిన ఇంజ నీరింగ్ అధికారులకు సస్పెండ్ చేయటం కాదని వారికి ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ క్రిమినల్ కేసు నమోఉ చేయాలని ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం అధక్షుడు ఆరిక చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గరువారం ప్రకటన తెలియజేస్తూ పార్వతీపురం ఐటిడిఎ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండ లాల్లో పని చేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీరు ముగ్గురు అధికారులు ఫోర్జరీ సంతకాలతో గిరిజన నిధులను దుర్వినియోగం పాల్పడ్డారని వీరికి సస్పెండ్ కాకుండా వారిపైన ఎస్.సి, ఎస్‌టి అట్రాసిటీ క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన అధికారులకు కోరారు.

## ఉపాధి హామీ పనుల గుర్తింపుపై అవగాహన సదస్సు



**లక్కవరపుకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

మండలంలోని 23వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామీణ ఉపాధి హామీ పనులు గుర్తింపుపై గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించడంతో ఈ గ్రామ సభల్లో ప్రజలకు అవసరమైన ఉపాధి పనులు అభివృద్ధి పనులు జీవనపాధి పెంచుటకు స్థానికంగా అవసరమైన పనులు గుర్తించుటకు ముందుస్తుగా శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు అగ్రి కల్చరర్ అసిస్టెంట్లుకు పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపి డిఒ రూపేష్ తెలిపారు. ఎల్.కోట మండలంలోని 31 గ్రామ పంచాయతీకి మండలస్థాయి అదికారు ఇతర అధికారులను సూజర్‌వైజర్ అధికారులుగా నియమించమైందని వీరి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపిడిఒ తెలిపారు. ఇవోపిఆర్ జ్ఞానేశ్వరరావు, ఏపివో ఇతర మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పీల్ట్ అసిస్టెంట్లు అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

## చంపావతి నదిపై రాకపోకలకు ఇబ్బందులు



**మెంటాడ, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

చంపావతి నది విశాఖపట్నం జిల్లా అనంతగిరి మండలం కొండల్లో నుంచి ఆంధ్ర మీదుగా జగన్నాథపురం, ఆగూరు, గజపతినగరం మండలం, మర్రివలస మీదుగా నెల్లిమర్ల మీదుగా కోనాడ వద్ద చంపావతి నది సముద్రంలో కలుస్తుంది. సుమారు 150 కిలోమీటర్ల పొడువున్న చంపావతి నదిపై జగన్నాథపురం, ఆగూరు, రెల్లిగూడెం, మల్లేడు వలస తదితర గ్రామాల వద్ద ఏళ్ల గడుస్తున్న బ్రిడ్డిలు, కాజ్‌వేలు నిర్మించకపోవడంతో చంపావతి నది ఆవల ఉనన గ్రామాల ప్రజలు, పశు సంపద, నిత్య అవసర సరుకులు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి ఉంది. చంపావతి నది జీవనది ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయ పార్టీ నాయకులు బ్రిడ్డిలు నిర్మిస్తాం, కాజ్‌వేలు నిర్మిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ఓటర్లను నమ్మించి, మోసపూరిత హామీలు ఇచ్చి గెలవడం పొరపాటుగా మారింది. గెలుపొందిన నేతలు వారి కష్టాలను తీర్చడం లేదు. పరాజితులు కనిపించడం లేదని చంపావతి నది ఆవల ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర ఆరోపణ చేస్తున్నారు. చివరికి మృతి చెందిన వారిని కూడా తీసుకెళ్ళలేన పరిస్థితి వారిది. రోగులను, గర్భిణీలను, బాలింతలను ఆసుపత్రికి తరలించాలంటే మంచం డోలు కట్టి తీసుకెళ్ళాల్సిన పరిస్థితి నేటికీ నెలకొంది. తుఫాన్‌లు వస్తే చంపావతి నది వాసులు కనీస నిత్యావసర సరుకులు కూడా కొనుగోలు చేసుకోలేని పరిస్థితి వారిని చంపావతి నది ఉధృతంగా ప్రవహించినప్పుడు విద్యార్థులు పాఠశాలకు వెళ్ళలేని పరిస్థితి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి చంపావతి నది గ్రామాల వద్ద అవసరమైన చోట బ్రిడ్డిలు, కాజ్‌వేలు నిర్మించాలని చంపావతి నది పరివాహక ప్రాంత వాసులు కోరుతున్నారు.

## సమస్యలపై వెంటనే స్పందించండి : మున్సిపల్ కమిషనర్



**బొబ్బిలి, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

వార్డులో వచ్చే సమస్యలుపై వెంటనే స్పందించాలని బొబ్బిలి మున్సిపల్ కమీసనర్ రామలక్ష్మి ఆదేశించారు. నేడు జిల్లా కలెక్టర్ ఆదేశాలలో ప్రతీ గురువారం వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈమెతో టౌన్ ప్లానింగ్ అధికార్లులు, ఇంజనీరింగ్ అధికారులు ఇంటింటికివెల్లి ప్రజలను సమస్యలు అడిగితెలుసు కొన్నారు. దీనితో వార్డులో ఉన్న సమస్యలు పరిస్కరించడానికి వెంటవెంటనే చర్యలు తీసుకోనున్నా మన్నారు. అనంతం వార్డులో ఉన్న అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించారు. పిల్లకు ఇచ్చే ఆహార్ని పరిశీలించారు. చాకలివీదినందు కవాటర్‌ప్లేడిస్ట్రిభ్యూషన్‌లేనందున కుళాయిలు వచ్చిపపుడు నీరు సక్రమంగా రాలేదని తెలియజేసారు. చాకలి వాధి వద్ద మురుగునీరు నిలిచిపోయిందని వాటిని పరిస్కరించాలన్నారు. వీరితో వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

## అర్తమూరులో అలుముకున్న విషాదం



**గరివిడి, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

అఫైన్షియా పార్మ కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో మండలంలోని అర్తమూరు గ్రామానికి చెందిన మహంతి నారాయణరావు మృతి చెందడంతో ఆ కుటుంబంలో రోదనలు మిన్నునంటాయి. గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. తన కనన బిడ్డ మృతితో ఓపక్క తల్లిదండ్రులు రోదనలు మరో పక్క తన భర్త మృతితో భార్య గుండెలవిసేలా కన్నీరుమున్నీరుతో ఆ గ్రామంలో వషాదచాయలు అలముకున్నాయి. చేతికి అందివచ్చిన కొడుకు కర్మాగార ప్రమాదంలో అసువులు బాయడంతో ఆ కుటుంబం దిక్కులేనిదైంది. కూలిప ని చేసి కొడుకుని చదివించిన తల్లిదండ్రులు కన్న కొడుకు మృతితో కన్నీరుమున్నీరు అవుతున్నారు. కొడుకు ఉన్నతోద్యోగంతో తమ బతుకులు మారుతాయని తలిచిన ఆ తల్లిదండ్రులకు పుత్ర శోకం మిగలడంతో వారు గుండెలవసేలా విలపిస్తున్నారు. మృతుడు నారాయణరావుకి భార్య స్వాతి, నాలుగేళ్ళ కుమారుడు ఉన్నారు. తన భర్త మృతితో భార్య స్వాతి విలపిస్తున్న తీరు అక్కడి వారిని కంట తడి పెట్టిస్తుంద.ఇ తన చినానరి కొడుకు తండ్రి కోసం బేల చూపులు చూస్తూ దిక్కులు పిక్కటిల్లే విధంగా విలపిస్తున్నా తీరు స్థానికులను కలచి వేసింది.కృషి పట్టుదల దృఢ దీక్షతో విద్యాబ్యాసం చేసిన నారాయణరావు డబుల్ ఎమ్మెస్సీ చేసి పార్మ కంపెనీలో మేనేజర్గఆ ఉద్యోగం పొంది తన కన్నవారికి తన కుటుంబానికి ఉన్నతంగా చూసుకునే సమయంలో ఒక్కసారిగా జరిగిన విపత్తు నారాయణరావుని మృత్యు కుహరంలోకి తీసుకెళ్ళడం బాధాకరం.

## దారి దోపిడీ దొంగలు హల్‌చల్





**చీపురుపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

చీపురుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చీపురుపల్లి రాజాం ప్రాంతాల మధ్య దారి దోపిడీ దొంగలు వరుస దొంగతనాలతో హల్‌చల్ చేస్తున్నారు. దీంతో చీపురుపల్లి, రాజాం ప్రాంతాల మధ్య చీకటి పడిన తరువాత ప్రయాణాలు సాగించడానికి ప్రయాణీకులు బెంబేలెత్తి పోతున్నారు. తాజాగా గత రాత్రి జరిగిన సంఘటన ప్రజలను మరింత భయాందోళనలకు గురి చేస్తోంది. గత రాత్రి ఈ రహదారిలో దొంగలు ప్రయాణికుల కళ్ళల్లో కారం కొట్టడమే కాకుండా కాల్పులకు తెగబడ్డారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాజాంలో నివాసం ఉంటున్న దిల్బర్ హుస్సేన్, నజీర్ అనే వ్యక్తులు బంగారం షాపుల్లో వర్కర్లుగా పని చేస్తున్నారు. బుధవారం రాత్రి పని ముగించుకుని విజయనగరం నుంచి రాజాం వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా చీపురుపల్లి సర్కిల్ పరిధిలో గల గరివిడి మండలం కాపుశంభాం, అప్పన్నవలస ప్రాంతాల మధ్య గుర్తు తెలియని దుండగులు వారిపై దాడికి తెగబడ్డారు. దాడిలో భాగంగా దుండగులు పథకం ప్రకారం ముందుగా బాధితులు కళ్లల్లో కారం కొట్టారు. అనంతరం ఇనుప రాడ్లతో దాడి చేయడంతో పాటు తుపాకీతో కాల్పులు జరిపి వారి వద్ద ఉన్న నగదు, సెల్‌ఫోన్లు కూడా లాక్కున్నారు. దాడి జరుగుతున్న సమయంలో బాదితుడు దిల్వర్ హుస్సేన్ తన వద్ద ఉన్న 50 గ్రాముల బంగారాన్ని రోడ్డు పక్కనే ఉన్న పొదల్లోకి విసిరేసి పరుగులు తీసి ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న గరివిడి ఎస్.ఐ తన సిబ్బందితో పాటు, రాజాం సర్కిల్ పోలీసులను అప్రమత్తం చేసినప్పటికీ దుండగులు తప్పించుకున్నారు. గాయాలైన బాదితులను రాజాం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి దృష్టికి అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు




**పార్వతీపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

జిల్లా ఆసుపత్రులలో పని చేస్తున్న పారిశుద్ధ్యం, భద్రతా, చెద పురగుల నివారణ కార్మికులను సూపర్‌వైజర్ జీతాలు ప్రతీ నెలా చెల్లించేటట్లు చేయాలని జిల్లా పర్యటనకు వస్తునన రాష్ట్ర వైద్య ఆరోగ్యశృాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కోరుతున్నామని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆసుపత్రుల్లో మొత్తం కలిపి 122 మంది కార్మికులు ఉన్నారని వీరు టివిడి, స్కాట్లాండ్ గ్రూపు ఏజెనీసలో పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య సంస్థలలో ఈ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీఎల అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని మూడు నెలలుకు ఒకసారి జీతాలు చెల్లింపులు, పిఎఫ్ బకాయి, దోపిడీలు ఈఎస్‌ఐ కార్డులు అందజేయకపోవడం ఇలా కార్మికులు శ్రమను దోపిడి చేస్తున్నారన్నారు. ఆసుపత్రిలోని వర్కర్లు ఆసుపత్రులను పరిశుభ్రంగా ఉంచుతూ రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నారని కానీ వారికి జీతాలు సకాలంలో సక్రమంగా ఇవ్వకపోవడం వల్ల ఆ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంఉలుకు గురవుతున్నారన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వారి ఇబ్బందులను తొలగించాలని మంత్రిని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేస్తున్న మంత్రి ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులకు ప్రతి నెల జీతాలు చెల్లించేటట్లు చూడాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## నేడు చందులూరు గ్రామసభలో పాల్గొననున్న జెడ్పీ చైర్మన్

**లక్కవరపుకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

మండలంలోని చందులూరు గ్రామ పంచాయతీలో శుక్రవారం జరిగే గ్రామ సభలో జడీప చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొనున్నారని ఎంపిపి గేదెల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని వైసిపి సర్పంచ్‌లు వార్డు మెంబర్లు ఎంపిటిసిలు ఇతర ముఖ్య నాయకులతో సమావేశం హాజరవుతారు. కాబట్టి అందరూ చందులూరుకు తరలిరావాలని ఎంపిపి పిలుపునిచ్చారు.

## ఘనంగా చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు



**విజయనగరం, ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి :**

అఖిల భారత చిరంజీవి యువ వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు పిలుపు మేరకు విజయనగరం పట్టణంలో మెగా సోల్జర్స్, చిరంజీవి యువత ఆధ్వర్యంలో జరుగుతున్న పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం పట్టణంలో ఉన్న హోటల్ జిఎఆస్ ఇంటర్నేషనల్‌లో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు పాల్గొని అభిమానులు సమక్షంలో కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో సినీరంగంలో ఎన్నో విజయాలను అందుకున్నారని కొనియాడారు. ఎన్నో ఆద్భుత పాత్రలు పోషించి ఆయన వెండితెర ఆణిముత్యమని, తరాలు మారినా చెక్కు చెదరని ప్రేక్షకాభిమానం ఆయన సొంతమని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ప్రతి యేటా ఇలానే అనేక సేవా కార్యక్రమాలు చేసి చిరంజీవి పట్ల తమ అభిమానాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెగా సోల్జర్స్ చిరంజీవి యువత ప్రతినిధులు గవర శంకరరావు, రేవళ్ళ పైడినాయుడు, పిడుగు సతీష్, మేడేపల్లి పవన్, బార్గవ్, అభిలాష్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



**బొబ్బిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

బొబ్బిలి కంచరవీదికి చెందిన పిల్లేన దుర్గాప్రసాద్ (17) విద్యుత్ షాకుతో మరణించాడు. గురువారం ఉదయం తన ఇంటిలో ఉన్నబాత్‌రూం ఇనుపరాడ్‌కు చెయ్య అనించగా విద్యుత్ షాక్ తగలడంతో కేకలు వేసాడు. అక్కడున్న తండ్రి విద్యుత్ నిలుపుదలచేసి దుర్గారావును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. వైద్యం చేసుండగా మరణించాడని సిఐ కె.సతీస్‌కుమార్ కేసు పమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. శవపంచినామచేసి బందువులకు అప్ప చెప్పారు. ఈ విషయం తెలుకొన్న ఎమ్మెల్యే ఆసుత్రికి వచ్చి పరామర్షించారు. బొబ్బిలి మండలం గిరిజన గ్రామం విజయపురిలో పురుగులు మందు సేవించి విహాహిత మృతిచెందిందని పోలీసుతెలియజేసారు. భార్య భర్తలు గొడవలతొ వివాహిత పురుగులు మందు సేవించిందని తెలియజేసారు. దీనిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఆక్రమణలు అడ్డుకోరా..? ప్రజలను ఆదుకోరా..?



**రామభద్రపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

మండల పరిధిలో జాతీయ రహదారి వెండి అక్రమణలను రెవెన్యూ, రహదారుల భవనాలశాఖ, జాతీయ రహదారుల శాఖలు చూసి చూడనట్లు వ్యవహరించడంతో దురాక్రమణల పర్వం కొనసాగుతోంది. మండల పరిధిలోని అటు పారాది బ్రిడ్డి వద్ద నుంచి ఇటు చౌదంతివలస జంక్షన్ వరకు ఇరువైపులా దురాక్రమణలు కొనసాగుతు న్నాయి. రెవెన్యూ శాఖను ప్రసన్నం చేసుకుంటే ఎంతటి అక్రమణ అయినా ఫర్వాలేదు బతుకు తెరువు కోసం కొందరు అక్రమిస్తే, డబ్బున్నోడు యథేచ్ఛగా జాతీయ రహదారిపై కట్టడాలు, షాపులు నిర్మించి అద్దెకివ్వడం, రేటు పలికితే అమ్మేయడం చాలా సులభతరమైపోయింద.ఇ ఆర్.అండ్.బి శాఖ తమ రహదారుల వెడల్పు అయినప్పుడే పట్టించుకోవడం, రెవెన్యూ వారు కింద నుంచి మీద వరకు కాసుల వర్షం కురిపిస్తే చాలు స్మశానానికి కూడా పట్టాలు మంజూరు చేసేసి చేతులు దులపేసు కుంటున్నారు. కొట్టక్కి, తారాపురం, కొండకెంగువ, ఎస్.సీతారాంపురం, రొంపల్లి రెవెన్యూలో ఇరు పార్టీకలు రెవెన్యూశాఖ సమ న్యాయం చేస్తూ మత రెవెన్యూ లోటు లేకుండా చూసుకుంటున్నారు. మద్య మద్యలో ప్రజా సంఘాలు అక్రోశం వెళ్లగక్కుతూ తమ రెవెన్యూ ఉనికిని కాపడుకోవడం జరుగుతుంది. ఈ మండలంలో ఒక కొత్త పార్టీ ఈ మద్యన అక్రమణలపై ఫిర్యాదు చేస్తున్నారు. కానీ వారు కూడా తమకు అనుకూలంగా ఉనన వారి జోలిక వెళ్లడం లేదు ఇక బూసాయివలస ముచ్చర్లవలస, కోట శిర్లాం వంటి రగామాల్లో చెరువులను అక్రమించడం, అమ్మేయడం షరా మామూలే. ఎన్ని ఫిర్యాదుల చేసినా అనేక గ్రామాల్లో పేదలను ఇబ్బందులు పడుతునన రెవెన్యూ అధికారులు ఈ గ్రామాల్లో చర్యలు తీసుకోక పోవడానికి కారణాలు ఏమిటతో ఇట్టే అవగతమవుతుంది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## ప్రమాద ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి



**విజయనగరం, ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి :**

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనా ప్రాంతాన్ని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ సందర్శించారు. ఘటనపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరిహారం ప్రకటించిందని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి కూడా పరిహారం ఇవ్వడంతో పాటు బాధితులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి కొండపల్లి చెప్పారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ఉన్నత స్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేశారని, భవిష్యత్‌లో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని మంత్రి తెలిపారు.

## డిపిఆర్ఓ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్



**విజయనగరం, ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి వారి నూతన కార్యాలయాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గురువారం ప్రారంభిం చారు. ఇప్పటి వరకు కలెక్టరేట్ మేడపై ఉన్న డిపిఆర్ఓ కార్యాలయం కింద అంతస్తులోని పాత ట్రెజరీ కార్యాలయం వద్దకు మార్పు చేశారు. ఆధునీకరించిన ఈ భవనాలను జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్, ఎస్ సేతుమాధవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖాధికారి డి.రమేష్ మాట్లాడుతూ అన్ని వసతులతో అందరికీ అందుబాటులో, సౌకర్యవంతంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో, తమ కార్యాలయాన్ని మేడపై నుంచి కిందికి మార్చామని చిరునామా మార్పును జిల్లా అధికారులు, పాత్రికేయులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి దేవీ ప్రసాద్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

### ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో

## మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహనా ర్యాలీ



**విజయనగరం, ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి :**

ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవిఎస్) ఆధ్వర్యంలో Leave Drugs-Save Lives అనే నినాదంతో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించేందుకు మయూరి జంక్షన్ నుండి బాలాజీ జంక్షన్ వరకు అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై యువత అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమాజం శాంతి, అభివృద్ధికి మాదకద్రవ్యాల నుండి విముక్తి చాలా అవసరమన్నారు. ఈ అవగాహన ర్యాలీలో జనసేన నాయకులు గురానయ అయ్యలు తదితరులు పాల్గొన్నారు.


## తగినంత ఇసుక సిద్ధం : కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం, ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా అవసరాలకు తగినంత ఇసుక సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందల్ చెప్పారు. ఇసుక కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఇరువురూ మాట్లాడుతూ సుమారు 50,330 మెట్రిక్ టన్నుల ఇసుక ప్రస్తుతం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జులై 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని ప్రారంభించామని చెప్పారు. కన్వేయన్స్ ఛార్జీల కింద మెట్రిక్ టన్నుకు 605 రూపాయలు చొప్పున వసూలు చేయాలని జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ణయించిదని తెలిపారు. మరో వారం రోజుల్లో వంగర మండలం కొండ చాకరాపల్లి వద్ద సువర్ణముఖిలో ఇసుక పూడికలను తొలగిస్తామని, అనంతరం అక్కడ లభించే 75 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను డెంకాడ, కొత్తవలస పాయింట్లకు తరలిస్తామని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాకు కూడా బొబ్బిలి నుంచే ఇసుకను సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇసుకను తరలించే వాహనాలను ముందుగానే తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న ఇసుకను ఇతర జిల్లాలకు పంపడం లేదని పేర్కొన్నారు. శుక్రవారం నుంచి ప్రతీ స్టాక్ పాయింట్ వద్దా చెక్ పోస్టలను ఏర్పాటు చేస్తున్నామని, అనధికారికంగా ఇసుకను తరలించినా అధిక లోడ్‌తో ప్రయాణించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జేసీ సేతు మాధవన్ కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## కుడి కాలువ వద్ద ఆర్ అండ్ బి రహదారికి భారీ గండి



**గరుగుబిల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

మండలంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పార్వతీపురం, శ్రీకాకుళం ప్రదాన రహదారి పరిధిలోని తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రదాన కాలువ వద్ద ఆర.అంబ్.డి రహదారికి బారి గండి పడింది. కుడి ప్రదాన కాలువ వద్ద ఆర్.అండ్.బి రమదారికి గండి పడిన విషయం తెలుసుకున్న ఆర్అండ్‌బి శాఖాధికారులు యుద్ధ ప్రాతిపదికన గండిని పూడ్చేందుకు చర్యలు చేపట్టారు. అదే విధంగా పార్వతీపురం, శ్రీకాకుళం ప్రదాన రహదారి పరిదిలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉండేలా మెండల పోలీసులు, రెవెన్యూ శాఖాధికారులు తగు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం, తాత్కాలికంగా గండిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని మండల ఆర్.అండ్,బి జెఈ పెద్దింటి ప్రమీల తెలిపారు. కుడి ప్రదాన కాలువ సమీపంలో వర్షం నీరు వెళ్ళేందుకు వీలుగా ఇరువైపులా పక్కా కాలువలు నిర్మించాల్సి ఉంది. అఇతే అప్పట్లో రహదారి నిర్మాణం చేపట్టన సమంయలో వర్షం నీరు కుడి ప్రదాన కాలువలోకి వెళ్ళేందుకు వీలుగా పక్కా కాలువలు నిర్మాణం చేపట్టకపోవడంతో ఎప్పటికప్పుడు ఇబ్బందులు ఎదురవుతన్నాఇ. అదేవిధంగా ఏ మాత్రం వర్షం కురిసినా వర్షం నీరు రహదారిపై నిల్వ ఉండటంతో తరచూ రహదారి మరమ్మతలుకు గురవుతంది. దీంతో రహదారి మీదుగా ప్రయాణించే వాన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అఇనప్పటికీ ఇటు సంబందిత అధికారులు, అటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు పట్టించుకుని ఉల్లిభద్ర కుడి రపదాన కాలువ సమీపంలో రహదారికి ఇరువైపులా కాలువలు నిర్మాణం చేపట్టి గత కొద్ది సంవత్సరాలు నుంచి పరిష్కారం కాని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**గజపతినగరం, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న వివిధ అద్యాపక పోస్టులను అతిది అద్యాపకులతో భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ గురవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్, బోటనీ, హిస్టరీ, పాలిటికల్ సైన్స్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్థులతో కూడిన దరఖాస్తులను కళాశాలకు ఈ నెల 28వ తే లోపు పంపాలని కోరారు.

## మైనర్లుకు వాహనాలు అప్పగిస్తే చర్యలు : సీఐ



ఇచ్ఛాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త : మైనర్లుకు వాహనాలు నడిపేందుకు అప్పగిస్తే యజమానులపై చర్యలు తీసుకుంటామని సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. హెల్మెట్ లేని వారికి, ట్రిబుల్ రైడింగ్ చేసిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే రూరల్ ఎస్సై లక్ష్మణరావు ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నూతన క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, బాలికలు, మహిళలపై వేధింపుల గురించి వివరించారు.

## తమ్మినేని బోగస్ బాగోతంపై విచారణ

### - నకిలీ డిగ్రీ సర్టిఫికేట్‌తో లా కోర్సులో చేరారని ఆరోపణలు



ఆముదాలవలస, ఆగస్టు 22 ప్రభాతవార్త : మాజీ స్పీకర్, వైకాపా నేత తమ్మినేని సీతారాం విద్యార్హత వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. డిగ్రీ చేయకుండానే బోగస్ సర్టిఫికేట్‌తో న్యాయ కళాశాలలో మూడేళ్ల లా కోర్సులో చేరినట్లు తమ్మినేనిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై గతంలోనే ఫిర్యాదు చేసినా అప్పటి వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, జిల్లా తూర్పు కాపు సాధికార కమిటీ కన్వీనర్ పల్లి సురేష్ విమర్శించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తమ్మినేని బోగస్ సర్టిఫికేట్ ఉదంతంపై విచారణ జరిపించాలని స్వయంగా రాష్ట్రపతి కార్యాలయం సూచించినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వం మారినందున మరోసారి ఈ ఉదంతాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. తమ లేఖతో పాటు జత చేసిన రాష్ట్రపతి లేఖ, ఓపెన్ వర్శిటీ ఇచ్చిన వివరాలను పూర్తిగా పరిశీలించి తమ్మినేని బోగస్ సర్టిఫికేట్ బాగోతంపై సీఐడీ విచారణకు ఆదేశించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌కు ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. నకిలీ బాగోతానికి పాల్పడిన తమ్మినేని సీతారాంపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కూన రవికుమార్, పల్లి సురేష్ సిఎస్‌కు విన్నవించారు.

## బాధితులకు ప్రభుత్వం ఆదుకుంటుంది : డీటీ దువ్వాడ



ఆముదాలవలస, ఆగస్టు 22 ప్రభాతవార్త : ప్రభుత్వ పరంగా బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని డిప్యూటీ తహాశీల్దార్ అమర్నాధ్ తెలిపారు. అనకాపల్లి అచ్చుతాపురం ఘటనలో జిల్లాకు చెందిన ఇద్దరు మృతి చెందడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విశాఖ కేజీహెచ్‌లో బాధితులు ఆముదాలవలస మండలం వంజంగి గ్రామానికి చెందిన పైడి రాజశేఖర్ మృతి చెందడంతో కేజీహెచ్‌లో మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు. పోస్టుమార్టం నిమిత్తం రాజశేఖర్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. దీనిపై పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపుతానని దారి ఖర్చులు నిమిత్తం రూ.10వేలు రూపాయలు బాధిత కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వీఆర్వో రామారావు ఉన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా పిండం

అరసవిల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త : ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్‌ని జీ తెలుగు ఇక నుంచి ఆదిఆరం కూడా ప్రసారం చేస్తుందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ ఆగస్టు 25 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయని, చిరంజీవి లక్ష్మీ సౌభాత్యవతి, మా అన్నయ్య, నిండు నూరేళ్ల సావాసం, మేఘ సందేశం, పడమటి సంధ్యారాగం, త్రినయని సీరియల్స్ ఇక నుంచి ఆదివారంకూడా తమ అభిమానులను అలరిస్తాయన్నారు. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాయంత్రం 6 గంటలకు, మా అన్నయ్య 6.30 గంటలకు, నిండు నూరేళ్ల సావాసం రాత్రి 7 గంటలకు, మేఘ సందేశం 7.30 గంటలకు, పడమటి సంధ్యారాగం 8 గంటలకు, త్రినయని 8.30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ట్రీట్‌తో పాటు ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్లాక్‌బస్టర్ హిట్ పిండం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌ను కూడా అందిస్తోందని థియేటర్స్‌లో విపరీతమైన రెస్పాన్స్ తెచ్చుకున్న ఈ సినిమా ఆకట్టుకునే కథ, కథనం, అద్భుతమైన తారాగణంతో బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు వస్తోందన్నారు.

## రాజీ మార్గమే రాచమార్గం.. జూనియర్ సివిల్ జడ్జి



కోటబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త : కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే సమయంతో పాటు వ్యయం ఆదా అవుతుందని రాజీమార్గమే రాచమార్గమని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్ ప్రసన్నలత అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కోర్టులో న్యాయవాద సంఘ సభ్యులు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌లతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 14న జరగబోయే జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులను గుర్తించి ముందుగానే వాటిని కోర్టుకు తెలియజేస్తే వారితో చర్చలు జరిపి రాజీమార్గం ద్వారా పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. అదే విధంగా బుధవారం నుంచి ప్రి లోక్‌అదాలత్‌లు నిర్వహిస్తున్నామని పార్టీలు వచ్చినప్పుడు అప్పుడే కేసుల్లో రాజీ పత్రాలు రాయించి వారితో చర్చలు జరిపి రాజీ చేస్తామని, దీని వల్ల అందరి పార్టీలకి కూడా సమయం, వ్యయం కలిసొస్తాయని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎస్.తిరుపతి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, న్యాయవాదులు పంచిరెడ్డి అర్జున్‌రావు, వెలమల అప్పలనాయుడు, కె.మన్మధరావు, వై.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## నీమాస్త్రం తయారీ విధానం.. ఉపయోగాలపై అవగాహన



కొత్తూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త : కొత్తూరు మండలం కర్లెమ్మ గ్రామంలో ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, డివిజన్ మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నీమాస్త్రం తయారీ, ఉపయోగాలు గురించి గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం సీజన్‌కి అనుగుణంగా నిల్వ ఉండే కషాయాలు నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం అలానే గ్రోత్ ప్రమోటర్ ద్రవ జీవామృతం, పంచగవ్య వంటి ద్రావణాలు కూడా రైతులకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ తెలియజేశారు. ఈ నీమాస్త్రం వలన చిన్న చిన్న లార్వ దశలో ఉన్న కాయ, కాండం తొలిచే పరుగు నివారణ అవుతుందన్నారు. ఈ కషాయం తయారీకి ఎటువంటి ఖర్చు ఉండదన్నారు. కావున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ ఎంటి సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పి రమణమ్మ, మాధవి, కోటేశ్వరి, స్వాతి, రైతులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో కంటి పరీక్షలు



సంతబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త : జాతీయ అంధత్వ మరియు దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో సంతబొమ్మాళి మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో 215 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్‌కె దాస్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న 16 మందిని గుర్తించి ఉచిత కళ్లాద్దాలను సిఫార్సు చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.కృష్ణ, ఆరోగ్య విస్తరణాధికారి కె.శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్త డి.లోకేశ్వరి, ఆశ కార్యకర్త బి.అపోజమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సజావుగా మండల సర్వసభ్య సమావేశం



సంతబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం సజావుగా జరిగింది. గడచిన ఐదారు సమావేశాలకు ఈ సమావేశం భిన్నంగా జరిగింది. గత సమావేశాలకు సభ్యులు కాని వారు హాజరై హవా చెలాయించేవారు. కానీ ఈ రోజు సమావేశంలో కేవలం సభ్యులు మాత్రమే హాజరు కావడం విశేషం. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశానికి కీలకమైన ముఖ్య శాఖలకు సంబంధించిన ముఖ్య అధికారులు రాకపోవడంతో ఆ శాఖకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు. ఇరిగేషన్ శాఖపై సభ్యులు లేవనెత్తే అంశాలపై పూర్తిస్థాయిలో సమాధానం రాలేదు. వైద్య ఆరోగ్య శాఖ తరపున డీజీపురం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో నాలుగు పిహెచ్‌సిలలో ఆరు నెలలకు సరిపడా పాముకాటుకు, కుక్కకాటుకు టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రెవెన్యూశాఖపై జరిగిన చర్చలో తహాశీల్దార్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఓటర్ నమోదుకు ఇంటింటా సర్వే చేస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీ భవనాలకు స్థలాలు చూపిస్తే నూతన భవనాలు మంజూరు చేస్తున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. గ్రామీణ ఉపాధిహామీ పథకంపై జరిగిన చర్చలో సంతబొమ్మాళిలో దాదాపు 200 వరకు వైసీపీ కార్యకర్తలు జాబ్‌కార్డులు ఎందుకు తొలగించారని సర్పంచ్ లక్ష్మి ఏపీఓను నిలదీశారు. దీనిపై ఏపీఓ సమాధానమిస్తూ జాబ్‌కార్డులు తొలగించే అధికారం మా పరిధిలో లేదని ఇది ఎలా జరిగిందో పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయశాఖపై జరిగిన చర్చలో ఎరువులు, డీఏపీలు అందుబాటులో లేవని నిలదీశారు. దీనిపై వ్యవసాయాధికారి సురేష్ సమాధానం ఇస్తూ మూడు రోజుల్లో పై అధికారులతో మాట్లాడి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విద్యాశాఖపై జరిగిన చర్చలో ఎంఈఓ చిన్నవాడు మాట్లాడుతూ బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని కోరారు. అటవీశాఖపై జరిగిన చర్చలో జర్జంగి వద్ద ఏర్పాటు చేసిన నర్సరీలో అన్ని రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీడీఓ ప్రేమలీల, వైస్ ఎంపీపీలు తులసమ్మ, చింతామణి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లుపడ రహదారిపై భారీ వాహనాల రాకపోకలు నిషేదం



ఇచ్ఛాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త : బెల్లుపడ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను నిషేదించాలని బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే అశోక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రహదారిపై కుంగిపోతున్న ప్రాంతంలో గండ్లు పూడ్చాలని, పాత జాతీయ రహదారిపై బహుదా వంతెన నిర్మాణం చేపట్టాలని, రత్తకన్న ఎల్ సి గేటు వద్ద అండర్ పాసెజ్, ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. టీటీడీ కళ్యాణ మండపం చేపట్టాలని కోరారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందికి రమణయ్యరెడ్డి, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, అనపాన బైరాగిరెడ్డి, గిన్ని సీతయ్యరెడ్డి, ఎస్ఎల్ నారాయణ, అల్లాడ నారాయణ, ప్రహల్లాద్‌రెడ్డి, దేవరాజురెడ్డి, గోవిందు, రంగారావు, రాంబాబు, సోమశేఖర్‌రెడ్డి, ఎన్‌సి సాహు పాల్గొన్నారు.

## బంగారు వర్తకులపై గుర్తు తెలియని దుండగులు దాడి



రాజాం, ఆగస్టు 22 ప్రభాతవార్త : రాజాం పట్టణానికి చెందిన బంగారు వర్తకులపై బుధవారం అర్ధరాత్రి సమయంలో విజయ నగరం నుంచి రాజాం వస్తుండగా గరివిడి మండలం అప్పన్నవలస గ్రామ సమీపంలో దుండుగులు కాపు కాసి మూకుమ్మడిగా బంగారు వర్తకుల కళ్లల్లో కారం చల్లి తమ వద్దనున్న సెల్‌ఫోన్లు, నగదు లాక్కుని దుండగులు తమ వద్దనున్న తుపాకి సహాయంతో కాల్పులు జరిపి దాడికి పాల్పడి గాయ పరిచారు. బంగారు వర్తకులు తెలివిగా తమ వద్దనున్న బంగారాన్ని తుప్పట్లో పడవేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయాలపాలైన వారిని రాజాం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక సీఐ అశోక్‌కుమార్‌ని వివరణ కోరగా దాడికి పాల్పడిన వారిని క్రైమ్ సిబ్బందితో గాలించి పట్టుకుని అరెస్ట్ చేస్తామని తెలిపారు.

## ఆక్రమణ తొలగించిన రోడ్డుకు శంకుస్థాపన

### ఆఘమేఘాలపైన మొదలైన పనులు



కాశీబుగ్గ, ఆగస్టు 22 ప్రభాతవార్త : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ యూనియన్ బ్యాంక్ రోడ్‌లో ఆక్రమించిన రోడ్డు నిర్మాణానికి అధికారులు, నాయకులు నడుం బిగించారు. ఈ స్థలంపై 2005 నుంచి కేసు పలాస కోర్టులో ఉండగా 2024లో కేసును మున్సిపాలిటీకు అనుకూలంగా అక్రమంగా ఉన్న కట్టడాలను వెను వెంటనే తొలగించారు. దీంతో ప్రత్యర్థులు పై కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తీసుకుని వస్తే ఇబ్బంది జరిగే అవకాశం ఉండడంతో వెంటనే ఎవరు కూడా ఆ స్థలాన్ని ఆక్రమించకుండా ఆ స్థలంలో రోడ్డు వేయడానికి పనులు ప్రారంభించారు. పలాస ప్రజల చిరకాల కోరిక గాంధీనగర్ రోడ్డును పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, వార్డు కౌన్సిలర్ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా పూర్తి కానిది ఈనాటికి పూర్తి కావొస్తుంది. కోర్టులో కేసు గెలిచి ఈ సీసీ రోడ్డు శంకుస్థాపన చేయడంతో పాటు వెంటనే పనులను ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త : సినీనటులు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. హాస్పిటల్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అలీంఖాన్, తిప్పన జనార్ధనరెడ్డి, అజ్జు, కుమార్, దట్టి శ్రీను, అజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చంపేట సచివాలయం కుక్కలకు విశ్రాంతి నిలయం



రాజాం, ఆగస్టు 22 ప్రభాతవార్త : ప్రజలకు అన్ని సేవలను అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు కుక్కలకు విశ్రాంతి తీసుకునే నిలయాలుగా మారాయి. రాజాం పురపాలక సంఘం పరిధిలో ఉన్న బుచ్చంపేట సచివాలయంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో కుక్కలు లోపలికి వెళ్లి నిద్రపుచ్చుకుని విశ్రాంతి తీసుకున్నాయి. ఈ వ్యవహారంపై స్థానిక అధికారులు స్పందించి ఆయా సచివాలయం అధికారులపై చర్యలు తీసుకోవాలి.

## కోపరేటివ్ బ్యాంక్ షేర్ హోల్డర్ల పిల్లలకు ప్రోత్సాహకాలు



కాశీబుగ్గ, ఆగస్టు 23 ప్రభాతవార్త : కోపరేటివ్ బ్యాంక్ సంఘం బాధ్యతతో పని చేస్తోందని అందువల్లే షేర్ హోల్డర్ల పిల్లలకు ప్రోత్సహకాలు అందిస్తున్నామని ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ ఆదినారాయణశాస్త్రి అన్నారు. పలాస కోఆపరేటివ్ బ్యాంక్ శాఖ కార్యాలయంలో అత్యధిక మార్కులు సాధించిన షేర్ హోల్డర్ పిల్లలకు ప్రతిభ పురస్కారాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90% మార్కులు సాధించిన పదవ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ప్రతి ఏడాది అందజేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతిలో 8 మందికి ఇంటర్‌లో ముగ్గురికి చొప్పున 11 మందికి నగదు ప్రోత్సాహం ధృవపత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి.ఎల్.బి.ప్రసాద్ ప్రకాష్ సభ్యులు ఎన్.అప్పారావు, రవీంద్ర, కార్యాలయ సిబ్బంది రంజిత్‌కుమార్, దుర్గారావు, భరత్‌కుమార్, శివకృష్ణ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



### వ్యక్తిగత విబేధ స్థలానికి

## మున్సిపల్ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం తగదు

### - స్థల యజమాని ఆవేదన



ఆముదాలవలస, ఆగస్టు 22 ప్రభాతవార్త : పట్టణంలో గల 18వ వార్డు కొత్తవీధి మెయిన్‌రోడ్డుకు ఆనుకుని ఉన్న సుమారు సెంటు స్థలానికి కొందరు వ్యక్తులతో ఉన్న విభేదాలు కారణంగా ఈ స్థలంలో ఉన్న నిర్మానాలు నిలిచిపోవడంతో ఈ స్థలానికి స్థానిక మున్సిపాలిటీ యాజమాన్యం ఈ స్థలం తమది అంటూ హెచ్చరిక బోర్డు పెట్టడం తగదని ఈ స్థల యజమాని కూన చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తన నివాస ఇంటి సమీపంలో ఉన్న ఈ స్థలం గత ఏడేళ్ల క్రితం ఒక వ్యక్తివద్ద పక్కా డాక్యుమెంట్స్ ప్రాప్తికి ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చలానాలు చెల్లించి కొనుగోలు చేసుకున్నానని ఆయన తెలిపారు. 1996 నుంచి మూడు లింక్ డాక్యుమెంట్లు గల ఈ స్థలం సర్వే నెంబరు 71/9ఎ నివాసిత గ్రామ కంఠంగా ఉందన్నారు. ఈ స్థలం నాటి నుంచి నేటి వరకు నా స్వాధీన అనుభవం హక్కులతో ఉందని ఆయన వివరించారు. ఈ స్థలానికి సంబంధించిన కొందరు వ్యక్తులతో వ్యక్తిగత విభేదాలు కారణంగా లేనిపోని రిమార్కులు సృష్టిస్తూ తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారని చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇప్పటికే స్థానిక శాసనసభ్యులు దృష్టికి తీసుకు వెళ్లామని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఈ స్థలానికి సంబంధించిన మా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఈ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించాలని చక్రవర్తి కోరారు. లేని పక్షంలో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి ఉంటుందని చక్రవర్తి పేర్కొన్నారు.

## జనసైనికుల ఆధ్వర్యంలో మెగాస్టార్ జన్మదిన వేడుకలు



రాజాం, ఆగస్టు 22 ప్రభాతవార్త : మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా రాజాం నియోజకవర్గం జనసైనికులు ఎల్.వెంకటరమణ, కేవీ ప్రవీణ్, శ్రావణ్‌ల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మొగలి వలసలో ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించి అనంతరం మొక్కలు నాటారు. అనంతరం కొండపేటలో ఉన్న వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ, అలాగే రెండు సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నంనాయుడు, ఎర్రన్నాయుడు, వెంకట్, నారాయణరావు, శేఖర్, సీతారాం, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణకు సహకరించండి : తహాశీల్దార్



కోటబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త : మండలంలో ఆగస్టు 20 నుంచి 2025 జనవరి 25వ తేదీ వరకు నిర్వహించే ఓటర్ జాబితా సవరణకు అన్ని రాజకీయ పార్టీల నేతలు ప్రజలు సహకరించాలని స్థానిక తహాశీల్దార్ వి.అప్పలరాజు అన్నారు. గురువారం స్థానిక తహాశీల్దార్ వి.అప్పలరాజు అన్నారు. గురువారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఆయన అన్ని పార్టీల మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ఓలు ఇంటింటికి తిరుగుతారని, ఒకరి ఫోటో వద్ద ఇంకొకరి ఫోటో వంటివి సరిదిద్దుకోవాలని, అలాగే కొత్తగా చేర్పులు ఉన్నా చేర్పించుకోవాలని ఆయన సూచించారు. దీని కోసం నవంబర్ నెలలో 9, 10, 23, 24 తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆర్.మధు, టీడీపీ నుంచి లాడి శ్రీనివాస్, వైకాపా నుంచి సంపతిరావు హేమసుందరరాజు, బిజెపి నుంచి మెట్ట తిరుమల రావు, జనసేన నుంచి పల్లి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## డాక్టర్ ముత్యంకు జనజాగృతి ఘన నివాళి



కాశీబుగ్గ, ఆగస్టు 22 ప్రభాతవార్త : జన జాగృతి సాహితీ సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ కుమార్‌నాయక్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ విప్లవోద్యమ రచయిత, బహు గ్రంథకర్త, సామాజిక విమర్శకుడు, డాక్టర్ ముత్యంకు జనజాగృతి సమాఖ్య ఘన నివాళులు అర్పించింది. సమాఖ్య వ్యవస్థాపకులు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి తన కిత ద్వారా డాక్టర్ ముత్యంకు జిల్లాతో గల అనుబంధాన్ని తెలియజేశారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో జాగృతి పరిచే సంస్థలు నిత్యం మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జన జాగృతి అధ్యక్షులు కుమార్‌నాయక్, కోశాధికారి బాలకృష్ణ వర్మ కళాశాల లెక్చరర్ పి.మధు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు హెచ్.వై.దొర, కోశాధికారి ఎన్.అప్పారావు, లయన్ పి.వెంకటరావు, లయన్ కె.పి.రామన్న, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ డేటా ఎంట్రీ ఆపరేటర్ కొల్లకు చిరు సన్మానం



కొత్తూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎంఆర్‌సిల జిల్లా డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా కొల్ల ఈశ్వరరావు ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ పురస్కారం అందుకున్న సంగతి అందరికీ తెల్సిందే. ఈ మేరకు స్థానిక మండల విద్యాశాఖాధికారులు సిహెచ్.గోవింద, ఎన్.శ్రీనివాసరావులు ఎమ్మార్సీ సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్ కొల్ల రాజేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే విషయమై గురువారం మండల విద్యాశాఖ తరపున జిల్లా ఉత్తమ డేటా ఎంట్రీ ఆపరేటర్ కొల్ల రాజేష్‌కు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానం గావించారు. ఇదిలా ఉండగా కొత్తూరు ఎమ్మార్సీ డేటా ఎంట్రీ ఆపరేటర్ అయిన కొల్ల రాజేష్ ఇదివరకు 2012-13, 2021-22 ఏడాదిల్లో రెండు పర్యాయాలు జిల్లా ఉత్తమ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఎంపిక కావడం విశేషం. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఎంఈఓలు సిహెచ్ గోవింద, ఎన్.శ్రీనివాసరావులతో పాటు ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## దూర విద్యకు ఆగస్టు 30 వరకే లాస్ట్ డేట్..!



హిరమండలం, ఆగస్టు 22, ప్రభాత వార్త : మండలకేంద్రమైనహిర మండలం పెద్ద కోరాడలో ఉన్న శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్యకు పట్టాకు ఈనెల అనగా ఆగస్టు 30వ తేదీ వరకే ఆఖరి గడువు అని శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల కరస్పాండెబ్ రెడ్డి గోపాల్ రావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం హిరమండలంలోని శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాలకు మంజూరు అయి దాదాపు 4 సంత్సరాలు అయ్యిందని దూర విద్యా డిగ్రీ పట్టాలు పొందెందుకు ఇంకా ఆసక్తి కల మిగిలి ఉన్న అభ్యర్థులు పట్టాను పొందగల అభ్యర్థులు ఈ మంచి అవకాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని గోపాల్ రావు పిలుపునిచ్చారు. దూర విద్యాలో కోర్సులు బి ఎ, బికామ్, బికామ్ కంప్యూటర్స్, ఎమ్ఎ హిందీ, ఎమ్ఎ ఇంగ్లిష్, ఎమ్ఎ పొలిటికల్ సైన్స్, ఎమ్ఎ సోషయాలజీ, ఎమ్ఎ జర్నలిజం, హ్యూమన్ రోసార్స్, ఎమ్ ఎస్ డబల్యూ, బిఎల్ఐ ఎస్ సి, ఎమ్ఎల్ఐ ఎస్‌సి తదితరుకోర్సు లు కలవని మరిన్ని వివరాలకై కళాశాలలో సంప్రదించాలని ఫోన్‌లో కూడా 9441178791, 9010131698, 9491383098, సంప్రదించాలని తెలియజేశారు.

23-8pg10exHMNWJQE.qxd OK:23-8pg10exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1



## ఛాంపియన్ ట్రోఫీకి..
# టీమిండియాలో కీలక మార్పు
### జట్టులోకి ముగ్గురు ఆటగాళ్లు

**ఢిల్లీ:** టీమిండియాలో పలువురు ఆటగాళ్ల స్థానం ఎప్పుడూ పదిలంగానే ఉంటుంది. ఈ ప్లేయర్లు కచ్చితంగా ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక అవుతారు. అయితే మరికొందరు ఆటగాళ్లను ఎట్ట పరిస్థితుల్లో నైనా ఎంపిక చేయాల్సిన అవసరం తప్పనిసరి కానుంది. దీంతో జట్టులో కీలక మార్పులు చోటు చేసుకునేందుకు దారి దీస్తుంది. వచ్చే ఏడాది జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ జట్టు ఆడాల్సి ఉంది. ఇందుకు టీమిండియా సన్నాహాకానికి ఎక్కువ సమయం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లాండ్‌తో భారత్ కేవలం 3వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాల్సి ఉండగా, ఈ సిరీస్‌లో తన లోపాలు, బలహీనతలను మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీని గెలవాలంటే టీమిండియాకు బలమైన జట్టును ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టీమిండియాలో ముగ్గురు ప్లేయర్లను ఎంపిక చేయడం అత్యవసరం కానుందనే దిశగా టీమిండియా సెలక్టర్లు ఆలోచన చేస్తున్నారు. ఈ మగ్గురిలో యశస్వీ జైస్వాల్ ఒక్కనిగా ఉన్నాడు. టీ 20ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఓపెనర్లుగా ఉన్నారు. ఆ తర్వాత శ్రీలంక సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. అయితే



గిల్ కొంత కాలంగా పేలవ ఫామ్‌లో ఉన్నాడు. ఇటువంటి పరిస్థితిలో యశస్వీ జైస్వాల్‌కు ఛాంపియన్స్ ట్రోఫీలో ఓపెనింగ్‌అవకాశం ఇస్తేఅతను టీమిండియాకు చాలా విజయవంమవుతాడని నిరూపించవచ్చు. అలాగే రింకూ సింగ్‌కు ఇప్పటి వరకూ కేవలం 2 వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవాకాశం లభించింది. అయితే అతను ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైతే, అతను గొప్ప ప్రభావాన్ని చూపగలడు. చివరి స్థానంలో నిలిచి మ్యాచ్‌ను అత్యుత్తమంగా ముగించడంలో రింకూ సింగ్ నిపుణుడు. అవసరమైనప్పుడు ఇన్నింగ్స్‌ను హ్యాండిల్ చేయగల, మ్యాచ్‌ని కూడా ముగించగల ఆటగాళ్లు టీమిండియాకు అవసరం ఉందనే దిశగా సెలక్టర్లు భావిస్తున్నారు. మరొకరు టీమిండియా స్పిన్ బౌలర్ యజ్వేంద్ర చాహల్‌కు ఇకపై పెద్దగా ఆడే అవకాశం లేదు. అతను టీ 20 ప్రపంచ కప్‌కు ఎంపికైనప్పటికీ ఒక్క మ్యాచ్‌లోనూ ఆడ లేదు. ఇటువంటి పరిస్థితిలో, యజ్వేంద్ర చాహల్ ఖచ్చితంగా ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే టీమిండియాలో ఎంపిక కావాల్సి ఉంటుంది. అడు జట్టులో ప్రభావవంతంగా నిరూపించగల సత్తా, పోరాట పటిమ కలిగి ఉన్నాడు. చాహల్ వన్డేలలో అనేక చిరస్మరణీయ ప్రదర్శనలు ఇచ్చాడు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా తన ప్రభావాన్ని చూడగలడని అంచనా ఉంది.



## ఇంగ్లండ్‌కు టీమిండియా
# పర్యటన ఖరారు
### జూన్ 20 నుండి ఆగస్టు 4 వరకూ ఐదు టెస్ట్‌ల సిరీస్

**ఢిల్లీ:** భారత్ క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటన ఖారారైంది. వచ్చే ఏడాది జూన్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడేందుకు టీమిండియా ఇంగ్లాండ్‌కు వెళ్ల నుంది. తాజాగా దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డులు సంయుక్తంగా విడుదల చేశాయి. జూన్ 20-24 మధ్య ఇంగ్లాండ్‌లోని లీడ్స్‌కు సంబంధించిన హెడ్డింగ్లీలో జరగనున్న మొదటి టెస్టుతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ముగిసిన వెంటనే ఈ రెడ్ బాల్ సిరీస్ మొదలు కానుంది. ఈ సిరీస్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో భాగంగా జరగనుంది. భారత్ జట్టు ఇంగ్లాండ్ పర్యటన జూన్ 20వ తేదీన ప్రారంభమై అగస్టు 4వ తేదీతో ముగియనుంది. భారత్ ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ షెడ్యూల్ ప్రకారం 2025 జూన్ 20 నుండి 24వ తేదీ వరకూ 1వ టెస్ట్ లీడ్స్‌లోని హెడ్లింగ్లీలోనూ, రెండో టెస్టు జూలై 2 నుండి 6 వరకూ బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లోను, మూడో టెస్టు జూలై 10 నుండి 14 వరకూ లండన్‌లోని లార్డ్స్‌లోను, నాల్గవ టెస్ట్ 23 నుండి 27 వరకూ మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లోను, ఐదవ టెస్ట్ జూలై 31 నుండి అగస్టు 4వ తేదీ వరకూ లండన్‌లోని ది ఓవల్‌లో మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా చివరిగా టీమిండియా 2021లో టెస్టు సిరీస్ కోసం ఇంగ్లండ్‌లో పర్యటించింది. అయితే ఆ సిరీస్ 2-2తో డ్రాగా ముసింది. భారత్ శిబిరంలో కోవిడ్-19 వ్యాప్తి కారణంగా 4 టెస్టు మ్యాచ్ తర్వాత జరగాల్సిన సిరీస్‌ను నిలిపివేశారు. అప్పటికే భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఆ తర్వాత 2022లో జరిగిన చివరి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2గా డ్రా అయింది.

## ఓపెన్ వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్ ప్రిక్వార్టర్స్‌లో సతీష్




**ఢిల్లీ:** జపాన్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ నుండి సతీష్ కుమార్ కరుణాకరన్ ఒక్కడే మిగిలాడు. టోర్నీ రెండో రోజు బరిలోకి దిగిన భారత్ క్రీడాకారుల్లో సతీష్ మినహా మిగిలిన వారంతా ఓడిపోయారు. ప్రపంచ మూడో ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన అండెర్స్ ఆంటోన్‌సెన్‌తో జరిగిని తొలి రౌండ్ మ్యాచ్‌లో ప్రపంచ 47వ ర్యాంకర్ సతీష్ 6-1తో ఆధిక్యంలోకి వెళ్లాడు. ఈ దశలో ఆంటోన్‌సెన్ గాయం కారణంగా మ్యాచ్ నుండి వదొలగడంతో సతీష్‌ను విజేతగా ప్రకటించారు. ప్రిక్వార్టర్ ఫైనల్లో థాయ్‌లాండ్‌కు చెందిన కాంతాపోన్ వాంగ్‌చోయెన్‌తో సతీష్ తలపడనున్నాడు. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో కిరణ్ జార్జి 19-21, 14-21తో జపాన్‌కు చెందిన కాంటా సునెయామ చేతిలో ఓటమి పాలయ్యాడు. డెన్మార్క్‌కు చెందిన జెస్పెర్ టాఫ్ట్-అమెలీ మాగెలుండ్‌తో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో 1-3తో వెనుకబడిన దశలో భారత్‌కు చెందిన సిక్కి రెడ్డి-సుమీత్‌రెడ్డి జోడీ గాయం కారణంగా వైదొలగింది. ఇక మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన రుతుపర్ణా పాండా-శ్వేతాపర్ణా ద్వయం 8-21, 14-21తో డెన్మార్క్‌కు చెందిన జూలీ ఫిన్-మాయ్ సురో జోడీ చేతిలో పరాజయం పాలైంది.

# టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక దారుణ విఫలం
### ఇంగ్లండ్ బౌలర్ల ధాటికి నామమాత్రపు స్కోరుకే పరిమితం

**ఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనశ్రీలంక బ్యాటర్లు దారుంగా విపలమయ్యారు. మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడేదేందుకు శ్రీలంక ఇంగ్లండ్‌లో పర్యటిస్తోంది. ఈ నేపథ్యంలో ఓల్





ట్రాఫర్డ్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఈ టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 236 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ ధనుంజయ డిసిల్వ 84 బంతుల్లో 74 పరుగులు, 8 ఫోర్లు చేయగా, అరంగేట్రం బౌలర్ మిలన్ రత్నాయకే 135 బంతుల్లో 72 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో రాణించక పోయినట్లయితే శ్రీలంక ఈ పాటి స్కోర్ కూడా చేయలేకపోయేది. ఇక ఇంగ్లాండ్ బౌలర్లు మూకుమ్మడిగా విజృంభించి శ్రీలంకను దెబ్బకొట్టారు. క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్ తలో 3 వికెట్లు, గస్ అట్కిన్సన్ 2 వికెట్లు, మార్క్ వుడ్ ఒక వికెట్ పడగొట్టారు. లంక ఇన్నింగ్స్‌లో నిషన్ మధుష్క 16 బంతుల్లో 4 పరుగులు, కరుణరత్నే 18 బంతుల్లో 2 పరుగులు, కుసాల్ మెండీస్ 34 బంతుల్లో 24 పరుగులు, 4 ఫోర్లు, చండీమల్ 40 బంతుల్లో 17 పరుగులు, 2 ఫోర్లు, కమిందు మెండిస్ 25 బంతుల్లో 12 పరుగులు, ఒక ఫోరు, ప్రభాత్ జయసూర్య 20 బంతుల్లో 10 పరుగులు, ఒక ఫోర్లు, విశ్వ ఫెర్నాండో 62 బంతుల్లో 13 పరుగులు, 2 ఫోర్లకే ఔటయ్యారు. ఇక ఏంజెలో మాథ్యూస్ ఒక్క పరుగు కూడా చేయకుండానే వెనుదిరిగాడు. కాగా లంక ఆలౌట్ అయిన అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా 22 పరుగులు చేసింది. బెన్ డకెట్ 12 బంతుల్లో 13 పరుగులు, 2 ఫోర్లతోను, డేనియర్ లారెన్స్ 12 బంతుల్లో 9 పరుగులు, ఒక ఫోర్ చేసి క్రీజ్‌లో ఉన్నారు. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంగ్లాండ్ ఇంకా 214 పరుగులు వెనుకబడి ఉంది.

# రోహిత్, ద్రవిడ్‌లకు అత్యున్నత అవార్డులు



**ఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ హెచ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌లకు క్రికెట్‌కు సంబంధించిన అత్యున్నత అవార్డులు లభించాయి. ప్రతిష్టాత్మక సియెట్ రేటింగ్ అవార్డ్స్-2023-24లో రోహిత్‌కు మెన్స్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, రాహుల్ ద్రవిడ్‌కు లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు లభించాయి. రాత్రి జరిగిన అవార్డుల ఫంక్షన్‌లో ఈ అవార్డులు అదుకున్నారు. వీరితో పాటు మరికొందరు సియోట్ రేటింగ్ అవార్డులు అందుకున్నారు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, మెన్స్ వన్డే బ్యాటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, యశస్వి జైస్వాల్ మెన్స్ బెస్ట్ బ్యాటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ మెన్స్ టీ 20 బ్యాటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు అందుకున్నారు. బౌలర్ల విషానికి వస్తే జ్మమ్మద్ షమీ మెన్స్ వన్డే బౌలర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, రవిచంద్రన్ అశ్విన్ మెన్స్ టెస్ట్ బౌలర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, న్యూజిలాండ్ పేసర్ టీమ్ సౌధీ మెన్స్ టీ 20 బౌలర్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు స్వీకరించారు. అలాగే ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 కోల్‌కతా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపిన శ్రేయస్ అయ్యర్ ప్రత్యేక మెమెంటోను అందుకోగా, దేశవాళీ క్రికెట్‌కు సంబంధించి తమిళనాడు కెప్టెన్ ఆర్ సాయి కిషోర్‌కు డొమెస్టిక్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును దక్కించుకున్నారు. ఇక మహిళల క్రికెట్‌లో కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు ప్రత్యేక మెమెంటోను బహుకరించారు. వైస్ కెప్టెన్‌స్మృతి మంధన వుమెన్స్ ఇండియన్ బ్యాటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు గెలుచుకోగా, దీప్తి శర్మ వుమెన్స్ ఇండియన్ బౌలర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందుకుంది. షెఫాలీ వర్మను ప్రత్యేక మెమెంటోతో సత్కరించారు. వీరితో పాటు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జై షా ఎక్సెలెన్స్ ఇన్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ అవార్డు అందుకున్నాడు.



### అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ లీగ్ పోరు ప్రారంభం

**ఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) లీగ్ పోరు ప్రారంభమైంది. ఈ లీగ్ చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం వేదికగా ఈ టేబుల్ టెన్నిస్ లీగ్‌కు తెరలేచింది. గురువారం ప్రారంభమైన ఈ లీగ్ మొత్తం 17 రోజుల పాటు జరిగి, సెప్టెంబరు 7వ తేదీతో ముగియనున్నాయి. గత సీజనుకు భినన్నంగా ఈ సారి 8 జట్లు టైటిల్ కోసం పోరాడనున్నాయి. ఇందులో చెన్నై లయన్స్, అహ్మదాబాద్ ఎస్‌జీ పైపర్స్, దబాంగ్ ఢిల్లీ టీటీసీ, అథ్లెడ్ గోవా ఛాలెంజర్స్, జైపూర్ ప్యాట్రియాట్స్, పీబీజీ బెంగుళూరు స్మాషర్స్, పుణెరీ పల్టాన్, యూముంబా ఉన్నాయి. కాగా ఇప్పటి వరకూ కలిసికట్టుగా ఆడిన ప్లేయర్లు ఈ లీగ్‌లో ప్రత్యర్థులుగా తలపడుతున్నారు.

# వరల్డ్‌లోనే నం.1గా అమూల్ పాలు..



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** అమూల్‌కు ఇప్పటికే భారతదేశం అంతటా ఆధిపత్యం ఉంది. ఇప్పుడు ప్రపంచం కూడా అమూల్ పాలను అంగీకరించింది. దిగ్గజ డెయిరీ కంపెనీ అమూల్ ఆధిపత్యం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. బ్రాండ్ ఫైనాన్స్ నివేదికలో అమూల్ ఎఎప్లస్ రేటింగ్‌ను పొందింది. అంతేకాకుండా కంపెనీబ్రాండ్ విలువ కూడా 3.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. భారతదేశంలోచాలా మంది అమూల్ పాలనే ఎక్కువగా తీసుకుంటారు. అయితే ఇప్పుడు అమూల్ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే తనదైన ముద్ర వేసుకుంది. అమూల్‌కు ఇప్పటికే భారత దేశం అంతటా ఆధిపత్యం ఉంది. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా అమూల్ పాల ప్రాముఖ్యత విస్తరించింది. దిగ్గజ డెయిరీ కంపెనీ అమూల్ ఆధిపత్యం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. నిజానికి అమూల్ ఇప్పుడు ప్రపంచంలోనే బలమైన ఫుడ్ బ్రాండ్‌గా మారింది. ఇది బ్రాండ్ ఫైనాన్స్ నివేదికలో ఎఎప్లస్ రేటింగ్‌ను పొందింది. అంతేకాకుండా కంపెనీ బ్రాండ్ విలువ కూడా 3.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. గతేడాది జాబితాలో నంబర్ వన్‌గా నిలిచిన హెర్షేస్‌ను ఓడించి సరికొత్త హోదాను సాధించింది. అమూల్ చరిత్ర దాదాపు 70యేళ్ల నాటిది. బ్రాండ్ ఫైనాన్స్ గ్లోబల్ ఫుడ్ అండ్ డ్రింక్స్ రిపోర్ట్ 2024 ప్రకారం, అమూల్ ఇప్పుడు ప్రపంచంలోనే బలమైన ఫుడ్ బ్రాండ్‌గా మారింది. బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్‌లో దీని స్కోర్ 100కి 91గా ఉంది. అంతేకాకుండా కంపెనీ ఎఎప్లస్ రేటింగ్‌ను కూడా పొందింది. 2023 సంవత్సరంతో పోలిస్తే, అమూల్ బ్రాండ్ విలువ కూడా ఈ సంవత్సరం 11శాతం పెరిగి 3.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే బ్రాండ్ విలువకు కంపెనీ టర్నోవర్‌తో సంబంధం లేదు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో అమూల్ అమ్మకాలు 18.5శాతం పెరిగి రూ.72వేల కోట్లకు చేరుకున్నాయి. బ్రాండ్ ఫైనాన్స్ రిపోర్ట్‌లో, హెర్షేతో పాటుగా అమూల్‌కు ఎఎప్లస్ రేటింగ్ ఇచ్చారు. కానీ హెర్షే బ్రాండ్ విలువ 0.5శాతం క్షీణించి 3.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అందుకే ఈ యేడాది జాబితాలో రెండో స్థానంతో సంతృప్తి చెందాల్సి వచ్చింది.

# భారత్ జిడిపి వృద్ధి 6శాతం: ఇక్రా


**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారత్ జిడిపి వృద్ధి జూన్ 30తో ముగిసిన మూడు నెలల్లో 6శాతంగా ఉంటుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా గురువారం అంచనా వేసింది. ప్రభుత్వ మూలధన వ్యయం తగ్గడం, పట్టణ వినియోగదారుల విశ్వాసం కారణంగా ఈ అంచనాకు వచ్చినట్లు ఏజెన్సీ పేర్కొంది. మారినచ 31, 2024తో ముగిసిన మూడు నెలల కాలంలో భారత్ జిడిపి 7.8శాతంగా నమోదైంది. ఇక్రా భారత్ స్థూల విలువ జోడింపు వృద్ధిని జూన్ త్రైమాసికంలో 5.7శాతంగా అంచనా వేయగా, ఇది మార్చి కాలంలో 6.3శాతం నుంచి తగ్గడం విశేషం. పారిశ్రామిక రంగ వృద్ధి ఎఫ్‌వై24లో నాలుగో త్రైమాసికంలో 8.4శాతం నుంచి ఎఫ్‌వై25 మొదటి త్రైమాసికంలో 6.4శాతానికి తగ్గుతుందని అంచనా. సేవల రంగం విస్తరణ కూడా




మునుపటి త్రైమాసికంలో 6.7 నుంచి 6.5శాతానికి తగ్గుతుందని ఇక్రా తెలిపింది. అయితే రుతుపవనాలు సానుకూలంగా ఉండడం కారణంగా వ్యవసాయ రంగ వృద్ధిపై మాత్రం అంచనాలను పెంచింది. వ్యవసాయ వృద్ధి మునుపటి త్రైమాసికంలో 0.6శాతం నుంచి ఒకశాతానికి స్వల్పంగా పుంజుకోవచ్చని ఇక్రా పేర్కొంది. మొదటి త్రైమాసికం లో ఎన్నికల కారణంగా కొన్ని రంగాల్లో వృద్ధి మంద గించింది. కమోడిటీ ధరల కారణంగా తక్కువ వాల్యూమ్ వృద్ధి కొన్ని పారి శ్రామిక రంగాల లాభదాయకతపై ప్రభావం చూపిం ది. వేడి వాతావర ణం విద్యుత్ డిమాండ్‌ను పెంచి కొన్ని సేవా రంగాలపై ప్రభావాన్ని చూపిందని ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ చెప్పారు.

## సెమీకండక్టర్స్ కేంద్ర ప్రోత్సాహకాలు కొనసాగింపు

**ముంబై, ఆగస్టు 22:** ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) రెండో దశలో భాగంగా సెమీ కండక్టర్ తయారీ యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహకాలు కొనసాగించాలని కేంద్రం యోచిస్తోంది. దాంతో పాటు కాంపౌండ్ సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, సిలికాన్ ఫోటోనిక్స్‌లో ప్రత్యేకత కలిగిన మరిన్ని కంపెనీలను ఆకర్షించడంపై దృష్టి సారిస్తోంది. దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దానివల్ల ఎలక్ట్రానిక్ పరికరాల్లో వాడే సెమీకండక్టర్లకు గిరాకీ ఏర్పడింది. స్థానికంగా ఎలక్ట్రానిక్ తయారీ కంపెనీలు సెమీ కండక్టర్ల దిగుమతిపై ఆధారపడుతున్నాయి. అందుకు భిన్నంగా స్థానికంగా వీటిని అభివృద్ధి చేసి వినియోగించాలనే ఉద్దేశంతో



కేంద్రప్రభుత్వం ఇండియా సెమీకండక్టర్ మిషన్‌ను డిసెంబర్ 2021లో ప్రతిపాదించింది. మొదటి దశలో భాగంగా ఔట్‌సోర్స్డ్ అసెంబ్లీ అండ్ టెస్టింగ్‌తో పాటు అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ కంపెనీలను ప్రోత్సా హకాలు అందించింది. మరికొన్ని నెలల్లో ఈ కంపెనీలు సెమీకండక్టర్ల ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## 2030 నాటికి భారత్-ఆఫ్రికా వాణిజ్యం రెట్టింపు: సిఐఐ

**ముంబై, ఆగస్టు 22:** భారత్-ఆఫ్రికా వాణిజ్యాన్ని మరింత పెంచడంపై దృష్టిసారించి నట్లు ప్రభుత్వం పేర్కొంది. 2030నాటికి ఈ వాణిజ్యాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు న్యూఢిల్లీలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నిర్వహించిన ఇండియా ఆఫ్రికా బిజినెస్ సమావేశంలో భారత ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు. ఆటోమొబైల్స్, వ్యవసాయం, ఫార్మాస్యూటికల్స్, లాజిస్టిక్స్ రంగాల్లో ఆఫ్రికా-భారతదేశం మధ్య వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతిక సాధికారత, సామర్థ్య పెంపుదల, సహకారంపై చర్చలు జరుపుతున్నట్లు వారు చెప్పారు. ఇదే కార్యక్రమంలో వాణిజ్య కార్యదర్శి సునీల్ బార్త్వాల్ మాట్లాడుతూ, ప్రస్తుత వృద్ధి, సానుకూల అంశాలను బట్టి, 2030 నాటికి రెండు ప్రాంతాల మధ్య 200 బిలియన్ డాలర్ల వాణిజ్యాన్ని సాధించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. భారతదేశం-ఆఫ్రికా వాణిజ్యం 2022-23లో 100బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఆఫ్రికాప్రాంతంలో మరిన్నిపెట్టుబడులు పెట్టడానికి కొన్ని ఆర్థికసెజ్‌లను ఏర్పాటు చేయాలి. వ్యవసాయరంగంలో ఇరుప్రాంతాలు మరింతసహకరించాలని బార్త్వాల్ పిలుపునిచ్చారు. భారత్ ఆహార భద్రత సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, ఆఫ్రికన్ దేశాలకు ఆహార భద్రతకు ప్రాధాన్యతనిచ్చిందన్నారు.

## స్టాక్ మార్కెట్లకు ఆరో రోజూ లాభాలే..

**ముంబై, ఆగస్టు 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి లాభాల్లో ముగిసాయి. వచ్చే నెల అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించే సూచనలు ఉండడంతో ఇతర మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభపడ్డాయి. ముఖ్యంగా ఐటి స్టాక్స్ రాణించడంతో వరుసగా మరో రోజూ సూచీలు లాభాల్లో స్థిరపడ్డాయి. నిఫ్టీ 24,800 ఎగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 147.89 పాయింట్లు పెరిగి 81,053.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 41.30 పాయింట్లు పెరిగి 24,811.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.94గా ఉంది. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, టాటాస్టీల్, ఐసిఐ సిఐ బ్యాంకు, టైటాన్, జెఎస్ డబ్ల్యూస్టీల్ వంటిషేర్లు లాభా ల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొ రేషన్ వంటి షేర్లు



నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76.43 డాలర్లు, బంగారం ఔన్సు 2,542డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.